**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నట్లు మాజీ గవర్నర్ ఇఎస్ఎల్ఎన్ నరసింహన్ తెలిపారు. దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు, మాజీ గవర్నర్ హోదాలో తొలిసారిగా బుధవారం ఉదయం నరసింహన్ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన మాజీ గవర్నర్ అనంతరం సన్నిదిలోకి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని జగన్ ప్రభుత్వం



బుధవారం కనిగిరి మండలం హాజిత్‌పురం గ్రామంలో యువగళం కార్యమ్రకంలో పాల్గొన్న నారాలోకేష్

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నెలకొందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌అన్నారు. బుధవారం యువగళం ద్వారా 2100 కిలోమీటర్లు పూర్తి చేసిన నారా లోకేష్ కనిగిరి మండలం హాజిత్‌పురం గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తొలుత గ్రామంలోకి అడుగుపెట్టిన నారా లోకేష్‌కు గ్రామస్తులు పూలు చల్లుతూ బాణసంచా పేలుస్తూ డప్పువాయిద్యాలతో భారీగా ఘన స్వాగతంపలికారు. అడుగడుగునా టిడిపి శ్రేణుల హర్షధ్వానాలతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నారా లోకేష్ మాట్లాడుతూ ఐదు కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో యువగళం పాదయాత్ర జరుగుతుందని అన్నారు. తాను అధికారంలోకి వచ్చాక హాజిత్‌పురం గ్రామంలో తాగునీటికి కొరత లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టి ఇంటింటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. లీటరు వెయ్యి రూపాయలకు విలువైన నీళ్ల తాగే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి సామాన్య ప్రజలకష్టాలు ఎలా తెలుస్తాయని సభాముఖంగా అన్నారు. గుక్కెడు నీళ్ల ఇవ్వలేని ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలకు దౌర్భాగ్యం పట్టిందని అన్నారు. గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వస్థానంలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజల యొక్క స్థితిగతులు పట్టించుకున్న దాఖాలాలు లేవని అన్నారు. ఈసందర్భంగా హాజిస్‌పురం గ్రామానికి చెందిన 800కుటుంబాల వారు లోకేష్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. గ్రామప్రజలు లోకేష్‌కు తెలియజేస్తూ వేలాది సంవవత్సరాలుగా తాగు నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండటంతో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నామని అన్నారు. వర్షం పడితే తప్ప ప్రజలకు నీరందే పరిస్థితి లేదన్నారు. గత టిడిపి పాలనలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం మంజూరు చేశారు. కాని ఈ వైఎస్సార్సీ ప్రభుత్వంలో అది అమలు జరగలేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకును హాజిస్‌పురం గ్రామంలోప్రవేశపెడతానని, వాటర్‌గ్రిడ్ ఏర్పాటు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి కష్టాలకు చెక్‌పెడతానని నారా లోకేష్ హాజిస్‌పురం గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం కనిగిరి టిడిపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నారా లోకేష్ ఘనంగా సన్మానించారు.



## తిరుపతిలో పట్టాలు తప్పిన 'పద్మావతి' ఎక్స్‌ప్రెస్

### రైల్వేస్టేషన్‌లో షంటింగ్ సమయంలో ప్రమాదం

**తిరుపతి,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** సికింద్రాబాద్ నుండి ప్రతిరోజూ తిరుపతికి నడిచే పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఉదయం వేళ తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరి ప్రయాణీకులను దించేసిన తరువాత రైలు షంటింగ్ చేసి స్టేషన్‌లోనే ఆపివేస్తారు. తిరిగి ఈ రైలు సాయంత్రం 4.55 గంటలకు తిరుపతినుంచి బయలుదేరుతుంది. ప్రతిరోజూలాగే బుధవారం ఉదయం తిరుపతికి చేరిన పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు బోగీల నుంచి ప్రయాణీకులందరూ పూర్తిగా దిగేశారు. ఆ తరువాత రైలును పైలెట్ కొంతదూరం ముందుకు నడిపించి షంటింగ్ చేసి స్టేషన్‌లోనే నిలుపుతారు. ఈ సమయంలో రైలు షంటింగ్‌కు వచ్చేటపుడు ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. ఓ బోగీ పట్టాలు తప్పడంతో ఉదయం వేళ తిరుపతి స్టేషన్‌కు రావలసిన పలు రైళ్లకు అంతరాయం కలిగింది. రైల్వే మెకానిక్‌లు, ఇంజనీరింగ్ సిబ్బంది సాంకేతికంగా సిద్ధం చేసి పద్మావతిని వెనక్కుతీసుకువచ్చారు. ఈ కారణంగా తిరుపతి నుంచి పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 4.55గంటలకు బయలుదేరాల్సి ఉండగా బుధవారం రాత్రి 7.45గంటలకు రైల్వే అధికారులు రీషెడ్యూల్ చేశారు.

అలాగే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలును రీషెడ్యూల్ చేశారు. తిరుపతి-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ కూడా రీషెడ్యూల్ అయ్యింది. ఇదిలా ఉండగా తిరుపతి రైల్వేస్టేషన్ నుండి సాయంత్రం 5.30గంటలకు బయలుదేరాల్సిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రాత్రి 8గంటలకు బయలుదేరుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే తిరుపతి రైల్వేస్టేషన్ చరిత్రలో షంటింగ్ సమయంలో పట్టాలు తప్పడం ఇదే మొదటిసారి అని రైల్వేఅధికారులు పేర్కొన్నారు. తిరుమల దర్శనానికి వచ్చే యాత్రికులు తిరుగుప్రయాణంలో కూడా పద్మావతిఎక్స్‌ప్రెస్‌లోనే ప్రయాణిస్తుంటారు.



## టిటిడికి వాహనం విరాళం

**తిరుమల,జులై 19 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన దాత డాక్టర్ బాల భాస్కర్‌రెడ్డి కుటుంబం తిరుమల తిరుపతి దేవస్థానానికి వాహనం విరాళమిచ్చారు. బుధవారం సాయంత్రం బ్యాటరీతో నడిచే ఈ వాహనానికి ఆలయం ముందు టిటిడి అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనాన్ని టిటిడి డిఇ జానకిరామిరెడ్డికి అందజేశారు. భక్తుల రవాణాకు సౌకర్యంగా ఈ వాహనం ఉంటుంది.

## ఎఎన్‌యులో 8మంది ప్రొఫెసర్లను తొలగించిన పాలకమండలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై19, ప్రభాతవార్త:** వర్సిటీ పాలకమండలి సమావేశం బుధవారంజరిగింది. ఈ సమావేశంలో 8మంది ప్రొఫె సర్లను విధుల నుంచి తొలగించాలని నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు పాలకమండలి ఛైర్మన్, ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను వీసి వివరిస్తూ వర్సిటీలో నూతనంగా ఏర్పాటుచేయనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ కోర్సులను నూతన భవనం నిర్మించేందుకు ఆమోదం లభించిందన్నారు. త్వరలోనే ఈ భవన నిర్మాణం చేపడుతామని వివరించారు. వర్సిటీలో బి.ఏ.ఎల్ఎల్‌బి (హానర్స్), బిబిఏ ఎల్ఎల్‌బి (హానర్స్) 5ఏళ్ళ ఇంటిగ్రేటెడ్ లా కోర్సులను వర్సిటీ ప్రారంభించనుంది. అదేవిధంగా వర్సిటీలో సిఏఎస్ పదోన్నతులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ ప్రకారం అర్హతలు ఉంటే వారి చేసుకునే వినతిని పరిగణలోకి తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు పాలకమండలి నిర్ణయం తీసుకుందని వీసి చెప్పారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులపై చర్చజరిగినట్లు ఆయన వివరించారు. 2017, 2018లలో ఆయా యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్‌పోస్టులకు నోటిఫికేషన్‌లువచ్చాయి. వాటిద్వారా పలు యూనివర్సిటీల్లో నియామకాలు జరిగాయి. వీటిపై కొందరు కోర్టును ఆశ్రయించగా పలు విచారణల అనంతరం కొద్ది రోజుల క్రితం హైకోర్టు ఆ నోటిఫికేషన్‌లను రద్దుచేసింది. హైకోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకుని అన్ని యూనివర్సిటీ పాలకమండళ్ళు ఆయా పోస్టుల్లో నియమితులైన వారిని తొలగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈక్రమంలోనే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కూడా పాలకమండలి సమావేశంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా వర్సిటీలు తొలగించిన వారిని గతంలో ఉన్న పోస్టులలో కొనసాగేందుకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుంది.

# పరిశ్రమలు ఏర్పాటు చేయండి



బ్రిటిష్ హై డెప్యూటీ కమిషనర్‌కు మెమొంటో అందిస్తున్న దృశ్యం

## సకల సదుపాయాలు కల్పిస్తాం

### బ్రిటిష్ డిప్యూటి హై కమిషనర్‌తో పాలకుల భేటి

**శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త:** తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల మధ్య పరిశ్రమల ఏర్పాటుకు సకల సదుపాయాలు కల్పిస్తాం. పెట్టుబడులతో ముందుకు రావాలని బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గురేత్ విన్ ఓవెన్ వారి బృందంతో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి,శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభ్యర్ధించారు. రెండు రోజుల పాటు హై కమిషనర్ బుధవారం వైఎస్సార్సీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏర్పడ్డ భారీ పరిశ్రమల గురించి వివరించారు. అలాగే విమానాశ్రయానికి సమీపంలో డిక్సన్ కంపెనీలు, శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో పవర్ ప్రాజెక్టులు, భారీ ఇనుము ఉక్కు పరిశ్రమలు అలాగే శ్రీకాళహస్తి మండలంలో అపాచి పరిశ్రమ, పాగాలి సమీపంలో టైర్ల ఫ్యాక్టరీ,సమీపంలో 10వేల జగనన్న కాలనీ గురించి వివరించారు. అన్ని పరిశ్రమలు లాభాల బాటలో నడుస్తున్నాయని నాయకులు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం పరిశ్రమలకు అందించని సహకారం జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. సింగిల్ విండో సిస్టంతో అనుమతులు అందిస్తున్నామని వారికి నాయకులు వివరించారు. ఇక్కడ కార్మికుల సమస్య లేదన్నారు. విద్యావంతుల కోసం ఐఐటిటి, ఐసర్ ఈ ప్రాంతాల్లోనే ఉందని వారికి శ్రీకాళహస్తి నియోజవర్గ నైసర్గిక స్వరూపాన్ని చూపారు. ఇక రోడ్డు సదుపాయాలు, రైల్వే మార్గాలు,విమానమార్గాలు ఉన్నాయని, జాతీయ రహదారులు విశాఖ పట్టణం చెన్నైలతో అనుసంధానం చేస్తునామని పోర్టు కూడా సమీపంలోనే ఉందని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ బృందానికి వివరించారు.

**వచ్చే వారం హైదరాబాదులో సమావేశం:**

ఇక్కడ వాతావరణం నాయకుల చొరవ పరిస్థితిని విన్న బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ ఓవెన్ మాట్లాడుతూ తాము రెండు రోజుల పాటు ఇక్కడ పరిశ్రమలు, సంప్రదాయ కళలు కళాకారుల జీవితాలను గురించి అధ్యయనం చేసామని ఇక ఎంపి, ఎంఎల్‌ఏల చొరవ తమకు నచ్చిందన్నారు. వచ్చే వారం హైదరాబాదులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసామని తమనిర్ణయం అక్కడ ప్రకటిస్తామని మీతో సహాకరిస్తామని డెప్యూటీ కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో హెడ్‌ఆ ఫ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టేమెంట్ వరుణ్‌మాలి, పోలిటికల్ ఎకనామి సలహాదారు నళినిరఘురామ్‌న్, ఒడూరు గిరిధర్‌రెడ్డి, బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం, నందా, మునిరెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఆటో కార్మికులకు బ్రిటిష్ డెప్యూటి కమిషనర్‌చే వితరణ:**

శ్రీకాళహస్తిలోని ఆటోకార్మికులకు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్‌చే లైసెన్సులను అందజేసారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ అర్హత ఉండి లైసెన్సులేక పోలీస్‌శాఖ వారితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులకు ఉచిత లైసెన్సులను అందజేసి సామాజిక సేవలను అందించినట్లు ఎంఎల్‌ఏ బ్రిటిష్ బృందానికి వివరించారు. ఈ సందర్భంగా ఆటోకార్మికులు తమకు ఎంఎల్‌ఏ అండగా ఉన్నారని తమకు ఏ ఇబ్బంది కల్గినా అన్నలా ఆదరించి పరిష్కరిస్తున్నారని బ్రిటిష్ బృందానికి వివరించారు. ఒక లైసెన్సు తీసుకోవాలంటే కనీసం రూ. 2వేలు కావాలని, అలాంటిదేమి లేకుండా తమకు ఎంఎల్‌ఏ తన సొంత సొమ్ములతో లైసెన్సులు ఇప్పించారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకులు ఒడూరు గిరిధర్‌రెడ్డి, బిఎంఎస్ఆర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్; ఖాదర్‌బాషా,మోహన్, శ్రీనివాసరావు,ఫారుఖ్, తదితరులు పాల్గొన్నారు.



## ముంబైలో వెంకన్న ఆలయం త్వరగా పూర్తిచేస్తాం

### రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా

**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మందిభక్తుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం తరహాలోనే ముంబైలో త్వరలో గోవిందుని ఆలయాన్ని నిర్మించేందుకు పనులు చేపట్టామని రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా తెలిపారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించే అదృష్ట, అవకాశం కలగడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే పలు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాబోధనకు అవసరమైన అన్ని సహాయ సహాకారాలు అందిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన సింఘానియా ఉదయం విఐపి బ్రేక్ సమయంలో వేంకటేశ్వరుని దర్శించుకున్నారు.

## పట్టుబడిన ఎర్రచందనం విక్రయానికి అనుమతి

### 5,600 టన్నులు విక్రయానికి గ్లోబల్‌టెండర్లు

### అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండి ప్రదీప్ కుమార్



**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోని శేషాచలం అటవీప్రాంతంలో విస్తారంగా ఉన్న ఎర్రచందనం సంపదను పరిరక్షించుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, నిఘాను తప్పించుకుని పలు రకాలుగా అక్రమంగా ఎర్రచందనం తరలిస్తూ పట్టుకున్నవాటిని త్వరలోనే విక్రయిస్తామని రాష్ట్ర అటవీఅభివృద్ధి కార్పొరేషన్ ఎండి ప్రదీప్‌కుమార్‌తెలిపారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని, త్వరలోనే గ్లోబల్ టెండర్లుద్వారా 5,600 టన్నుల ఎర్రచందనం విక్రయాలు జరుగుతాయన్నారు. శ్రీశైలం అడవుల్లో పులులు, శేషాచలం అడవుల్లో చిరుతల సంతతి పెరగడం శుభపరిణామమన్నారు. తిరుమలకువచ్చే నడకమార్గంలో భక్తులకు ఇబ్బంది లేకుండా టిటిడి, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

బుధవారం ఉదయం అటవీశాఖ అధికారులతో కలసి తిరుమలకు వచ్చిన ప్రదీప్‌కుమార్ ఉదయం విఐపి బ్రేక్ సమయంలో వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు రంగనాయకుల మంటపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

అద్భుతాలలో అద్భుతం,
దైవం సృష్టించిన మహాద్భుతం మనిషి.

- కార్లైల్

# తిరోగమిస్తున్న సహకార వ్యవస్థ!

'అప్పిచువాడు వైద్యుడు, నెప్పుదు నెడతెగకపారు యేరును ద్విజుడున్ జొప్పిన ఊరునుండుము చొప్పడకున్నట్టి ఊరు చొరకుము సుమతీ అంటూ కొత్త ప్రదేశంలో స్థిరపడాలనుకునే వారికి సుమతీ శతకకారుడు కొన్ని సూచనలు ఇచ్చారు. అందులో అన్నింటికంటే ముఖ్యమైనది అప్పు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. అప్పుకు అంతటి ప్రాధాన్యత ఉంది. ఇది కొత్తగా చెప్పేదికాదు. ఎంతో అనుభవంతో కాచి వడబోసి వెల్లడించిన సుమతీశతక నీతి ఇది. పూర్వీకుల నుంచి కూడా గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతూ ఉండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించే వారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు బస్తా రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులతో సతమతమై కుదేలైపోతున్న రైతులను గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతా రామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభిసీతారామయ్య భూములు తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని, వడ్డీ చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు పెత్తందారులకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసా దంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో ఆ బాధలు తప్పి పోయాయని రైతులు ఆనందించారు. అంతేకాకుండా రుణగ్రస్తులపై అలాంటి అవమానకర ఒత్తిడిలు తీసుకు రాకుండా ప్రభుత్వం కూడా ముందు జాగ్రత్తలు తీసుకొని వంటపాత్రలు తీసుకెళ్లరాదని స్పష్టమైన నిబంధనలు రూపొందించింది. సహకార వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది రూపాయలు అప్పులిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇలా రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధ హస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రారంభమైన సహకార వ్యవస్థ గత రెండు, మూడు దశాబ్దాలుగా పతనావస్థకు చేరుకుంటుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒకనాడు రైతులకు కార్మికులకు ఇతర వర్గాలకు కల్ప తరువుగా ఉన్న ఈ సహకార రంగంలో మితిమీరిన రాజకీయ జోక్యం ఆరంభం కావడంతో క్షీణదశ మొద లైందనే చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింతగా పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్ప టికే తెలుగు రాష్ట్రాల్లో కొన్నివేల సహకార సంఘాలు మూత పడ్డాయి. అదే దారిలో మరికొన్ని పయనిస్తు న్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణ వసూళ్లలో కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరు గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతున్నా యేమో ననిపిస్తున్నది. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఓ రైతు అప్పు చెల్లించలేదని ఇంటి తలుపులు తీసుకు వెళ్లారు. ఆ తలుపులతో అప్పులు తీరవని తెలిసినా అవమానకర పరిస్థితులు ఆ అన్నదాతకు కల్పించేందుకే అలా వ్యవ హరించారు. ఇక సొసైటీల్లో సహకార సంఘాలు అవస రానికి మించి ఆదాయ వ్యయాలతో నిమిత్తం లేకుండా ఉద్యోగులను నియమించడంతో జీతాలు కూడా చెల్లించ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఓట్ల కోసం భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చే విధానానికి శ్రీకారం చుట్టారు. జీతాలు ఇవ్వలేక పోవడంతో కొందరు ఉద్యో గులు రైతుల వద్ద నుంచే రుణాలు వసూలు చేసుకొని వాడుకున్నారు. మరొకపక్క రైతులకు తెలియకుండా వారి పేరున రుణాలు తీసుకొని భోంచేసిన పెద్దల హస్తలాఘవం కూడా వ్యవస్థకు చేటు తెచ్చింది. కావడి ఎన్ని వంకలు తిరిగినా ఇంటికి చేరాల్సిందే అన్నట్లు ఈ భారమంతా రైతులు మోయాల్సిందేనన్న వాస్తవాన్ని నేతలు పట్టించుకోవడం లేదు. మొత్తం మీద 'ఒకరి కోసం అందరు కలిసి .... అందరి కోసం ఒకరు నిలిచి..' అన్న సహకార స్ఫూర్తికే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్ వెబ్‌స్టర్

## ప్రజావాక్కు



### రహదారి నిర్మాణానికి మోక్షమెప్పుడు?

శ్రీకాకుళంజిల్లా నియోజకవర్గంలో కీలకమైన మక్కువ సాలూరు రహదారి నిర్మాణానికి మోక్షం కలగకపోవడం బాధాకరం. స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు నిధులు మంజూరై రెండేళ్లుగడిచినా 20శాతంమేర మాత్రమే పనులు ఇప్పటివరకు జరిగాయి. ఇప్పటివరకు సుమారు రూ. మూడు కోట్ల మేర పనులు జరిగినా సకాలంలో బిల్లుల చెల్లింపులు కాకపోవడం వలన అర్థాంతరంగా పనులు ఆగిపోయాయి అని మీడియాలో నిత్యం వార్తలు వస్తున్నాయి. కాగా ఏళ్ల గడుస్తున్నా మక్కువ సాలూరురహదారినిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కుల నుంచి శంబర, మామిడిపల్లి మీదుగా సాలూరు చేరుకోవాల్సిన దుస్థితి నెల కొంది. 20 కిలోమీటర్ల దూరానికి అదనంగా ఏడు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సివస్తోంది. రహదారి పూర్తిగా గతుకుల మయం అవడం వలన ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో మండల కేంద్రా నికి చేరుకునే ఈ రహదారి నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య,ఆరోగ్య శాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందింది.తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలుచేస్తూ ఉండవచ్చు.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### వ్యవహారశైలి మారాలి

**ఒకప్పుడు** అధికార, ప్రతిపక్ష సభ్యులు హుందాగా సద్విమర్శలు చేసుకునేవారు.సునిశితమైన వ్యాఖ్యలతో రాజకీయపరమైన సిద్ధాంతపరమైన లోపాలనుప్రస్తావించేవారు.చట్టసభల లోపల, వెలుపల స్నేహభావంతో మెలిగి తమ వ్యక్తిత్వాలతో ప్రజలను ఆకట్టుకునేవారు. కానీ ఇప్పటిపరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా మారిపోయింది. నేటి మన రాజకీయపార్టీల నాయకులు తిట్లు, అశ్లీలమైన పదాలతో బూతుపురాణాలకు సైతం దిగుతున్నారు. పరస్పరదాడులు, ప్రతికారాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యల వల్ల ప్రజల్లో రాజకీయాలన్నా, పార్టీల నాయకులన్నా ప్రేమ భావన తగ్గిపోయి చులకనభావం ఏర్పడుతున్నది. నాటి నేతల వ్యవహారశైలిని, నడవడికను ఆదర్శంగా తీసుకుని మెలిగినప్పుడే నేటినాయకులు ప్రజావిశ్వాసం చూరగొనే వీలుంది. ఫలితంగా రాజకీయాలకు, నాయకులకు గౌరవం ఇనుమడిస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పిల్లలకు విలువలు నేర్పండి

**పిల్లలకు** నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా,శారీరక శ్రమ కలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి.సంబంధాలు తెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మలుండే గ్రామాలకు తీసుకువెళ్లండి.మంచి విలువలు తెలియచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకువెళ్లండి. వీలైనంతవరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావన నుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్ట్‌లపై వంతెనలపనులుచాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి వచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

# వైద్యం సేవనా, వ్యాపారమా?

**ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలేతప్ప అవకతవక సంస్క రణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటిచోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనంచేసి వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమా నత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈవిషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి.**



మన్నారం నాగరాజు

భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్ అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లోసుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టం చేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు, గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు, ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి పరిధిని విస్తరించారు. మనదేశంలో 1947వ సంవత్సరంలో సగటు జీవిత కాలం 32సంవత్సరాలు ఉండేది. 1951లో 37.2, ఇప్పుడు సగటున 70 సంవత్సరాలకు మించే ఉన్నది. ఇక భారతదేశంలో వివిధ ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతూ సమాజంలోని సామాన్య మానవుని ఆర్థిక, సామాజిక వ్యవస్థను నిర్వీర్యం చేసి సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వృద్ధుని వరకు వయసుతో నిమిత్తం లేకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఆస్పత్రుల్లో చౌకధర నాణ్యమైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తూ డాక్టర్లకే అంతుచిక్కని విధంగా తయారు కావడం జరుగుతున్నది. లక్షలాది మంది ఆరోగ్య సంరక్షణకు సరైన సౌకర్యాలు అందక అసువులు బాస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాన్య మానవుడు ఆరోగ్యఖర్చులు భరించలేక ఆరోగ్య భద్రత కొరవడి రోడ్డునపడే పరిస్థితి కలుగుతున్నది. అసంక్రమిత వ్యాధులైన కేన్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్రమిత వాధ్యులైన క్షయ,న్యూమోనియా, కలరా, టైఫాయిండ్, హైపటైటిస్, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ మానవాళిని కబళిస్తున్నాయి. ఈ వ్యాధులకు ప్రభుత్వ హాస్పిటల్లో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ గ్రామీణ, పట్టణ పేద ప్రజలు వైద్య ఖర్చులు భరించలేక ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ప్రబలుతున్న వ్యాధులకు సమగ్రమైన కారణాలు తెలుసుకుంటూ నివారణ చర్యలు, సౌకర్యాలపై దృష్టి పెడుతూ ఆరోగ్య ముప్పును అరికట్టవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో పారిశుద్ధ్య లోపం వలన పెరుగుతున్న జనాభాకు సరిపడా స్వచ్ఛమైన మంచినీరు అందకపోవడం, సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, అదే విధంగా పరిశ్రమలు, వాహనాల కాలుష్యాల ప్రభావం వలన ప్రజలు రోగాలబారిన పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేకపోవడం పరాకాష్ఠ. ఇక ప్రైవేట్ వైద్య కళాశాలలు 90వ దశకం తర్వాత విపరీతంగా పుట్టుకొచ్చాయి. వాటిని నియంత్రించి, ప్రమాణాలకి చేరని వాటిని రద్దు చేసి, మిగిలిన వాటిని ప్రభుత్వపరం చేయాలి. అప్పుడు నియంత్రణ సజావుగా, సమానంగా ఉంటుంది. అంతేగానీ, హెచ్చుతగ్గులను అలాగే ఉంచి సమానత్వం ఎలా సాధిస్తారు? ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలల్లో డీమ్డ్ యూనివర్సిటీల్లో 80 శాతం సీట్ల ఫీజుని ప్రభుత్వం నిర్ణయిస్తుంటే, 15శాతం సీట్లు ప్రైవేట్ కాలేజీ చేతిలో ఉండేవి. ఇప్పుడు ఈ బిల్లుల్లో దాన్ని 50 శాతం చేశారు. ఇది పేదలకి ఎలా ఉపకరిస్తుంది? అందుకే దీన్ని 'ప్రజా వ్యతిరేక, పేదల వ్యతిరేక' బిల్లుగా డాక్టర్లు అభివర్ణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లని పెంచే దిశగా ఈ బిల్లుని ఏర్పరిచామని చెప్పే ప్రభుత్వం ఇలా ధనికులకి కోటాని పెంచి, పేదలకి అవకాశాలు తగ్గించేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్లుగా కొందరికి లైసెన్స్ ఇచ్చే అధికారం ఈ కమిషన్‌కు ఉంది.ఈ మధ్యస్థాయి ప్రాక్టీషనర్ల స్థాయి ఏమిటనేది స్పష్టం చేయడం లేదు. కానీ వారు ప్రాథమిక వైద్యస్థాయిలో కొన్ని మందులు వాడవచ్చని ప్రతి



పాదించారు. ఎంబిబిఎస్ కాని వారికి ఆరు నెలల బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేసి వారిని గ్రామీణ డాక్టర్లుగా గుర్తించే ప్రతిపాదనని అందరూ అడ్డుకోగా, ఇప్పుడు మాటలు మార్చి,అదే ప్రతిపాదనను దొడ్డితోవన తీసుకొచ్చి, నకిలీ డాక్టర్లకి అవకాశం కల్పిస్తున్నారు. అల్లోపతి డాక్టర్లు పల్లెలకు పోవడం లేదని, పల్లెల్లో ఆరోగ్య వ్యవస్థని పటిష్టం చేయడం కోసం ఈ చర్య తప్పదని అంటున్నారు. ప్రతియేటా 60 వేల మంది డాక్టర్లు తయారవుతున్నారు. వారిలో కొద్ది మందికి మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. మిగిలిన వారు పల్లెలకి పోతామని, దానికి తగిన వసతులు కల్పించమని, జీతాలు తగినట్టు ఇవ్వమని చెబుతూ కొన్ని సౌకర్యాలు ఇవ్వమని కోరుతున్నారు. కానీ ఈ నిరుద్యోగుల మొర ఆలకించకపోగా, నిపుణులని పక్కకినెట్టి, అరకొర వైద్యం తెలిసిన వారిని అందలమెక్కించి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఏ రంగానికి ఆ రంగాన్ని వృద్ధి చేయకుండా అడ్డదారిలో వైద్యాన్ని ప్రవేశపెడితే, ఆయుష్ విద్యార్థులు మాత్రం తమ ప్రమాణాలని ఎలా పెంచుకోగలరు? వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రభుత్వ వైద్య సంస్థల ప్రమాణాలని పెంచి అల్లోపతి డాక్టర్ల నియామకాలను పెంచితే సమస్య పరిష్కారం అవుతుంది కానీ ఇలా చిట్కాలతో సమస్య తీరదు. నిజానికి డాక్టర్ల కొరత లేదు. స్పెషలిస్టుల కొరత ఉంది. పీజీ సీట్లు పెంచి, వారి నైపుణ్యాన్ని పెంచి వారిని ప్రభుత్వ రంగంలో నిలిపి ఉంచుకోగలిగితే వైద్య రంగం పురోగమిస్తుంది. కానీ అన్ని రంగాల్లో లాగానే వైద్యరంగంలో కూడా కార్పొరేట్లకి రాయితీలు ఇస్తూ ప్రాథమిక వైద్యసేవలని దెబ్బతీస్తున్నారు. మనదేశంలో ప్రాథమిక ఆరోగ్య విధానం దిగజారిపోతోంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విధానాలు అంటువ్యాధులని నియంత్రించే ప్రాథమిక సూత్రాలు అడుగంటిపోతున్నాయి. జీవన విధాన మార్పులతో వచ్చే వ్యాధులకి మాత్రమే ప్రాధాన్యతనిచ్చే కార్పొరేట్ వైద్యం రాజ్యమేలుతోంది. ప్రజల జీవన ప్రమాణాలని పెంచే ప్రాథమిక ఆరోగ్య సేవలు నత్తనడకన సాగుతున్నాయి. దీన్ని సరిచేయడానికి ఫ్యామిలీ మెడిసిన్ ప్రాముఖ్యతని అన్ని దేశాలూ గుర్తిస్తున్నాయి. కానీ మనదేశంలో మాత్రం ఈ నిపుణుల సేవలని అందిపుచ్చుకోవడంలో విఫలం అవుతున్నాం. అన్ని వయసుల వారిని అన్ని ప్రాథమిక వ్యాధులని పరీక్షించగల నైపుణ్యంగల ఈ డాక్టర్లని, ఈ రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో వీరి సేవలను ఉపయోగిస్తే ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏ వృత్తికి ఆ వృత్తి స్వయం నిర్ణయాధికార హక్కు ఉండాలి. అలా వైద్యవృత్తిని వైద్యులు నియంత్రించాలి గానీ ప్రభుత్వాలు కాదు. ప్రైవేట్ కళాశాలలని ప్రభుత్వపరం చేయడానికి బదులు వారికి 50 శాతం సీట్ల ఫీజులపై పెత్తనాన్ని అప్పగించడం సమానత్వం ఎలా అవుతుంది? వైద్యవిద్యని మేథ కాక డబ్బు నియంత్రిస్తే నీట్ ఎందుకు? నెక్స్ట్ ఎందుకు? కష్టపడి చదవడం ఎందుకు? పేదల నోట్లో మన్ను ఎందుకు? విద్యని కొనుక్కునే డాక్టర్లు సామాన్యుల ఆశాజ్యోతులవుతారా? విద్యవైద్యం పూర్తిగా ప్రభుత్వపరంగా ఉండి ప్రజల అవసరాలను తీరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ ప్రస్తుతం ఈ రెండు రంగాల్లో ప్రైవేట్ సంస్థలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వం తన బాధ్యతని దులిపేసుకోవడంతో ప్రజలు 80 శాతం వైద్యఖర్చులను తామేభరిస్తూ నిరుపేదలవుతున్నారు.రైతుల ఆత్మహత్యలకి కారణాల్లో వైద్యపరమైన అప్పులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయంటే అతిశయోక్తికాదు. సేవారంగాలను వ్యాపార రంగాలుగా మార్చడం మానాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పెంచి అందులో నైపుణ్యం గల డాక్టర్లని నియమించి, వైద్య, విద్యాప్రమాణాలను పెంచి, వాటి అనుబంధ ఆస్పత్రులకి కేటాయింపులు పెంచి, నాణ్యమైన పరికరాలు అందిస్తే వైద్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలే తప్ప అవకతవక సంస్కరణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటి చోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనం చేసి మన వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమానత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈ విషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి. ●

# పేదరికాన్ని పాతరేయని అభివృద్ధి నిరర్థకం!

బి. మధుసూదన్‌రెడ్డి

పేదరికం ప్రపంచ మానవాళికి పట్టిన శాపం. డిజిటల్ యుగంలో ఆకలి చావులు ఆక్షేపణీయం. ఆర్థిక, సామాజిక అసమానతల ఊబిలో ప్రపంచ జనాభా విలవిల్లాడుతున్నది. ఆకలి కేకల నేపథ్యంలో అభివృద్ధి హాస్యాస్పదం అవుతున్నది. పేదరికమే లేని సమాజ స్థాపన సుసాధ్యం కావడానికి పటిష్ట అడుగులు పడాలి. పేదరిక భూతాన్ని పొలిమేర్లు దాటించాలి. ప్రపంచవ్యాప్తంగా 110 అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన 6.1 బిలియన్ జనాభాలో 1.1 బిలియన్ల జనాభా (18 శాతం జనాభా) పేదరికం కోరల్లో చిక్కారని, ఇందులో 534 మిలియన్ల పేదలు సబ్-సహారా ఆఫ్రికా దేశాల్లో 389 మిలియన్ల పేదలు దక్షిణ ఆసియా దేశాల్లో 485 మిలియన్ల అభాగ్యులు కడుపేదరికంలో బక్కచిక్కి అస్తిపంజరాల్లా బతుకులు ఈడుస్తున్నారని, 566 మిలియన్ల 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన పిల్లలు పేదరికం మగ్గుతూ ఉన్నారని తెలుస్తున్నది. ప్రపంచ పేదల్లో 66.7 శాతం (730 మిలియన్లు) పేదలు మధ్య ఆదాయ, అల్పాదాయ దేశాల్లో ఉన్నారని అర్థం అవుతున్నది. పేదరిక రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దల్లో 13.4 శాతం ఉన్నట్లు గమనించారు. వీరితోపాటు 20 నుంచి 33.3 శాతం జనాభా పేదరికం అంచున దుర్భలత్వ దశలో ఉన్నారని, ఇండియాలో 18.7 శాతం జనాభా పేదరిక ఉచ్చులో పడడానికి సిద్ధంగా ఉన్నారని తేల్చారు. పేద పిల్లల్లో 84 శాతం గ్రామీణ బాలలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటీవల ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, యూఎన్‌డిపి)తో కలిసి ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ (ఓపిహెచ్ఐ) సంయుక్తంగా నిర్ణయించిన మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-2023 (బహుమితీయ పేదరిక సూచిక 2023) ఆధారంగా



'అన్‌స్టాకింగ్ గ్లోబల్ పావర్టీ, డాటా ఫర్ హై ఇంపాక్ట్ ఆక్షన్' అనబడే నివేదికను విడుదల చేశాయి. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)-2023 నిర్ణయించడానికి ఆరోగ్యం (పోషకాహారం, బాలల మరణాల రేటు, వైద్య సదుపాయాలు) విద్య, (పాఠశాలలో చదివే సంవత్సరాలు, పాఠశాల హాజరు) జీవన ప్రమాణాలు (వంట ఇంధనం, పారిశుధ్యం, సురక్షిత తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఆస్తిపాస్తులు) అనబడే ముఖ్య అంశాలను ప్రమాణాలను తీసుకొని అధ్యయనం చేశారు. గత 15ఏళ్లలో ఇండియాతోపాటు చైనా, కాంబోడియా, కాంగో, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం లాంటి 25 దేశాల గ్లోబల్ ఎంపిఐ విలువలు సగానికి తగ్గడం గమనించారు. ఇండియాలో 2005-06లో 55.1 శాతం ఉన్న పేదరికం 2019-20 వరకు 16.4 శాతానికి తగ్గడం జరిగింది. 2005-06లో ఇండియాలో 645 మిలియన్ల బహుమితీయ పేదరికం ఉండగా, 2019-20లో 230 మిలియన్లకు చేరడంతో 15 ఏళ్లలో 415 మిలియన్ల ప్రజలు పేదరికం ఉచ్చు నుంచి బయటపడడం కొంత ఊరటను ఇస్తున్నది. ఇండియాలో పోషకాహార లోపం 2005-06లో 44.3 శాతం ఉండగా 2019-20లో 11.8 శాతానికి పడిపోవడంతోపాటు పిల్లల మరణాల రేటు 4.5 శాతంనుంచి 1.5 శాతానికి తగ్గడం జరిగింది. ప్రపంచ జనాభాలో 10 శాతం ఉన్న అల్పాదాయ దేశాల్లో 35 శాతం పేదరికం తిష్ట వేయడం విచారకరం. ప్రపంచ దేశాల్లో పట్టణ జనాభా కన్నా పల్లెల్లోనే పేదరికం అధికంగా ఉన్నట్లు తేలింది. ఐరాసా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 నాటికి పేదరికాన్ని తగ్గించాలని అంచనా వేసినప్పటికీ కరోనా మహమ్మారి సునామీతో విద్య, ఆరోగ్యం, ఆహార ఆదాయాలు తగ్గిపోవడంతో పేదరిక సమస్య మరింత జటిలం అవుతున్నట్లు అర్థం అవుతున్నది. ●

# ఎన్నికల సంక్రాంతిలో ఎగరబోయే పార్టీల పందెంకోళ్లు!



రాసేరాం

చదరంగం ఆటలో ఎత్తుగడలు బహుపసందుగా ఉంటాయి. సక్రమంగా ఆట సాగుతున్నది. గెలుస్తానని అనుకుంటున్న సమయంలో ప్రత్యర్థి అనూహ్యంగా పావులు కదిపి 'షా' చెప్పటంతో గెలుపు ఓటమిగా మారుతుంది. ప్రస్తుతం మనదేశంలో రాష్ట్రాలలో చదరంగం ఆట రీతిలోనే రాజకీయ క్రీడ సాగుతున్నది. నిన్నటి విజయ దుందుభి మోతలు చెవుల్లో మార్మోగుతుండగానే, ఓటమి మృదంగం ఇవాళ్ల చెవులు చిల్లులు పడేట్లు వినపడటం, విడ్డూరమే కానీ వికృత రాజకీయ విన్యాసాలు ఎల్లకాలమూ చెల్లుబాటు కావన్న సంగతి ఊరూ వాడా చాటి చెబుతున్నది. మనదేశం మాట అటుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాజకీయ పార్టీతో ఎవరు ఉన్నారు? ఎవరు ఎవరికి శత్రువులు, ఎవరికి మిత్రులు? అన్న సంగతి ఎవరైనా ప్రస్తుత పరిస్థితులలో చెప్పగల సాహసం చేయగలరా? కావాలనే రాజకీయ నాయకులు అయోమయాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లి ఓటర్ సహనానికి పరీక్ష పెడుతున్నారు. తెలంగాణలో నిన్నటి టి.ఆర్.ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్, బిజెపి బద్ధశత్రువు. కాంగ్రెసుకు అనుకూల శత్రువు. ఇవ్వాల్టి రోజున బి.ఆర్.యస్ కాంగ్రెస్‌కు బద్ధశత్రువు. బిజెపికి దగ్గరవుతున్న శత్రువు. నిప్పులు చెరిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్, బిజెపి బండి పగ్గాలు విధిలేక అందరికీ అప్పుడు అనిపించుకున్న కిషన్‌రెడ్డికి, అప్పచెప్పక తప్పలేదు. సొంతపార్టీ కాటేసిందా అన్న అనుమానం ప్రజలకు కలిగించేలా జరిగిన సంఘటనతో ఎవరు శత్రువులు? ఎవరు మిత్రులు? అన్న సందేహం జనంలోకి సామాన్యులకు కలగడంలో ఆశ్చర్యం ఏకోశానా లేదు. అయితే ఇది రాజకీయ ఎత్తుగడ అని రాజకీయ విశ్లేషకులు భావించినా, ఇలాంటి ఎత్తుగడల వల్ల నాయకులు ఎవరిని ఉద్ధరిస్తున్నారు? ఎవర్ని దూరం పెటుడుతున్నారన్న మర్మం అర్థంకాని అయోమయంలో దగ్గర్లో పడ్డ ఎన్నికల్లో బిజెపి అభిమానులు, బిఆర్‌యస్ వ్యతిరేకులు, అదేమాదిరి బిఆర్ఎస్ అభిమానులు, బిజెపి వ్యతిరేకులు ఎవరికి ఓటువేసి గెలిపించాలో తెలియని తికమక స్థితిలో ఊగిసలాడుతున్నారు. ఆ విధంగా రాజకీయ లెక్కలు తెలంగాణలో క్లిష్టంగా మారాయి. కాంగ్రెస్ రేవంత రెడ్డి అనీ అనని మాట రాజకీయ విద్యుత్తును ప్రవహించేట్లు చేసింది. బిఆర్‌యస్ 'పవర్'ను ఆయుధంగా మార్చుకొని కాంగ్రెసును వెనకడుగు వేసేటట్లు మాటల యుద్ధం ప్రారంభించింది. దీంతో



బిఆర్‌యస్, బిజెపికి 'కామన్ శత్రువు'గా తెలంగాణలో కాంగ్రెసు మారబోతున్నదా? అయోమయం అనే పదానికి అర్థం తెలంగాణలో ఆవిర్భవిస్తున్న పార్టీల రాజకీయ శత్రుత్వం చెప్పకనే చెబుతుంది. ఎలక్షన్లు దగ్గరపడుతున్న కొద్దీ చిత్ర విచిత్ర రాజకీయ విన్యాసాలు మాటల తూటాలు జనం మధ్యలోకి వస్తాయి! అయితే ఇది నిజమైన యుద్ధప్రణాళికా, శత్రువులను పార్టీలు నిర్ణయించుకున్నాయా లేదా అనే బ్రహ్మపదార్థం ఇప్పట్లో ఎన్నికల రిజల్ట్సు వచ్చేదాకా అంతుపట్టని విషయంగానే ఓటర్లకు ఉండొచ్చు ఏమో కానీ, పార్టీల అధినేతలకు మాత్రం రాజకీయ చదరంగంలోని పావులు ఏవిధంగా ప్రయాణిస్తున్నాయో ఖచ్చితంగా తెలుసునని రాజకీయ విశ్లేషకులు అనుకోవటాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదేమో! ఇక ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు అర్థం చేసుకోవాలంటే అందరు దేవుళ్లు కలిసివచ్చి ప్రయత్నించినా అర్థం చేసుకోలేరు. కురుక్షేత్ర యుద్ధం ముందు కృష్ణుడు భగవద్గీత ద్వారా తత్వం బోధపర్చినట్లు ఎపి రాజకీయ పంచవింశతికను మరో కృష్ణుడు అవతరించి విప్పక తప్పదేమో! కేంద్రంలోని పాలక పార్టీతో ఎ.పిలోని అన్నిపార్టీలు అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీలు అరమరికలు లేకుండా ప్రేమ ప్రయాణాన్ని సాగిస్తున్నాయి. ఒక పార్టీ ఇతిహాసంలోని సత్యభామలా కలహాలతో, మరో పార్టీ మరో భామలా నేను పక్కచూపుల యింతిని కాను నీ పూబంతినే అనే రీతిలో వ్యవహారిస్తుంటే పెద్ద ప్రతిపక్ష పార్టీ రుక్మిణిలా పూల బాణాలతో నిశ్శబ్ధంగా పూజిస్తున్న సినిమా అందరూ తనివితీరా చూస్తున్నారు. కానీ కృష్ణుడి రూపంలోని పాలకపార్టీ రొట్టె విరిగి ప్రస్తుతం నేతిలో ఉన్నట్లుగానే ఉంది. కానీ ఎన్నికలు వచ్చేసరికి నిప్పుల్లో నడుస్తున్నామా అన్న భావనతో ఎటూ తేల్చుకోలేక, ఎన్ని పక్కచూపులు చూసినా, ఎలక్షన్ల ఆవల ఒడ్డున ఉన్న విజయతీరానికి జట్టుకట్టేనే వెళ్లగలదేమో! అదీ సందేహాస్పదమే! అటూఇటూ తేల్చుకోలేక నడిసంద్రాన మునిగి తేలుతున్న కమ్యూనిస్టు పార్టీలు యధావిధి సిద్ధాంత పలుకులు పలుకుతూ తమ అస్తిత్వం నిలుపుకోవడం కోసంపడుతూ లేస్తూ మునిగి తేలుతున్నాయి. ఇది ఎపి రాజకీయ చిత్రమాలిక. దేశంలోని అన్ని పార్టీల మాదిరే తెలుగురాష్ట్రాల పార్టీలు సంక్షేమం, అభివృద్ధి సూత్రాలను బయటకు ప్రజల కోసం వల్లేవేస్తున్నాయి. కానీ సొంత అజెండా సొంత క్షేమాన్ని మోచేయి మడతల మాటున దాచి ఓటర్లను మభ్యపెడుతున్నాయి. రాజకీయ పార్టీలకు ప్రజల చేతిలోని ఆయుధపు పదును ఓట్ల పెట్టెలను తెరిచినప్పుడే బహిర్గతమవుతుంది. ఓటర్లు ఎగరకు ఎగరకు కోడిపిల్లా ఎన్నాళ్లకైనా బిసిమిల్లా అని ఏ పార్టీలకు చెబుతారో అప్పుడు గాని తెలియదు. అప్పటిదాకా ఈ రాజకీయ పందెపుకోళ్లు ఎగురుతూనే ఉంటాయి. ఎగరనివ్వండి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

20-07Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:14 AM Page 1



# ఉమ్మడి పౌరస్మృతి అంశంపై స్పష్టత లేదు

## ముస్లిం సోదరులు ఆందోళన చెందనవసరం లేదు: సీఎం జగన్

**విజయవాడ, జూలై 19, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీల సంక్షేమానికి, వారి మనోభావాలను గౌరవించేందుకు ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పౌరస్మృతి అంశంపై ఎటువంటి స్పష్టత లేని పరిస్థితుల్లో ముస్లిం సోదరులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలతో సీఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో సమావేశమయ్యారు. ఉమ్మడి పౌరస్మృతి అంశంపై తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి జగన్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఉమ్మడి పౌరస్మృతి చట్టంపై అనే అంశంపై ఎటువంటి డ్రాఫ్టింగ్ జరుగలేదన్నారు. ఇప్పటి వరకు ఈ డ్రాఫ్టుపై ఎవ్వరికి ఎటువంటి అవగాహన లేదన్నారు. అందులో ఏ అంశాలు ఉంటాయో కూడా ఎవ్వరికి తెలియదన్నారు. మీడియాలోనూ, పలు చోట్ల విపరీతంగా ఈ అంశంపై చర్చ విపరీతంగా నడుస్తోందన్నారు. వాటిని ముస్లిం పెద్ద స్థాయిలో తమ మనోభావాలను వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉమ్మడి పౌరస్మృతి చట్టానికి సంబంధించి స్పష్టమైన అజెండా పాంతో వ్యవహరిస్తున్నారో. మీ మనస్సు నొప్పించేలా ఎప్పుడు ప్రభుత్వం వ్యవహరించదన్నారు. ముస్లిం పెద్దలకు తాను ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు ఉంటేనికు ఏం చేసేవారన్నారు. దానిపై మీరు ఆలోచన చేసి, తనకు సలహాలు ఇవ్వాలన్నారు. ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకుని వస్తున్నామన్నారు. ఒక రాష్ట్రానికి పాలకుడిగా ముఖ్యమంత్రి స్థాయిలో తాను ఉన్నామన్నారు. ముస్లిం ఆడబిడ్డల హక్కుల రక్షణ విషయంలో ముస్లింలో వ్యతిరేకంగా ఉన్నారంటూ పెద్ద ప్రోపగండా నడుస్తోంది. ఇలాంటి దాన్ని తిప్పి కొట్టాలన్నారు. ఒకే కడుపున పుట్టిన బిడ్డల విషయంలో ఏ తండ్రైనా, ఏ తల్లి అయినా ఎందుకు బేధభావం చూపుతారు. మహిళలకు సమాన హక్కుల విషయంలో ఏ మాత్రం రాజీలేదనే విషయాన్ని మన అంతా స్పష్టంగా చేద్దామన్నారు. భారత దేశం చాలా విభిన్నమైనదన్నారు. ఈ దేశంలో అనేక మతాలు, అనేక కులాలు, అనేక వర్గాలు ఉన్నాయన్నారు. ఒకే మతంలో ఉన్న వివిధ కులాలు, వర్గాలకు వివిధ రకాల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నాయన్నారు. వారివారి మత గ్రంథాలు, విశ్వాసాలు, ఆచారాలే సంప్రదాయాలు ఆధారంగా వారి వారి పర్సనల్ లాబోర్డులున్నాయన్నారు. ఏ నిబంధనైనా, నిబంధన అయినా సాఫీగా తీసుకుని రావాలనుకున్నప్పుడు నేరుగా ప్రభుత్వాలు కాకుండా ఆయా మతాలకు చెందిన సంస్థల. పర్సనల్ లాబోర్డుల ద్వారానే జరగాలన్నారు. ఎందుకంటే వారి మీద పూర్తి అవగాహన వారికే ఉంటుందన్నారు. కాబటి మినిస్టర్‌ప్రీటేషన్‌కు అవకాశం లేకుండా ఉంటుందన్నారు. కాబట్టి ఒక వేళ మార్పులు అవసరం అనుకుంటే, ఈ విషయంలో సుప్రీంకోర్టు, లా కమీషన్, కేంద్ర ప్రభుత్వం అందరు కలిసి వివిధ మతాలకు చెందిన సంస్థలు,.వారి పర్సనల్ లాబోర్డుతో మమేకం కావాలన్నారు. వారి పర్సనల్ లా బోర్డుల ద్వారా ఒక వేళ మార్పులు అవసరమైతే జరగాలి తప్ప వేరే పద్ధతిలో జరిగితే అది ఇంత భిన్నత్వం ఉన్న మన దేశంలో తగదన్నారు.

ఈ సమావేశంలో ముస్లిం ప్రజా ప్రతినిధి, మత పెద్దలు సీఎం జగన్ ఇస్లాం సంప్రదాయ రీతిలో సత్కరించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్, ఎమ్మెల్యేలు అబ్దుల్ హాఫీజ్‌ఖాన్,, నవాబ్‌భాషా, షేక్ ముసా _ఫా, ఎం ఎల్‌సీలు షేక మహమ్మద్ ఇక్బాల్, ఎండీ రుహుల్లా ఇతర ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సీఎం జగన్‌ను సత్కరిస్తున్న ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలు



నిరుపేద కుటుంబాలు కూలీలకు రెవరెండ్ డాక్టర్ జయపాల్ ఫిలిప్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేస్తు వారితో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సామినేని

## నిరుపేద కుటుంబాలను స్వచ్ఛందంగా ఆదుకోవటం స్ఫూర్తిదాయకం

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జులై 19, ప్రభాతవార్త :** విదేశాల్లో ఉంటున్నప్పటికి తన స్వగ్రామంలోని పేద కుటుంబాలను ఆదుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించటం స్ఫూర్తిదాయకమని, రెవరెండ్ డాక్టర్ జయపాల్ ఫిలిప్ ప్రదర్శిస్తున్న మానవత్వం ఆదర్శప్రాయమని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామంలో బుధవారం జయపాల్ ఫిలిప్ చేపట్టిన సేవా కార్యక్రమాల్లో ఆత్మీయ అతిథిగా ఉదయభాను పాల్గొన్నారు. జయపాల్ ఫిలిప్ తన పొలంలో వరినాట్లు వేసేందుకు వచ్చిన నిరుపేద కుటుంబాలతో పాటు అన్నదానానికి అవసరమయ్యే క్యారెజ్ పంపిణీకి ఉదయభాను చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జయపాల్ ఫిలిప్ పలు గ్రామాల పేదలకు అన్నదానం చేయటం, మహిళలకు కుట్టు శిక్షణను నేర్పించి వారు స్వతంత్రంగా జీవించేందుకు కుట్టుమిషన్లు పంపిణీచేయటం, వారి ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య పరీక్ష, మందుల పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటుచేయటం అభినందనీయమని ప్రశంసించారు. తన పొలంలో నాట్లువేసిన కూలీలకు దిగుబడిగా వచ్చిన వడ్లను బియ్యంగా మార్చి తిరిగి వారికి ఉచితంగా పంచటం శ్లాఘనీయమన్నారు. కాగా కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు గూడపాటి శ్రీనివాస్, కుంచపు నారాయణ, బజార్‌సాయి, చిల్లకల్లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జగ్గయ్యపేట, జులై 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. సామినేని విశ్వనాథం మున్సిపల్ పార్కులోని టాయిలెట్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్కుకు వచ్చే వారికి, ప్రయాణీకులకు సౌకర్యం రూ.5 లక్షల ఖర్చుతో పార్కులో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టామన్నారు. పార్కులో ప్రస్తుతం గ్రీనరీని మెరుగుపరుస్తూ బాలలు ఆడుకునేందుకు చిల్డ్రన్ జోన్‌లో ఓపెన్ జిమ్ మరిన్ని సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. పట్టణాన్ని క్లీన్ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, వట్టెం మనోహార్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు కాశీ కిషోర్, అప్పారావు, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా ఐదేళ్ళ పదవీ కాలంలో కొనసాగనున్న వాసిరెడ్డి పద్మ



**విజయవాడ, జూలై 19, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ గతంలో ఉన్న నిబంధనలను అనుసరించి అయిదేళ్ళ పాటు పదవి కాలంలో కొనసాగుతారు. ప్రభుత్వం 2023 చట్టం నెంబరు 9ను సవరించింది. తాజా సవరణను అనుసరించి మహిళా కమీషన్ చైర్మన్, సభ్యుల పదవి కాలాన్ని 2 సంవత్సరాల కుదించింది. ఈ చట్టాన్ని అనుసరించి చైర్మన్, సభ్యుల పదవి కాలాన్ని గరిష్టంగా మరో రెండేళ్ళ వరకు పొడిగించవచ్చు. ఈ సవరణ ఇంకా నోటిఫైడ్ కావాల్సివుంది. నోటిఫైడ్ తేది తరువాత అమలులోకి వస్తుంది. ఇదే సందర్భంలో సవరణ అమలులోకి రాక ముందు చట్టంలోని 6లోని ఆంధ్ర ప్రదేశ్ కమిషన్ చట్టం 1988(చట్టం నెంబరు 9,1998) ప్రకారం ప్రస్తుత మహిళా కమీషన్ చైర్మన్ ,సభ్యులు నియమితులయ్యారు. చట్టంలోని గతనిబంధనల ప్రకారం వారు నియమితులైనందున వారు తమ 5 సంవత్సరాల వ్యవధి పూర్తయ్యే వరకు పదవిలో ఉంటారు.

## ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ధర్మవరం గేట్ ఆర్‌యుబి నిర్మాణం పూర్తి

**గుంతకల్లు రైల్వే, జులై 19 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలోని రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కేంద్రమైన గుంతకల్లు పట్టణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ధర్మవరం రైల్వే గేటును రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి)గా మార్చే నిర్మాణపు పనులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని రైల్వే వర్గాలు తెలిపాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఫైళ్లలో మగ్గుతున్న ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి రైల్వే అధికార యంత్రాంగంతోను, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవపల్‌మెంట్ అధికారులతోపాటు, స్థానికులతో చర్చలు, సమావేశాలు నిర్వహించి సమస్యను కొలిక్కి తెచ్చారు. దీతో ప్రస్తుతం ధర్మవరం లెవెల్ క్రాసింగ్ గేట్‌ను ఎత్తివేసి దాని స్థానంలో రైల్వే భద్రతా నిధులతో ఆర్‌యుబి నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. రైల్వే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగాలు సంయుక్తంగా రూపొందించిన పట్టణ రహదారి రేఖాచిత్రం (రోడ్డుమ్యాప్) ఆధారంగానే ఆర్‌యుబి నిర్మాణం ఉంటుందని అధికార వర్గాల సమాచారం. ఏదిఏమైనా ఇందుకు సంబంధించిన నిర్మాణపు పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలనే లక్ష్యంతో రైల్వేశాఖ ముందుకెళ్తోంది.

## నేడు బాధ్యతలు చేపట్టనున్న కొత్త డిఆర్ఎం



**గుంతకల్లు రైల్వే, జులై 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన మనీష్ అగర్వాల్ గురువారం డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం రానున్న రెండేళ్ల కాలానికి రైల్వే మంత్రిత్వ శాఖలో దేశ వ్యాప్తంగా ఏర్పడే ఖాళీల మేరకు 35 మంది అధికారులకు డిఆర్ఎంలుగా నియమించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు, ఈశాన్య రైల్వే జోన్‌లో యాంత్రిక విభాగంలో పని చేస్తున్న మనీష్ అగర్వాల్‌ను గుంతకల్లు డిఆర్ఎంగా నియమించడంతో ఆయన బుధవారం రిలీవు అయ్యారు. గోరఖ్‌పూర్ నుంచి విమాన మార్గం మీదుగా సికింద్రాబాద్ చేరుకుని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని, గురువారం గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా మనీష్ అగర్వాల్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ 1971 మే 28న జన్మించారు. 1992లో స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మౌలాలి డీజిల్ షెడ్‌లో ఎఎంఇగా, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట డీజిల్ షెడ్‌లో డిఎంఇగా, అక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ రైల్వే పరిశోధన సంస్థలో ప్రొఫెసర్‌గా, ఈశాన్య రైల్వేజోన్‌లో ప్లానింగ్ విభాగం చీఫ్ మెడికల్ ఇంజనీర్‌గా, చీఫ్, రోలింగ్ స్టాక్ ఇంజినీర్‌గా పని చేశారు.

# విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలి

**వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**పోలవరం ప్రాజెక్టు బకాయిలన్నీ చెల్లించాలి**

**ఎస్సీ, ఎస్టీ తరహాలో బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి**

**రైల్వేజోన్ ఏర్పాటుపై మాట నిలబెట్టుకోవాలి**

**ఢిల్లీ అఖిలపక్ష సమావేశంలో రాష్ట్ర సమస్యల్ని లేవనెత్తిన ఎంపి విజయసాయిరెడ్డి**



**విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణపై బుధవారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి వైఎస్సార్సీపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను లేవనెత్తిన అంశాలను వివరించారు. బిసిలకు సంబంధించి వైఎస్సార్‌సిపి మొదట్నుంచీ చాలా స్పష్టమైన విధివిధానాలతో ఉంది. ఎసీ్స,ఎస్టీలకు జనాభా ప్రాతిపధికన ఏ రకంగానైతే చట్టసభల్లో రిజర్వేషన్‌లను అమలుచేస్తున్నారో...అంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్‌ను అమలులో ఉంది. అదే మాదిరిగా దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైంది. జనాభా ప్రాతిపదికన చూస్తే బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని వైఎస్సార్‌సిపి తరుపున సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన చెప్పారు. **పార్టీ ఫిరాయింపుల చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి:** పార్టీ ఫిరాయింపుల చట్టం విషయానికి వస్తే ఆజ్యాంగం 10వ షెడ్యూల్‌లో దీనిని పొందుపరిచినప్పటికి అది పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. అటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు బిజెపి ప్రభుత్వం రెండు కూడా ఆ చట్టం అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. ఇదే విషయాన్ని అఃలపక్ష సమావేశం దృష్టికి తీసుకొచ్చాం. రాష్ట్రాల్లో, లోక్‌సభలో ప్రిసైడింగ్ అధికారులుగా ఉన్న స్పీకర్లు పార్టీ ఫిరాయింపుల చట్టం అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి తాను ప్రస్తావించినట్టు విజయసాయిరెడ్డి చెపా ్పరు.

**ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు:** అదేవిధంగా ఆంధ్రరాష్ట్రానికి ప్రతే ్యక హోదా విషయాన్ని కూడా మేం చర్చలో పెట్టాం. ప్రతే ్యక హోదా అనేది అప్పటి కాంగ్రెస్ ప్రభుత ్వంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. పదేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను కల్పిస్తామన్నారు. మరి, కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లిపోయి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళైనా ఈ రోజు వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకో లేదు. విడిపోయిన ఆంధ్రరాష్ట్రానికి ప్రతే ్యక హోదా అనేది అవసరమని...అది ఆంధ్రుల హక్కుగా దీన్ని మేం అడుగుతున్నాం. ఇప్పటికైనా ఆ హోదాను కల్పించమని అఃలపో సమావేశంలో ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేసినట్టు ఆయన తెలిపారు.

**పోలవరం ప్రాజెక్టుకు త్వరితగతిన నిధులు ఇవ్వాలి:** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి బిజెపిప్రభుత్వం నిధులు మంజూరులో సానుకూలంగానే వ్యవహరిస్తుంది. ఇటీవల ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్1లో రూ.12911 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన నిధులు రూ.4,233 కోట్లుకూడా త్వరలోనే విడుదల చేయాలని కేంద్రానికి మేం విజ్ఞప్తిచేయడం జరిగిందని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1313 కోట్లు ఖర్చుపెట్టగా, ఆ బకాయిల మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు.

**రైల్వేజోన్ ఏర్పాటుపై కాలయాపన తగదు:** ఇక సౌత్‌కోస్టల్ రైల్వేజోన్ విషయంలో...ఎపి పునర్విభజన చట్టం షెడ్యూల్ 13,8వ పాయింట్‌లో విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. సౌత్ కోస్టల్ రైల్వేజోన్ ఏర్పాటుచేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించి నాలుగేళ్ళు అయ్యింది. రైల్వేజోన్ ఏర్పాటుపై డిపిఆర్ సమర్పించి మూడేళ్ళయ్యింది. కానీ, సౌత్ కోస్టల్ రైల్వేజోన్ మాత్రం ఇంతవరకు ప్రారంభం కాలేదు. దీనిపై కాలయాపన తగదని అఃలపక్ష సమావేశంలో చెప్పి రైల్వేజోన్ ప్రారంభాన్ని త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వానిక విజ్ఞప్తి చేసినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు. **వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని మళ్ళీ స్పష్టం చేశాం:** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై వెఎస్సార్‌సిపి అభిప్రాయాన్ని ఇప్పటికే అనేకసార్లు కేంద్రానికి చెప్పినట్టు స్పష్టం చేశామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈరోజు అఃలపక్ష సమావేశం వేదికగా మరోమారు దీనిని ప్రస్తావించాం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయలనే కేంద్ర నిర్ణయం ఆం ధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోను ఆమోదయోగ్యం కాదని, కానుక ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని అఃలపక్షంలో కేంద్రప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాం. నష్టాల్లో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించాలనేది బిజెపి ప్రభుత్వ విధానం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో ఉన్న సంస్థ. లాభాల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలనే బిజెపి ప్రభుత్వ నిర్ణయం చాలా తప్పు అనే విషయాన్ని మేం పదే పదే చెప్పాం. ఈ రోజు అఖిలపక్ష సమావేశం ద్వారా కేంద్రానికి మరోమారు అదే విషయం స్పష్టంచేసాం. ఈ అంశాలన్నింటినీ ఈ పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్ఆర్‌సిపి ఎంపిలంతా పోరాటం చేయనున్నట్టు విజయసాయిరెడ్డి తెలిపారు.

## ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ జాయింట్ సెక్రటరీపై ఎసిబి దాడులు



ప్రసాద్‌బాబు ఇంట్లో సోదాలను నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ క్రైం, జులై 19, ప్రభాతవార్త:** ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న కెడివిఎం ప్రసాద బాబుపై అక్రమఆస్థులను కూడబెట్టాడనే సమాచారం అందుకున్న ఎసిబి అధికారులు ఆయన ఇంటితో పాటు వివిధ ప్రాంతాల్లో సోదాలను నిర్వహించారు. ప్రసాదబాబు1991లో హైదరాబాద్‌లో ఐటిబిపి కానిస్టేబుల్‌గా పనిచేసారు. అనంతరం ఎస్‌పిఎఫ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గాను, ఎస్ఐ, సిఐ పదోన్నతి పొందారు. 2007లో ఎపిపిఎస్‌సి ద్వారా గ్రూప్-1 అధికారిగా ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎటిఓగా చేరారు. అనంతరం భువనగిరి జిల్లా ఎటిఓగా ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ డివిజన్ ట్రెజరీ అధికారిగా విజయవాడలో పనిచేశారు. అనంతరం డిప్యుటేషన్‌పై కృష్ణాజిల్లా, ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడ పనిచేశారు. ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన ్స సొసైటీలో జాయింట్ సెక్రటరీ హోదాలో విధులను నిర్వహిస్తున్నారు. దాడుల్లో కోట్లాది రూపాయల విలువైన అక్రమ ఆస్థులను అధికారులు గుర్తించారు. ఏలూరులో రెండు ప్లాట్లు, విజయవాడ పోరంకిలో రెండు ప్లాట్లు, ఏలూరు రోలని మాదేపల్లిలో ఆర్‌సిసి ఇల్లు, ఏలూరు మాదేపల్లిలో ఒక భవనం, హైదరాబాద్ లోని బూదన్ పోచంపల్లి వద్ద జి+2 భవనం, పామర్రు గ్రామంలో ఓపెన్ ప్లాట్, దెందులూరు మండలంలో 90 సెంట్ల వ్యవసాయ భూమిలను ఎసిబి అధికారులు గుర్తించారు. ఇవే కాక స్కోడా ర్యాపిడ్ ఫోర్ వీలర్, ఫోర్ వీలర్ మారుటి ఎర్టిగా ఎస్‌హెచ్‌విఎస్, జెడ్‌డిఐ+బిఎస్4 ఇంజను, ఫోర్ వీలర్ ఇన్నోవా సదన్, టూ వీలర్ బుల్లెట్ క్లాసిక్, ద్విచక్ర వాహనం యాక్టివా ఎలక్ట్రికల్ సిబిఎస్-బిఎస్-3, యాక్టివా 5జి గ్రే కలర్ మోటారు సైకిల్, గృహోపకరణాలు, సుమారు 500 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30 వేల నగదుతో పాటు రూ.15లక్షల ఎల్ఐసి పాలసీలు, మౌనిక ఆక్వా ఫామ్‌లలో అధిక మొత్తంలో పెట్టుబడి, మౌనిక ఆక్వా ఫార్మ్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఖర్చు రూ.30లక్షలు, ఇతర వ్యక్తులకు ఇచ్చిన మూడు ప్రామిసరీ నోట్లు రూ. 26లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని సోదాల అనంతరం ప్రసాదబాబును కోర్టులో హాజరుపరుస్తామని ఎసిబి అధికారులు తెలిపారు.



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు రేలంగి నాగేశ్వరరావు

## జై జనసంఘం నూతన పార్టీ ఆవిర్భావం

**విజయవాడ, జులై 19, ప్రభాతవార్త :** జైజన సంఘ నూతనపార్టీ ఆవిర్భావోత్సవ వేడుకను గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో జై జన సంఘం పార్టీ అధ్యక్షులు రేలంగి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలు ఈ ప్రభుత్వంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారు. నేను కూలీ పనిచేసి వచ్చి, ఇప్పుడు 250 మందికి ఉపాధి కల్పిస్తున్నానన్నారు. నా ఉద్యమ స్ఫూర్తికి మెచ్చి పవన్‌కళ్యాణ్ నన్ను పిలిపించి మొన్న ఎలక్షన్‌లో పోటీ చేయించారు. నేను జనసేన పార్టీ నుండి నాకు నేనుగా వచ్చాను. పవన్‌కళ్యాణ్ మంచి నాయకులు అన్నారు. ప్రభుత్వంలో డబ్బున్నవాడే నాయకుడై ఎస్సీఎస్టీ కులాల ఓటు బ్యాంకింగ్ వాడుకుని వదిలేస్తున్నారన్నారు. వెనుకబడ్డ జనం హక్కులు కాపాడాలంటే మన చేతిలో ఉన్న ఆయుధం మన ఓటేనని, నా జీవితం ప్రజలకు అంకితం చేసి అంబేద్కర్ ఆశయాలను కాపాడడానికే పార్టీ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం సెంట్ భూమి యిచ్చి, ఇల్లు కట్టకపోతే తిరిగి లాగేసుకుంటున్నారు. స్థలం పోతుందనే భయంతో ప్రజలు 5రూపాయలు 10రూపాయలు వడ్డీకి అప్పు తెచ్చి అప్పులపాలవుతున్నారన్నారు. మా పార్టీ మానిఫెస్టోని విడుదల చేశామని, ప్రజలు మా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో రాగుల రాఘవులు కొండ సురేష్ కేతా సత్తిబాబు, మేడిశెట్టి భీమార్జున బిసి సంఘం నాయకులు మేడిశెట్టి సత్యనారాయణ నెకూరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అవినీతిపై కేంద్రం స్పందించాలి

- మాజీ ఎంపి, బిజెపి నేత రవీంద్రనాయక్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని బిజెపి నేత మాజీ ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. తాను బిజెపి నేతగానే మాట్లాడుతున్నానని కెసిఆర్ తిన్న భూములు డబ్బులు కక్కించి ..తెలంగాణ అమరులకు న్యాయం చేయాల న్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ అమరుల ఆశయ సాధన జెపీసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ్, మాజీ ఎంఎల్‌సి రాములు నాయక్, అమర్‌సింగ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ఓచీటర్ అని అమరులు త్యాగం చేస్తే అయన పదవిని అనుభవిస్తున్నా దన్నారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలద్వారా కెసిఆర్ తిన్న భూములు డబ్బులు కక్కించి తెలంగాణ కోసం త్యాగం చేసిన అమరులకు న్యాయం చేయాల న్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుత కెసిఆర్‌ను దించేందుకు మరోపోరాటం చేయడం కోసం జేపీసీ ఇటీవల ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో సభలు సమావేశాలు పెట్టి ..కెసిఆర్ ఉద్యమకారులకు చేస్తున్న మోసాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఉద్యమంలో 1200మంది అమరులయ్యారని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన కెసిఆర్, 600మందిని మాత్రమే గుర్తించి మిగతావారిని పట్టించుకోవడం లేదన్నారు. త్వరలో అన్నిజిల్లాల్లో పర్యటించి అమరులకుటుంబాలను కలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూమన్నయాదవ్, రాంరెడ్డి, శ్రీనివాస్, కెవి ప్రతాప్, కరుణాకర్, యాదగిరి, బింగిరాములు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రవీంద్రనాయక్, రాములునాయక్, మృత్యుంజయం తదితరులు

## కూటమికి 'ఇండియా' పేరు వినియోగంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**న్యూఢిల్లీ, జులై 19:** 26 పార్టీలతో కూడిన ప్రతిపక్షాల ఫ్రంట్ భారత్ పేరును అక్రమంగా ఉపయోగించారని పోలీస్ కేసు నమోదయింది. రెండు రోజుల పాటు బెంగళూరులో సమావేశమైన విపక్షాలు తమ కూటమికి ఐ ఎన్ డి ఐ ఎ అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇండియా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యూఢిల్లీలోని బరాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పేరును వినియోగించడం ఎంబ్లమ్ యాక్ట్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈచట్టం ప్రకారం భారతదేశం పేరును తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎవరూ ఉపయోగించుకోలేరని పేర్కొన్నారు. ఇది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. ఈ పేరునుపెట్టుకోవడం ద్వారా 26 రాజకీయ పార్టీలు దేశం పేరును దుర్వినియోగం చేశాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

## పరువునష్టం కేసులో జీవిత, రాజశేఖర్‌లకు జైలుశిక్ష.. బెయిల్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** పరువునష్టం కేసులో సినీనటుడు జీవిత, రాజశేఖర్ దంపతులకు నాంపల్లి 17వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడాది జైలుశిక్ష రూ.5వేలు జరిమానా విధించింది. వారు 2011లో చిరంజీవి బ్లడ్‌బ్యాంకుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, దాతల నుంచి ఉచితంగా సేకరించిన రక్తాన్ని మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారంటూ సినీనిర్మాత అల్లు అరవింద్ అప్పట్లోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. చిరంజీవి పేరుతో నడుస్తున్న సేవా కార్యక్రమాలపై, ట్రస్ట్ సేవలపై అసత్య ఆరోపణలు చేశారంటూ పరువునష్టం దావా వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి కోర్టు తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించడంతో అప్పీలుకు అవకాశమిస్తూ న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసింది.

## రైతుల ఖాతాల్లో 27న పిఎం కిసాన్ నిధులు జమ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి 14వ విడత విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం పిఎం కిసాన్ పథకం కింద రైతుల బ్యాంక్ ఖాతాల్లో వచ్చే వారం నగదు జమ చేయబోతున్నట్లు వెల్లడించింది. ఈ నెల 27వ తేదీన రాజస్థాన్‌లోని సీకర్‌లో రైతులతో నిర్వహించే ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈసారి మొత్తంగా 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు డైరక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిన ప్రధాని బదిలీ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా ఈసారి 8.5 కోట్ల మంది రైతులు పెట్టుబడి సాయాన్ని అందుకోనున్నారు. ఇంతకు ముందు ఫిబ్రవరి 27న రైతుల ఖాతాకు పీఎం కిసాన్ 13వ విడత పంపిణీ చేశారు. ఈపథకం కింద రైతుల ఖాతాల్లో 2వేల రూపాయల చొప్పున జమ కానున్నాయి. పీఎంకిసాన్ సమ్మాన్‌నిధి యోజన కింద ఏటా 6 వేల రూపాయలను మూడువిడతలుగా అర్హులైనరైతులబ్యాంకుఖాతాల్లో జమ చేస్తోంది.

## జనసేన నియోజకవర్గ సమావేశం విజయవంతం చేయండి



ఎటపాక, జూలై 19, ప్రభాతవార్త

రంపచోడవరంలో ఈనెల ముప్పైవ తారీఖున నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుంది అని మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి వంపురి గంగులయ్య రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ఇన్చార్జులు పదకొండు మండలాల మండల అధ్యక్షులు పాల్గొంటారు అని అన్నారు. క్రియాశీలక సభ్యత కిట్లను పంపిణీ చేశారు. అలాగే ముఖ్య నాయకుల పార్టీల చేరికలు ఉంటాయని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జగనన్న సురక్ష క్యాంపు ద్వారా అర్హులకు సర్టిఫికెట్లు అందజేత

వి.ఆర్.పురం, జూలై 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు వివిధ రకాల ధృవీకరణ పత్రాలను అందించారు. బుధవారం మండలంలోని రాయిగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ మూట్ల బాలరాజు అధ్యక్షతన తుమ్మిలేరు, జీడిగుప్ప సచివాలయలకు సంబంధించి, జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జెసిఎస్ ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్, వైసిపి మండల కన్వీనర్ పోడియం గోపాలారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ముత్యాల శ్రీనివాస్ రావు, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ ఎటపాక డివిజన్ కన్వీనర్ చిక్కాల బాలులు మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రజలకు ఎలాంటి చార్జీలు లేకుండా ఈ ప్రభుత్వం 11.రకాల సర్టిఫికెట్లను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరు ఎలాంటి సర్టిఫికెట్లు పొందలన్న ప్రభుత్వ కార్యాలయాల చుట్టు కాళ్ళ చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను స్థాపించి, వాలంటీర్లు చేత అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లను నేరుగా ఇంటికే వెళ్లి అంఫించటం జరుగుతుందన్నారు. 1209 మంది సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్రోడ్ చేసిన సిబ్బందిని వారు అభినందించారు. ఉప సర్పంచ్ కుంజ రమేష్, ఇన్‌చార్జి ఎంపిడిఒ రత్నకుమారి, ఆర్ఐ మడకం రామకృష్ణ, వి.ఆర్.ఒ రామిరెడ్డి, రేఖపల్లి పంచాయితీ కార్యదర్శి శివ ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు కాపారపు ఉమా మహేశ్వరరావు, అరవ సూర్యప్రకాష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలిసిన బిజెపి ప్రవాస్ యోజనా రాష్ట్ర కన్వీనర్ కె.వి.రమణ



మాధవధార, జూలై 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం విజయవాడలోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బిజెపి ప్రవాస్ యోజనా రాష్ట్ర కన్వీనర్ కె.వి.రమణ ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో బిజెపి అధికారం చేపట్టే దిశగా మనమంతా కలిసి పనిచెయ్యాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపీలను గెలిపించడం ద్వారా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా గెలవడానికి మనవంతు కృషి చెయ్యాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ అస్తవ్యస్త పాలన ప్రజలకు నష్టం చవిచూపిస్తుందని, రాష్ట్రంలోని ప్రజాసమస్యలపై పోరాడి తద్వారా, వైఎస్సార్‌సీపీ వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.

## ధృవపత్రాలు మంజూరు-17,428, పంపిణీ 6,929 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 19, ప్రభాతవార్త

బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 6,929 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 మండలాల పరిధిలోని 18 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 14,302 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 14,828 వినతులు రాగా, 20,842 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 17,428 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 6,929 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 9 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## విశాఖ డాక్టర్ విఎస్ కృష్ణ కాలేజీలో మెగా జాబ్ మేళ

పాడేరు, జూలై 19, ప్రభాతవార్త

ఈ నెల 21న శుక్రవారం డా.వి ఎస్ కృష్ణ కాలేజ్ విశాఖపట్నంలో మెగా జాబ్ మేళను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల విద్య వారు సంయుక్తంగా మెగా జాబ్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి తెలియజేశారు. కళాశాలలో శుక్రవారం ఉదయం ఐదున్నర గంటలకు ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఎంపీసీ సిబిజెడ్ డిగ్రీ పూర్తి చేసిన వారు కళాశాల జేకేసి ల్యాబ్ కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. కళాశాల నుండి బస్సు బయలు దేరుతుంది. అలాగే లంచ్ కూడా ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కళాశాల జేకేసి కో-ఆర్డినేటర్ అశ్విని రెడ్డి తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు గురువారం కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. మూడు సెట్లు రెస్యూమ్‌తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలన్నారు.

## రూ.25 లక్షలతో నిర్మించిన పోలీసు గృహసముదాయాన్ని ప్రారంభించిన ఎస్పి తుహన్ సిన్హా

చింతపల్లి, జూలై 19, ప్రభాతవార్త



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన రూ.25 లక్షల వ్యయంతో పోలీసు గృహ సముదాయాన్ని బుధవారం ఎస్పీ తుహన్ సిన్హా అదనపు అధికారి ప్రతాప్ శివ కిశోర్ కలసి ప్రారంభించారు. తదుపరి ఆయన సచివాలయ మహిళా పోలీసులతో మాట్లాడారు. అనంతరం ఆయన చింతపల్లి, జికె వీధి మండలాల ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల భద్రత, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆటో డ్రైవర్లు చూడాలన్నారు. అనేక మంది డ్రైవర్లకు లైసెన్సులు కూడా లేవన్నారు. తమ శాఖ తరపున వారికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ప్రయాణించే వ్యక్తికి కూడా భీమా సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. కొంతమంది ఆటో డ్రైవర్ల వద్ద అటువంటి భీమా సౌకర్యం లేదన్నారు. వాహన రాకపోకలకు సంబంధించి రహదారులపై ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైవర్లకు సూచించడం జరిగిందన్నారు. వాహనాల నిలుపుదలకు కేటాయించిన నిర్దిష్ట ప్రదేశాలలో మాత్రమే వాహనాలను నిలుపుదల చేసుకునేటట్టు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధిక ప్రయాణికులను ఎక్కించుట వలన అనేక ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్, ఆటో యూనియన్ నాయకులు సంపరి రమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేపడితే కఠిన చర్యలు ఎస్పి తుహన్ సిన్హా



చింతపల్లి, జూలై 19, ప్రభాతవార్త

గిరిజన యువతీ, యువకులు, వ్యాపారస్తులు గంజాయి రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని అల్లూరి జిల్లా ఎస్పీ తుహన్ సిన్హా అన్నారు. బుధవారం అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌తో కలిసి పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ అల్లూరి ఏజెన్సీలో పరివర్తన ద్వారా గంజాయి సాగు, రవాణా, క్రయవిక్రయాలు నిర్మూలించడం జరిగిందన్నారు. 2023 ఏడాది సుమారు 95,200 గంజాయి కేసులు మన జిల్లాలో నమోదయ్యాయన్నారు. వాటిలో 95 శాతం ఒడిస్సా రాష్ట్రంకు చెందిన కేసులేనన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి మల్కన్‌గిరి, కోరాపుట్టు ప్రాంతాల నుంచి అక్రమార్కులు అల్లూరి ఏజెన్సీ మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, ఏజెన్సీలో గంజాయి పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గంజాయి రవాణా చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారిపై ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేపడితే కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు పంట సాగు చేసే వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసేందుకు వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. అల్లూరి ఏజెన్సీలో మావోయిస్టు కదలికలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని, ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతాలలో తమ బలగాలు నిరంతరం కూంబింగ్‌లు నిర్వహిస్తున్నాయన్నారు. ఒడిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా కోరాపుట్టు పోలీస్ యంత్రాంగంతో ఎటిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చోడవరం, జూలై 19, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చోడవరం ఎంఈఓ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కూల్ విలీనం పేరుతో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెను చార్జెస్ పెంచాలని, పని భారం తగ్గించి, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, వంటకు ఉపయోగించే పాత్రలు ప్రభుత్వమే సరఫరా చేయాలని తదితర అంశాలపై మెమొరాండం ఇవ్వటం జరిగింది. అలాగే ఈ నెల 31 జరిగే కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.వరలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.బుచ్చిరాజమ్మ, లక్ష్మి, సూరికాంతం, రూప, యర్రయ్యమ్మ పాల్గొన్నారు.

## 21 నుంచి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం



మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మాడుగుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్‌డి అనిత చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు బుధవారం మాడుగుల రెవెన్యూ కార్యాలయంలో ఆమె బిఎల్వోలు రాజకీయ పార్టీలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈనెల 21 నుంచి నెలరోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి నూతన ఓటర్ నమోదు కార్యక్రమంతో పాటు మార్పులు చేర్పులు తొలగింపులు వంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో బిఎల్ఓలు కూడా జాగ్రత్తగా వివరించాలని ఓటర్ల జాబితాలో క్షుణ్ణంగా పరిశీలించి ఎవరైనా చనిపోతే వారి పేర్లు తొలగించాలని, చిరునామాలు మారితే మార్పులు చేపట్టాలని చెబుతూ ప్రజలంతా బిఎల్వోలకు సహకరించాలని కోరారు అలాగే రాజకీయ పార్టీల వారు కూడా ఈ విషయంలో చూపి మీ ప్రాంతాల్లో ఎవరైనా కొత్త ఓటర్లు ఉంటే వారిని చేర్పించాలని తొలగింపులు ఉంటే సూచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పీవిరత్నం, ఎన్నికల సీనియర్ సహాయకులు వి.పూర్ణయ్య వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానికులు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ అనురాధ

మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల కే.కోటపాడు మండలం రొంగలనాయుడుపాలెం సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనురాధ పాల్గొని లబ్ధిదారులకు సురక్ష పత్రాలు పంపిణీ చేశారు. తహశీల్దార్, ఏంపిపి, మండల కన్వీనర్ కలిసి ప్రజలకు అధిక సంఖ్యలో వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అనురాధ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 89 వేల కుటుంబాలకు చేరువై, 7వేల జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించి, 3లక్షల సర్టిఫికెట్లు జారీ చేశామని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## కేజే పురం సొసైటీలో డివిడెంట్ పంపిణీ



మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజే పురం ప్రాథమిక సహకార సంఘంలో బుధవారం సంఘ సభ్యులకు వాటాదనంపై ఆరు శాతం డివిడెంట్ పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు కాళ్ల రాము అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది సభ్యులకు నాలుగు లక్షల అరవై వేల రూపాయల డివిడెంట్ను అందజేసి రైతులందరూ ఈ సహకారాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కాళ్ళ అప్పలనాయుడు, దండు బాబురావు, స్థానిక ప్రతినిధులు మల్ల కన్నారావు, ఎల్లపు శ్రీను మద్దాల రమణ విఆర్ఓ కాలింగ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చే బాధ్యత ప్రజలదే : ఎంపీపీ కురచ జయమ్మ

మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధిని చేపట్టిందని అందుకే తిరిగి వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత ప్రజలు తీసుకోవాలని ఎంపిపి కురచా జయమ్మ విజ్ఞప్తి చేశారు. బుధవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం జైతవరం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరమైన 11 రకాల ధృవపత్రాలను పత్రాలను కేవలం ఒకటి, రెండు రోజుల్లోనే ఎటువంటి రుసుము వసూలు చేయకుండా అందిస్తున్నామని, గత ప్రభుత్వాలలో కాళ్లు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగి ఫీజులు చెల్లించినా ధ్రువపత్రాలు చేతికందేవి కావని అన్నారు. గ్రామాల్లో గత పాలకులు అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని అమె అన్నారు. మండల ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూస్తున్నారని ఇంటింటికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపిపి కోరారు. మండలంలో ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు 70 శాతం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేసి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారని, వాటిని ఒకటొకటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే ముత్యాల నాయుడు ను తిరిగి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో మండలంలో ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలు నాయుడు కృషితో కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గత ప్రభుత్వ నాయకులను ఇక్కడ ప్రజలు నోరు తెరిచి తమ సమస్యలు చెప్పుకున్నా వినిపించుకున్న దాఖలాలు లేవని, ఇప్పుడు అడిగిన వెంటనే పనులు చేసి చూపిస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలు నాయుడు ను తిరిగి గెలిపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అమె అన్నారు అనంతరం ఎంపిపి కురచా జయమ్మ లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లాలం శారదా వరలక్ష్మి జానకిరామ్, మండల సచివాలయం కన్వీనర్ చైతన్య, ఎంపీడీవో జై ప్రకాష్ రావు, తహశీల్దార్ వాణి బివి రాణి, సర్పంచ్ కోడూరు సత్యవతి, వ్యవసాయ అధికారి కృష్ణవేణి, పశువైద్యాధికారి గాయత్రి, దేవి హౌసింగ్డే డీఈ, ఏఈ సూరిబాబు పంచాయితీ కార్యదర్శి గోపి విఆర్ఓ గౌరీ శంకర్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ వెటరినరీ లేబరేటరీ సందర్శించిన ఏడి



మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త

మాడుగుల ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.వీ.చిట్టి నాయుడు బుధవారం వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌లో ఉన్న వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటరినరీ లేబరేటరీ ఆకస్మికంగా సందర్శించి అక్కడ రికార్డులు పరిశీలించారు. ప్రతి రోజు ఎన్ని రక్త నమూనాలు, పేడ, పాల నమూనాలు టెస్టింగ్ జరుగుతున్నాయో, లేదో ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల నుండి పశు వైద్య సహాయకుల ద్వారా శాంపిల్స్ తెప్పించి వెంటనే టెస్టులు నిర్వహించి సంబంధిత రైతులకు రిపోర్టులు అందేటట్లు చూడాలని ల్యాబ్ టెక్నిషియన్ కుమారిని ఆదేశించారు. ఇప్పటివరకు ల్యాబ్ ప్రారంభోత్సవం జరిగిన నాటి నుండి 110 పేడ నమూనాలు, 30 పాల నమూనాలు, 9 రక్త నమూనాలు టెస్ట్ చేసినట్లు రికార్డులు చూసి తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న దేవరాపల్లి, చీడికాడ, కోటపాడు, మాడుగుల మండలంలోని పాడి రైతులు గొర్రెలు, మేకల పెంపకం దార్లు తమ పశువులకు పారుడు, పొదుగువాపు, జ్వరాలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చినట్లయితే వాటి శాంపిల్స్ లాబ్‌కు పంపి పరీక్ష చేయించి సరైన మందులు వాడాలని సూచించారు.

## ప్రజలకు మేలు చేసే జగనన్న సురక్ష : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 19, ప్రభాతవార్త



గతం వలె ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మేలు చేసే విధంగా ఇంటివద్దకే సేవలందించే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలపాలిటీ రక్షగా నిలిచిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు బుధవారం చోడవరం మండలం గోవాడ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ ధృవపత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న 1414 మందికి కావలసిన ధృవపత్రాలను అందజేసిన ఆయన ఎటువంటి వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇంటి వద్దకే అడిగిన వెంటనే ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు జగనన్నకు అండగా నిలిచి రానున్న రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ సేవా కార్యక్రమాలు పొందే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అందిస్తున్న గోవాడ షుగర్స్ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల సహకార అందిస్తూ కోట్ల రూపాయలు ఇచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా షుగర్స్ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధర్మశ్రీని గజమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, మండల ఉపాధ్యక్షుడు బైన ఈశ్వరరావు గ్రామ సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, పార్టీ నాయకులు పల్ల నర్సింగరావు పతివాడ అప్పారావు కోనచంద్రావు ఓరుగంటి నెహ్రూ సత్య రావు మల్లి సోమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక గ్రామంలో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్



యలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ దాత్రి రెడ్డి బుధవారం పర్యటించారు. లక్క బొమ్మల గురించి అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో ఇక్కడ ఉన్న సొసైటీ బిల్డింగ్‌లో కొత్తగా రెండు లేతి మిషన్లను ఏర్పాటుచేసి కొత్త వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతుందని కలర్స్ వేయడంలో ఆసక్తి ఉన్న సభ్యులకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లక్కబొమ్మలు తయారు చేస్తున్న బొమ్మలను అమెజాన్ కంపెనీతో తయారు చేయడం జరిగిందని దీనివలన ఎందుకంటే ఇప్పుడు లాభాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంధ్యారామం కన్సల్టెంట్ పూజ సిసి తల్లిబాబు వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలరాజు పాల్గొన్నారు.

## నాగయ్య పేటలో దేశం ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

మాడుగుల, జూలై 19, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల దేవరాపల్లి మండలం, నాగయ్యపేట గ్రామంలో బుధవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పివిజి కుమార్, అనకాపల్లి పార్లమెంట్ ఎలక్షన్ కమిటీ కో-ఆర్డినేటర్ వంటాకు సురేష్ మాట్లాడుతూ జూలై 21 నుండి ఎలక్షన్ కమిషన్ నిర్వహించే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో బూత్ ఇన్‌చార్జీలు అందరూ బిఎల్ఓలతో కలిసి పాల్గొని ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారి ఓట్లను ఏ విధంగా తొలగించాలి. అలాగే కొత్తగా నమోదు చేసుకునే ఓట్లను ఏ విధంగా నమోదు చేసుకోవాలన్నది క్లుప్తంగా వివరించారు. అలాగే హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే కుటుంబ సాధికార సారధులను ఏ విధంగా నియమించుకోవాలన్నది వివరించారు. అలాగే మన టిడిపి యాప్‌ను ఏ విధంగా ఉపయోగించాలన్న విధానాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సరకన సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, దొగ్గ దేముడు నాయుడు, యూనిట్ ఇన్‌చార్జీలు, పోతల పాత్రు నాయుడు, కర్రీ దేముల్లు, బూత్ ఇన్చార్జీలు, అనకాపల్లి పార్లమెంట్ ఉప అధ్యక్షుడు చల్లా నానాజీ, పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ జూరెడ్డి రాము, అనకాపల్లి పార్లమెంట్ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు, రాయపురెడ్డి ఈశ్వరరావు, వెంకు నాయుడు, అధిరెడ్డి దేముడు నాయుడు, వెంకటేష్, అప్పలనాయుడు, బాబ్జీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## యలమంచిలి ప్రజలకు రైల్వే గేట్ సమస్య తీరేది ఎప్పుడు..




యలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

నిత్యం రాకపోకలు సాగిస్తూ యలమంచిలి నుండి అనకాపల్లి విశాఖపట్నం వెళ్లాలంటే ప్రయాణికులకు ప్రధానంగా రైల్వే గేట్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన సంవత్సరాల నుండి ఈ రైల్వే గేట్ వల్ల ఒక్కసారి గేటు వేస్తే సుమారు గంటన్నర వరకు గేటును తీయడం లేదు. దీంతో అత్యవస ప్రయాణాలు అనుకున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైల్వే గేటు సమస్య నుండి పట్టణ ప్రజలకు విముక్తి కలిగేలాచర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. ఈ రైల్వే గేట్ మీదుగా నిత్యం వేలాది వాహనాలు ఇటు అటు రాకపోకలు సాగిస్తున్నాయి. యలమంచిలి పట్టణంలో ఎవరికైనా ఎమర్జెన్సీగా ఉంటే ఇటు నుంచే విశాఖపట్నం వెళ్లవలసి ఉంటుంది. అంబులెన్స్ సైతం రైల్వే గేట్‌లో ఉండి అత్యవసర చికిత్స తీసుకు వెళుతున్న రోగులు కూడా ఈ రైల్వే గేట్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన కొన్ని నెలలుగా ఈ రైల్వే గేట్ మరి విపరీతంగా గంటా గంటన్నర వరకు తీయకపోవడంతో అత్యవసర సమయాల్లో ప్రయాణం చేసేవారు ఈ గేటు సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సాధ్యమైనంత త్వరలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేస్తే గాని ఈ రైల్వే గేట్ సమస్య తీరేది లేదని పలువురు అనుకుంటున్నారు. కనీసం రైల్వే గేటు వేస్తే 10, 15, 20 నిమిషాలు కానీ ఈ రైల్వే గేటు వేస్తే సుమారు గంట గంటన్నర వరకు ప్రయాణికులు వేచి ఉండ వలసిన పరిస్థితులు నెలకొన్నాయి.

## రేగుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త



యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామం రామ మందిరం దగ్గర బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిని పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాలు సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, వైస్ ఎంపీపీ శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, ఎంపీడీవో అప్పలనాయుడు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై సమీక్ష



పీఎం పాలెం, జూలై 19, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమావేశ మందిరంలో గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులకు, సబ్ యూనిట్ అధికారులకు మలేరియా, డెంగ్యు, ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. అంతేకాకుండా ఆరోగ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్సీ హాజరు విధిగా వేయాలని, ఈ సమీక్షలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డా.సలహా పొందాలని తెలియచేశారు. డా.రమారెడ్డి, ఎన్‌హెచ్‌ఎం డిపిఎంఓ వారు మాట్లాడుతూ కుటుంబ డాక్టర్ విధానం అన్ని వైఎస్సార్ క్లినిక్స్‌లోను షెడ్యూల్ ప్రకారం జరగాలని, ఎన్‌సిడి సిడి సర్వే త్వరితగతిన చేయించాలని తెలియచేశారు. జిల్లా మలేరియా అధికారి వారు మాట్లా డుతూ ఫీవర్ సర్వే, మలేరియా, డెంగ్యు కేసులను గుర్తించి వెంటనే తెలియచేయాలని తెలియచేశారు. డా.జగదీశ్వర ప్రసాద్, జిల్లా సర్వేలన్స్ అధికారి వారు మాట్లాడుతూ జిల్లాలో ఎపిడిమిక్స్ రాకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులు రావడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వేలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం.. సచివాలయ వ్యవస్థతోనే ప్రారంభం



హుకుంపేట, జూలై 19, ప్రభాతవార్త

జాతీపిత మహాత్మ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యస్థతోనే ప్రారంభమైందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని కొట్నా పల్లి పంచాయితీ కేంద్రాంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన స్థానిక జెడ్పిటిసి, ఎంపీపీ, మండల నాయకులతో కలిసి ప్రారంబించారు. ఈనేపథ్యంలో ముందుగా ఏర్పాటు చేసిన శిలాఫలకలను ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధి కళలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థతో ప్రారంభమైందన్నారు. ఈ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం నిలుస్తుందని పేర్కొన్నారు. దేశాంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రా రాష్ట్రాంలో అభివృద్ధి బాట పట్టిన సచివాలయ వ్యవస్థ గ్రామాల్లో గిరిజనులకు సమ స్యలు పరిష్కరించడంలో ముందుందన్నారు. ఇంటివద్దకే పాలన జరుగుతుందన్నారు. గ్రామల్లో సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అన్ని రకాల సమస్యలకు సచివాలయం వ్యవస్థతోనే సాధ్య పడిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా రైతులకు చెప్పలేనంతగా మేలు జరుగుతుందని తరబడి పరిష్కరించలేని సమస్యలు కూడా వెంటనే పరిష్కారం అవుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు దీటుగా నడుస్తుండడం మన ప్రియతమ నాయకుడు చలవేనని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మనీయుడుగా ఉండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసీ మత్యలింగం, ఎంపిపి కూడా రాజుబాబు, పంచాయితీరాజ్ డీఈ ఆర్.రమమ్, ఏఈ ఎస్.సంజీవరావు, మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జీ రామకృష్ణా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, మాజీ ఎంపిపి బత్తిరి రవిప్రసాద్, సర్పంచ్లు కాకరి, బొంజుబాబు, సమీడ వెంకట పూర్ణిమ, పంచాయితీ కార్యదర్శి పి.సుధారాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజారవీంద్ర, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్స్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, శబరి



**వరద పరిస్థితిపై విలీన మండల ప్రజల భయాందోళనలు -అప్రమత్తమైన అధికార యంత్రాంగం -ఎడతెరపి లేని వర్షాలతో స్తంభించిన జన జీవనం**

కూనవరం, జూలై 19, ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి, శబరి నదులు ఉధృ తంగా ప్రవహిస్తున్నాయి. గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరగడంతో విలీన మండలాల ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. గత ఏడాది ఇదే నెలలో వరదలు సంభవించడం ఎన్నడూలేని విధంగా తీవ్రంగా నష్టపోవడం జరిగింది. పలు కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోవడం కూడా జరిగింది. ఎగువ ప్రాంత మైన భద్రాచలంలో బుధవారం రాత్రికి 35 అడుగులు చేరుకోవచ్చునని అధికారులు చెబుతు న్నారు. ఇంకా వరద నీరు పెరగవచ్చునని కూడా అక్కడి అధికారులు చెబుతున్నారు. 43 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఇదిలా ఉండగా కూనవరం వరద నీటిమట్టం 30 అడుగులకు చేరుకుంది. గోదావరి వరద ప్రవాహం పెరగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ ధనుంజయ్ గనొరా కూనవరం, విఆర్ మండలాల్లోని పలు గ్రామాలు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వరదలు సంభవిస్తే రిలీఫ్ కేంద్రాలైన ప్రభుత్వ పాఠశాల భవనాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. వర్షాలతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో ఇంకా మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వార్తలు వెలువడుతున్నాయి. ఒకవైపు భారీ వర్షాలతో, వేరొక వైపు వరద భయంతో విలీన మండలాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పవచ్చు.

# బాబు స్లీపర్ సెల్స్‌కు స్క్రిప్ట్ పంపి డైరెక్షన్ చేసినా ఎవరూ పట్టించుకోరు

## ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 19,ప్రభాతవార్త

అన్ని రాజకీయ పార్టీల్లో బాబుగారి స్లీపర్‌సెల్స్ ఉంటాయి. తనకు అవసరమైనప్పుడు వారికి స్క్రిప్ట్ పంపించి డైరెక్షన్ ఇస్తాడు చంద్రబాబు. ఖాళీ దొరికినప్పుడల్లా కలుగుల్లోంచి బయటకు వచ్చే స్లీపర్ సెల్స్, మోల్స్ ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం శూన్యం. ధూళితో కూడిన సుడిగాలి వచ్చిపోయినట్టుంది. తప్పు...వారిని ఎవరు పట్టించుకోరని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పొత్తులు, సీట్ల పంపకాల మాట అటుంచితే..అసలు సిఎం అభ్యర్థి ఎవరో తేల్చుకోలేని దుస్థితి ఎపిలో టిడిపి ఇతర విపక్షాలది. సిఎం అభ్యర్థినే తేల్చుకోలేనోళ్ళ రాష్ట్ర భవిష్యత్‌కు ఏం భరోసా ఇస్తారని రాజ్యసభ సభ్యుడు విమర్శించారు. సిఎం మిగతా 11లో

# స్థానికులు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీటీసీ అనురాధ



6లో




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

26

గురువారం, 20 జూలై 2023

7


# విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలి







-వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

-పోలవరం ప్రాజెక్టు బకాయిలన్నీ చెల్లించాలి

-ఎస్సీ, ఎస్టీ తరహాలో బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

-రైల్వేజోన్ ఏర్పాటుపై మాట నిలబెట్టుకోవాలి

: ఢిల్లీ అఖిలపక్ష సమావేశంలో రాష్ట్ర సమస్యల్ని లేవనెత్తిన ఎంపి విజయసాయిరెడ్డి

11లో

# గాజువాక నియోజకవర్గం జగనన్న సురక్ష కార్యక్రమం

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి





విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం 86వ వార్డులో జీవీఎంసీ ఆధ్వర్యంలో అన్ని సచివాలయాలకు సంబంధించి జగనన్న సురక్ష క్యాంపును రాజీవ్‌నగర్ పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు అవసరమైన పత్రాలను అందించడమే జగనన్న సురక్ష క్యాంపు లక్ష్యమని అన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటికే సేవలు అందుతున్నాయని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థతో ప్రతి గడపకు చేరవేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. జగనన్న సురక్ష క్యాంపులో 11 రాకల సేవలకు సందించిన పత్రాలను ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 6 జోనల్ కమిషనర్ పొందూరి సింహాచలం, దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వార్డు అధ్యక్షులు మిగతా 11లో

# రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు లోబడే అప్పు చేస్తోంది

- తెచ్చిన ప్రతి రూపాయి సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాం - గత ప్రభుత్వంలో మాదిరి దుబారా చేయడం లేదు - చిన్నమ్మ ఈ విషయం తెలుసుకుంటే మంచిది - పురందేశ్వరి వ్యాఖ్యలపై మంత్రి అమర్నాథ్ స్పందన



విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు లోబడే అప్పు చేస్తోందని తెచ్చిన ప్రతి రూపాయి ప్రజా సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మిగతా 11లో

# దాచుకోవడం-దోచుకోవడం తప్ప జగన్‌కు ఏంతెలుసు?

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



జగదాంబ, జూలై 19,ప్రభాతవార్త

దాచుకోవడం, దోచుకోవడం తప్పా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఏంతెలుసని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో పనికిమాలిన సిఎంగా ఉన్నారని, ఆయనకు పరిపాలన అంటే ఏంతెలుసని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని విమర్శించారు. ఆయన బహిరంగ సభలో రాజమహేంద్రవరం అనడానికి అష్టకష్టాలు పడ్డాడని కనీసం రాజమహేంద్రవరం అనడం రాలేదన్నారు. మన ఖర్మకాలి ఇటువంటి వాడు మనకు సిఎం అవ్వడం దురదృష్టకరమన్నారు. ఎందరో మహానుభావులు పరిపాలన చేసిన ఈ ఆంధ్రప్రదేశ్‌కు ఈ సన్యాసి సిఎం అవ్వడం సిగ్గుచేటన్నారు.

# అల్లూరి వరదలు పట్ల అప్రమత్తంగా ఉన్నాం

- 15 రోజులు కిందటే అధికారులతో చర్చించాం - అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం : అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉధృతంగా కురుస్తున్న వర్షాలకు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది జూలై 9వ తేదీన శబరి నది ఉప్పొంగి చింతూరు ప్రాంతం అంతా జలమయమై అనేక గ్రామాలు నీట మునిగాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి అక్కడ ప్రజలకు పునరావాసం కల్పించిందని తెలియజేశారు. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ముందుగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను అల్లూరి జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించానని అమర్నాథ్ జెప్పారు. అల్లూరి జిల్లాకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా రంగం సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. వరద ఉధృత పెరిగినా అల్లూరి జిల్లా ప్రాంతం ప్రజలు ఇబ్బందిపడకుండా అన్ని జాగ్రత్త తీసికుంటున్నామని చెప్పారు. వైద్య సిబ్బందిని రెవిన్యూ సిబ్బంది అప్రమత్తం చేశామని ఆయన తెలియజేశారు గత ఏడాది వరద ఉగ్రరూపం దాల్చినా ఏ ఒక్కరు చనిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ఆ తర్వాత వరదల్లో నష్టపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం కుడా అందించింది. అన్న విషయాన్ని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో వైసీపీదే విజయం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



11లో



# విశాఖలో భార్యాభర్తల ఆత్మహత్య

- నిరుద్యోగుల నుంచి ఒత్తిడే కారణం..! - వివిధ సంస్థల్లో ఉద్యోగాల పేరిట డబ్బులు కలెక్ట్ చేసిన మృతులు - బాధితులకు చెల్లింపులు చేస్తామని రణస్థలం పోలీసుల ఎదుట బైండోవర్ - నిధులు సమకూరకపోవడంతో ఉసురు తీసుకున్న భార్యాభర్తలు



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖలో మరో విషాదం నెలకొంది. పిఎంపాలెం పిఎస్ పరిధిలో భార్యాభర్తలు ఉసురు తీసుకొన్నారు. మృతులు వివిధ సంస్థల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి డబ్బులు కలెక్ట్ చేశారు. దీంతో నిరుద్యోగుల నుంచి డబ్బులు చెల్లించమని ఒత్తిడి వచ్చింది. భార్యాభర్తలకు నిధులు సమకూరకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాద ఘటన విశాఖలోని మధురవాడ, కొమ్మాదిలో జరిగింది. ఎంవీకే ప్రసాద్ (54), రాజరాజేశ్వరి (50) భార్యాభర్తలు. స్మార్ట్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కవిటి కేంద్రంగా ఉన్న సంస్థలో ప్రతినిధులుగా పనిచేస్తున్నారు. వివిధ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ముందుగా శిక్షణ, ఆపై నియామకాలు ఉంటాయని ప్రచారం చేశారు. స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ విశాఖ ప్రాంతానికి ప్రతినిధులుగా ఉన్న ఎంవీకే ప్రసాద్, రాజరాజేశ్వరి దంపతులను నమ్మి పలువురు నిరుద్యోగులు ఒక్కొక్కరు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు ఆ మిగతా 11లో

# వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది

## తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ



విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది అని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇచ్చార్జి గండి బాబ్జి అన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ గండి సారథ్యంలో బుధవారం పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి దగ్గర నుంచి మహిళల ఆత్మ గౌరవ ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది వెంటనే సీఎం జగన్మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మకి చెప్పుల దండ వేసి దగ్ధం చేయడానికి మహిళలు ప్రయత్నించగా పోలీసులు దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకోగానే మహిళలు సీఎం డౌన్ డౌన్ మహిళలకు రక్షణ కల్పించాలి సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలు చేస్తూ బైఠాయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలి మహిళలకు రోణ కల్పించాలని అని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా మిగతా 11లో

# దొంగలకు తాట తీశారు

- లారీలు ఆపి దోపిడీ చేసే ముఠా అరెస్ట్ - షాపులను కొల్లగొట్టిన నేరస్తులకు అరదండాలు - తనికీల్లో పట్టుపడిన ఆటో చోరులు
- 16 దొంగతనాల కేసుల్లో ముద్దాయిని ప్రశ్నించి చోరీ సొత్తు స్వాధీనం
- ప్రతిభ కనపర్చిన సిబ్బందిని ప్రశంసించిన సీపీ త్రివిక్రమ వర్మ



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గాజువాక, ఎయిర్పోర్ట్, ఫోర్త్‌టౌన్, పెందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడిన ముఠాలను సంబంధిత క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీటికి సంబంధించిన వివరాలను బుధవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి నాగన్న తెలియజేశారు.

### ఆటో దొంగలు అరెస్ట్...

ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటోను దొంగలించిన ముగ్గురిని నాల్గవ పట్టణ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 11న తాటిచెట్లపాలెం, చిట్టిబాబు కాలనీకి చెందిన కొప్పిశెట్టి రమణ (23) ఇంటి ముందు ఆటోను పార్క్ చేశాడు. మరుసటి రోజు ఉదయం చూసేసరికి ఆటో కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆటో కనిపించలేదు. దీంతో బాధితుడు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈస్ట్ క్రైమ్స్ సిఐ ఎర్రం నాయుడు సిబ్బందితో టీమ్‌లుగా ఏర్పాటు చేశారు. రంగంలోకి దిగిన బృందాలు వాహనాల తనికీ చేస్తుండగా ఆటో దొంగ ఆళ్ళ రాజేష్ ఈ నెల 17న దొండపర్తి ఏరియాలో అరెస్ట్ చేశారు. నిందితుడు ఇచ్చిన నేర వాంగ్మూలం ప్రకారం ఈ కేసులో ఆటోతో పాటు, మిగిలిన 4 పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 7 ఆటోలు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేధించడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ ఆఫీసర్స్, సిబ్బందిని, సిటీ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ అభినందించారు.

### షట్టర్ తాళాలు బద్దలుగొట్టి నగదు దొంగిలించిన నేరస్తుల అరెస్ట్ :

షట్టర్ తాళాలు బద్దలు గొట్టి నగదు దొంగిలించిన నేరస్తులను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 16న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వెంకట్రామ మెడికల్ స్టోర్ షట్టర్ తాళాలు బద్దలు గొట్టి, లోపలికి ప్రవేశించి, క్యాష్ కౌంటర్ నుంచి రూ. 6,000లు దోచుకుపోయారు. అలాగే మరో మెడికల్ షాప్, బేకరీ షాప్, ఫిష్ ఆక్వేరియం షాపులలో కూడా ఇదేవిధంగా దుండగులు నేరాలకు పాల్పడ్డారు. బాధితుల్లో ఒకరైన వెంకట్రావు గాజువాక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి మిగతా 11లో

## చట్టనిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

### పేట సిఐ అప్పలరాజు



పాయకరావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త

చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పాయకరావుపేట సిఐ అప్పలరాజుతెలియజేశారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాలమేరకు యాసిడ్‌దాడుల నియంత్రణలో భాగంగా బంగారం వర్తకులు, కళాశాలలకుసంబంధించిన ల్యాబొరేటరీ నిర్వాహకులు, రసాయనిక విక్రయదారులు, మెడికల్ షాపుయాజమాన్యులు పలువురు వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దిపాయిజన్‌యాక్టు 1919, ఎపి పాయిజన్ విక్రయాల రూల్సు 2016 మేరకు రసాయనిక విక్రయం వినియోగంలో దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే సంబంధితరికార్డులు మెడిసిన్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ సక్రమంగా ఉండాలని విక్రయదారులుతీసుకోరిన నమోదేలలో తెలియజేశారు. చట్టనిబంధనలను అతిక్రమించడం వల్ల తీసుకునే చర్యలను వివరించారు. పేట గ్రామవర్తకషాపుల్లో ప్రతియజమాని వారిషాపులముందు నాణ్యతతో కూడిన క్వాలిటీఉండే సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని తెలియజేశారు.

## బూత్‌లెవెల్ ఇన్‌చార్జులతో అనిత సమావేశం



పాయకరావుపేట, జూలై 19 ప్రభాతవార్త

ఈనెల 21వతేదీ నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్నారని అయితే వారితోపాటే బూత్‌లెవెల్ ఇన్‌చార్జులు వెళ్లి తొలగించిన లేదా చేర్చాల్సిన వారినిగుర్తించాలని టిడిపి తెలుగు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత తెలియజేశారు. బుధవారం పాయకరావుపేటలో బూత్‌ఇంచార్జులు క్లస్టర్‌లతో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన మహాశక్తిమేనిఫెస్టోను తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. ప్రభుత్వవైఫల్యాలను ప్రజలకు తెలియచేయాలన్నారు.గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలనుప్రజలకు తెలియచేయాలని అనిత తెలియచేసారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలపార్టీఅధ్యక్షులుపెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరీ, సూరాసుబ్రహ్మణ్యం,కంకిపాటివెంకటేశ్వరరావు, లెక్కలగోవిందు, జూలెడ్డిప్రసాద్, కాశీవిశ్వనాదం, గుల్లానాగరాజు, రమాకుమారి, వేములపూడిఅప్పారావు, కురందాసుశివ, వంకావెంకటరమణ, చిరుకూరిపేర్రాజు, చిక్కాలశ్రీను, కీర్తిసీతారామ్, దువ్విశ్రీను, మండలబూత్ ఇంచార్జులు, యూనిట్‌ఇంచార్జులు, క్లస్టర్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం

### ప్రభుత్వ నిర్బంధానికి నిదర్శనం



నక్కపల్లి, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వజూనియర్ కళాశాలల్లోఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులుభర్తీచేయాలని పాఠ్యపుస్తకాలు పంపిణీచేయాలనిమధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయాలని చేపట్టిన తాడేపల్లిగూడెం సిఎం క్యాంపుకార్యాలయం ముందుఎస్‌ఎఫ్‌ఐ నిరసనకార్యక్రమం చేస్తుండగా న్యాయకత్వాన్ని పోలీసులచే ప్రభుత్వం అక్రమఅరెస్టులు చేయించి మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు 50 మంది రాష్ట్రన్యాయకత్వాన్నితరలించారు. ఇందులో భాగంగా నక్కపల్లి కేంద్రంగా పోలీసులు అక్రమఅరెస్టులనుఖండిస్తూ నిర్బంధాన్ని ఖండిస్తూ నక్కపల్లి నేషనల్ హైవే పై వద్ద నిరసన తెలియచేసారు .ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లాసెక్రటరీ ఎం.రమణ మాట్లాడుతూ కళాశాలలుతెరిచి రెండునెలలు కావస్తున్నా ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దుర్మార్గమనిమధ్యాహ్న భోజనపథకం అలాగే లెక్చరర్‌పోస్టులు భర్తీచేయమని పై విధంగా స్పష్టంగా నిరసన తెలియచేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రనాయకత్వాన్ని అక్రమంగా అరెస్టులుచేసి మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం ప్రభుత్వనిర్బంధానికి నిదర్శనమనిఅరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదలచేయాలని తమడిమాండ్లను పరిష్కరించాలనినిరసనలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్నిఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోఎస్‌ఎఫ్‌ఐ జిల్లాఅధ్యక్షులు మామిడిరమణ, నాయకులు కౌశిక్, ప్రభాకర్, సింహాద్రి200మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐ అప్పన్నబాబును అభినందించిన పాయకరావుపేట భీమ్‌సేన టీమ్



పాయకరావుపేట, జూలై 19 ప్రభాతవార్త

ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్నబాబును విశాఖ, అనకాపల్లి ఉమ్మడిజిల్లాల భీమ్‌సేన ప్రధానకార్యదర్శి నెలవర్తి అర్జున్ ఆధ్వర్యంలో పాయకరావుపేట భీమ్‌సేన టీం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాకప్పి అభినందించారు. అప్పన్నబాబు అన్నివర్గాలకు సమానన్యాయంచేయాలని ఎవరికీ అన్యాయం జరగకుండా న్యాయబద్ధంగా వృత్తిధర్మాన్ని పాటించాలని ఆకాంక్షించారు. అభినందనలు చెప్పినవారిలో విశాఖ, అనకాపల్లి ఉమ్మడిజిల్లా భీమ్‌సేన ప్రధానకార్యదర్శి నెలవర్తి అర్జున్, పీటర్, గారావంటి, సువార్తరాజు, ప్రకాష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల కోసం ప్రశస్త యాప్



నక్కపల్లి, జూలై 19 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో ఏపిఎస్ఎస్ సహిత విద్యావిభాగం వారిఆదేశాల మేరకు మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ఎన్‌సిఈఆర్టీవారిచే రూపొందించిన దివ్యాంగ పిల్లలను గుర్తించేప్రశస్త అనే ట్రైనింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి సిడబ్ల్యుఎస్ఎన్ ఎన్రోల్మెంటును యుడైస్‌లో పూర్తిచేసేవిధంగా మండలంలోగల ప్రతి ఉన్నతపాఠశాలకు గొడిచెర్లప్రత్యేక ఉపాధ్యాయులు పేర్‌యాప్స్‌ను సర్వేచేస్తున్నారు. గొడిచెర్ల హెచ్‌ఎంరమణప్రతాప్‌రావు కూడా పాఠశాలలో ఉపాధ్యాయులు అందరిచేత ఈ ప్రశస్త యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం జరిగింది. అనకాపల్లి సహిత విద్యావిభాగ సమన్వయకర్త శకుంతలాదేవికూడా ప్రతిరోజు సర్వే రిపోర్టును తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే మండలంలోనిపదమూడుకుపైగా ఉపాధ్యాయులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం జరిగిందని 45మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు.

## 11 రకాల సేవలను ఉచితంగా అందించడమే జగన్నన సురక్ష : సర్పంచ్ కించు వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు పొందటానికి అవసరమైన 11 రకాలసేవల ధ్రువపత్రాలను ఉచితంగా అందించడమే జగన్నన సురక్ష కార్యక్రమ లక్ష్యమని అమీనాబాద్ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద యంపిడిఓ యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఒక ధ్రువీకరణ పత్రం అర్జీని ఆన్‌లైన్ చేసి పత్రాన్ని లబ్ధిదారునికి అందించడానికి ఏడు రోజులు వ్యవధి పడుతుందన్నారు. వైస్‌యంపిపి జర్తా రాజేశ్వరి మాట్లాడుతూ ఈపథకంద్వారా సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పద్ధతి లేకుండా లబ్ధిదారుని చెంతకే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వాల్మీకి కులధ్రువీకరణ పత్రాలు లేక విద్య, ఉద్యోగ, ఉపాధి సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని వాల్మీకి సంఘ నేతలు, పెద్దలు మండల డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, యంపిడిఓ యాదగిరేశ్వరరావులకు అర్జీని ఇచ్చారు. రికార్డులన్నీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని డిటి సత్యనారాయణ అన్నారు. 323 పత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపి జర్తా రాజేశ్వరి, ఉపసర్పంచ్ చేదూరి నాగు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ కించు రాజు, జర్తా జానిబాబు, అంకం రవికుమార్, చేదులూరి అర్జుబాబు, నాని, కొప్పు రామకృష్ణ, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, ఏపిఓ ఆదినారాయణ, జెడ్డంగి ఎస్‌ఐ కె.షరీఫ్, ఆడిషనల్ ఎస్‌ఐ యం.యస్.యస్.రాజు, పంచాయతీ కార్యదర్శి పావని, సచివాలయ ఉద్యోగులు కొచ్చా రాంబాబు, చెర్లా రమేష్‌బాబు, పి.శివకుమార్, గణపతి, సిహెచ్.వీరబాబు, సత్తిబాబుదొర, కె.అప్పన్నరెడ్డి, డి.మల్లేశ్వరి, కె.దుర్గాభవాని, అంగన్‌వాడీ వర్కర్లు, విఓఏలు, వలంటీర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

## వాల్మీకి కులధ్రువపత్రాలు ఇప్పించాలంటూ జగన్నన సురక్షలో అర్జీ



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన జగన్నన సురక్ష కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, యంపిడిఓ యాదగిరేశ్వరరావు వాల్మీకి కులధ్రువపత్రాలను ఇప్పించాలని కోరుతూ అమీనాబాద్ వాల్మీకి సంఘ నేతలు, పెద్దలు అర్జీని ఇచ్చారు. వాల్మీకి కులధ్రువపత్రాలు లేక విద్య, ఉద్యోగ, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ కోల్పోతున్నామని ఆదివాసీ వాల్మీకి సంఘ పెద్దలు కొప్పు రామకృష్ణ, గిడ్డల ఆనందరావు, కె.ఆర్.మోహన్, శాంతిరాజు, ముంగారి నానిలు అదికారులకు సమస్యను తెలిపి వివరించారు. విచారణ జరిపి తగు చర్యలను తీసుకుంటామని రాజవొమ్మంగి డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ అన్నారు.

## ఇంకా పథకాలు పొందలేని వారి కోసం జగన్నన సురక్ష : జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

అర్హత ఉండి ఇంకా పథకాలు పొందటానికి ధ్రువీకరణ పత్రాలు లేనివారి కోసమే ఈ జగన్నన సురక్ష కార్యక్రమమని రాజవొమ్మంగి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయం వద్ద తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అద్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ 13 వలంటీర్లు ఇంటింటా తిరిగి అనేక సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. 320 మంది ధ్రువీకరణ పత్రాలకు ఆన్‌లైన్ చేయగా, 191 పత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, జెడ్డంగి సర్పంచ్, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, ప్రత్యేకాధికారి యల్.దేవమణి, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఇన్‌చార్జి ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, ఏపిఓ సురేష్‌కుమార్, ఐసిడియస్ సూపర్‌వైజర్ సింగిరెడ్డి అమ్మాజీ, ఉపసర్పంచ్ సలాది సుబ్బారావు, వైసిపి నేతలు అంకం రవికుమార్, అనుపోజు రాజా, అడ్డాల రాంబాబు, తుమ్మల బాబీ, మోటుకూరి సత్తిబాబు, వార్డ్‌మెంబరు పొడుగు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌వల్లీ, విఆర్వో నాగేశ్వరరావు, ఎఎన్‌ఎమ్ కొప్పు శేషారత్నం, సచివాలయ ఉద్యోగులు దివ్యశ, కోటేశ్వరరావు, రాంప్రసాద్, సుబ్బరాజు, ప్రసన్న, వెంకటరమణ, వలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి ఆద్వర్యంలో ఎఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్యసేవలను అందించారు.

## జగన్నన సురక్షలో 4,985 ధ్రువపత్రాలు : ఎంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో ఈనెల ఒకటో తేదీ నుండి 19 తేదీ వరకూ జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వివిధ ధ్రువపత్రాలు కోసం 9,708 అర్జీలు రాగా, వాటిలో 4,985 అర్జీలు ఆమోదించి వాటిలో కొన్ని ధ్రువపత్రాలను పంపిణీ చేయగా మిగతా వాటిని వలంటీర్లతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు బుదవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్ 323, బడదనాంపల్లి 465, చెరుకుంపాలెం 191, చికిలింత 172, దూసరపాము 406, గడుఒకుర్తి 138, జెడ్డంగి 273, కింద్ర 749, లబ్బర్తి 186, లోదొడ్డి 353, రాజవొమ్మంగి..1 సచివాలయం 540, రాజవొమ్మంగి..2 సచివాలయం 289, శరభవరం..265, తంటికొండ..293, వాతంగి..111, వంచంగి..226 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందించడం జరుతుందన్నారు. లబ్బర్తి సచివాలయ పరిధిలో లబ్బర్తి, లాగరాయి పంచాయతీలు, కింద్ర సచివాలయంలో కింద్ర, కిర్రాబు పంచాయతీలు, శరభవరం సచివాలయంలో శరభవరం, కొండపల్లి పంచాయతీలు, వంచంగి సచివాలయంలో వంచంగి, మారేడుబాక పంచాయతీలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సినిమా హీరో 'పవన్'..నిజజీవిత హీరో 'జగన్'

### సినిమావేరు,ఇది నిజజీవితం 'సారూ'-పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, జూలై19, ప్రభాతవార్త

సినిమావేరని, నిజజీవితం వేరని, జనసేనఅధినేత పవన్‌కళ్యాణ్ సినిమాహీరో అయి, వైసిపిఅధినేత జగన్ నిజజీవితంలో హీరో అంటూ పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. బుధవారం మండలంలోని కొమ్మిక సచివాలయం పరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జనరేట్ చేసుకున్నవారికి ఈ కార్యక్రమంలో వివిధ రకాల ధృవపత్రాలు అందించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-పవన్‌కళ్యాణ్‌ను అభిమానించేవారు ఉండొచ్చు, ఎన్నోటేకులు తీసుకుంటేనే సినిమాలో ఫైటింగులు, డ్యాన్సింగులు వస్తాయని, నిజజీవితంలో టేకింగులు తీసుకునే ఫైటింగులు ఉండవని, ప్రజలకోసం, ప్రజల తరపున ఫైటింగ్(పోరాటం) చేయడమేనని, అది వైసిపిఅధినేత జగన్‌కే సాధ్యమన్నారు. వైసిపి అధినేత జగన్ ప్రజాసంకల్పయాత్ర పేరుతో 3468కి.మీ.లు నడిచి, ప్రజాసమస్యలు తెలుసుకుని నేడు పథకాలరూపంలో వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు నిరుద్యోగులకు రూ.2వేలు నిరుద్యోగభృతి కల్పిస్తానని చెప్పి, అధికారంలోనికి వచ్చాక ఎంతమందికి భృతి ఇచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలని? ఆమె డిమాండ్ చేసారు. రూ.5వేలు ఇచ్చి వాలంటీర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. కొద్దిమందికి మాత్రమే రూ.2వేలు చొప్పున నిరుద్యోగభృతి ఇచ్చిన చంద్రబాబు, 5వేలు చొప్పున తీసుకుంటున్న వాలంటీర్లను ఉద్దేశించి తక్కువచేసి మాట్లాడటం తగదన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శంగా సేవలందిస్తున్న వాలంటీర్లను ఉద్దేశించి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు,పవన్ ఎలాగైనా అధికారంలోనికి రావాలనే ఉద్దేశ్యంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారుతప్పా, వీరిలో ఏఒక్కరికి ప్రజలపక్షాన నిలబడే ఉద్దేశ్యంలేదన్నారు. అర్హతున్న ప్రతిఒక్కరికీ సురక్షలో సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటికి 2460టోకెన్లు జనరేట్‌చేయగా, వారిలో 1690మందికి సర్టిఫికెట్లు అందించడం జరిగిందన్నారు. వాలంటీర్‌వ్యవస్థ వలన మంచి జరుగుతుందో?చెడు జరుగుతుందో? ప్రజలే నిర్ణయించాలన్నారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ సెగ్గెసూరిబాబు, ఎంపిటిసి కమటం అర్జమ్మ, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జల్లిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి,నేతలు ధోనిబాబ్జీ, మండలకన్వీనర్ బండిసుధాకర్, గాడిసత్యనారాయణ, సడ్డాసావిత్రి, ముసిలినాయుడు, అప్పనగజ్జయదొర,అచ్యుత్,కాళ్లవనంబాబు, పాటిచంద్రశేఖర్,పోతురాజు, రమణ పాల్గొన్నారు.

## 21న యు.చీడిపాలెంలో 'జగనన్న సురక్ష'

కొయ్యూరు, జూలై19, ప్రభాతవార్త

ఈనెల21న మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గ్రామసచివాలయం పరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ దడాలరమేష్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీపరిధిలోని సుమారు 24గ్రామాల్లో ప్రజలనుండి వాలంటీర్లు సుమారు 2వేలకుపైగా ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. వర్షాలనుసైతం, పొంగిప్రవహిస్తున్న కాలువలను సైతం లెక్కచేయకుండా రాత్రనక,పగలనక తిరిగి ధరఖాస్తులను సేకరించిన వాలంటీర్లకు, అలాగే డిఓ, వెల్ఫేర్‌అసిస్టెంటు, కార్యదర్శి, విఆర్వో, ఇతరసిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ఈ సురక్ష కార్యక్రమాన్ని 24గ్రామాల ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ రమేష్ కోరారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ఎంపి మాధవి



కొయ్యూరు, జూలై 19, ప్రభాతవార్త

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి బుధవారం బయలుదేరివెళ్లారని ఎంపికార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఇందులోభాగంగా బుధవారం విశాఖపట్నం ఎయిర్‌పోర్టునుండి హస్తినాపురానికి పయనమైవెళ్లారని, ఈ సమావేశకాలంలో ఎంపిమాధవి అరకునియోజకవర్గప్రజలకు అందుబాటులో ఉండబోరని, ఇది పార్టీనేతలు, ప్రజలు గమనించాలని ఈ ప్రకటనలో కోరారు.

## వరద సహాయక చర్యలు తక్షణం చేపట్టాలి-బిజేపి



చింతూరు జూలై19 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదుల్లో వరద ఉదృతి పెరుగుతుండటంతో ముంపు మండలాల్లో వరదసహాయక చర్యలు తక్షణం చేపట్టాలని బిజేపి నాయకులు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు.గత ఏడాది వరదల్లో ప్రజలు సర్వం కోల్పోయారని ,ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రతి కుటుంబానికి ఒక టార్పాలిన్,కోవ్వోత్తులు,కిరసనాయిల్,మంచినూనె ప్యాకెట్లు,50కేజీల బియ్యం ముందస్తుగా ఇవ్వాలని,గత ఏడాది రూ॥2వేలు ఇచ్చినట్టు కాకుండా ఈ ఏడాది రూ॥20వేలు ఇవ్వాలని,అందరికి అందేలా చూడాలని,నాలుగు మండలాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను,వైద్య బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య,మండల అధ్యక్షులు డివియన్ రమణారెడ్డి ,పార్టీ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి అభినందనలు తెలిపిన తోట నగేష్



పాయకరావుపేట, జూలై 19 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన దగ్గుపాటి పురందేశ్వరికి బిజెపి రాష్ట్రనాయకులు తోటనగేష్ కలిసి అభినందనలు తెలియజేశారు. బిజెపి అధిష్టానం ఇటీవల పురందేశ్వరిని రాష్ట్రఅధ్యక్షురాలుగా నియమించిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో తోటనగేష్ విజయవాడ వెళ్ళి బిజెపి రాష్ట్రకార్యాలయంలో పురందేశ్వరిని కలిసి పూలబొకే ఇచ్చి అభినందనలు తెలియచేసారు. కిసాన్‌మోర్చా జోనల్‌ఇంచార్జ పాకలపాటిరవిరాజు, నక్కపల్లి బిజెపి మండలపార్టీఅధ్యక్షులు కోసూరి శ్రీనివాస్ పురందేశ్వరికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనితకు మద్దతుగా మహిళల ర్యాలీ



పాయకరావుపేట, జూలై 19 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనితపై ఇటీవల కొంతమంది సోషల్‌మీడియాలోవేదిక చేస్తున్న వాఖ్యలకు నిరసనగా నియోజకవర్గమహిళా అధ్యక్షురాలు రమాకుమారిఆధ్వర్యంలో బుధవారం మహిళల ఆత్మగౌరవర్యాలీ నిర్వహించారు. స్థానిక సూర్యమహల్ సెంటర్‌నుండి గౌతమ్‌జంక్షన్ వరకూ ర్యాలీ చేపట్టారు. ఈసంధర్భంగా మహిళాఅధ్యక్షురాలు రమాకుమారి మాట్లాడుతూ మహిళలపై వైసిపి ప్రభుత్వం చేస్తున్నఅరాచకాలపై రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత పోరాడుతుంటే ఆమె వ్యక్తిత్వాన్నికించపరచేవిధంగా కొంతమంది సోషల్‌మీడియాలో వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగానే అనితపైఇలాంటి వాఖ్యలుచేయిస్తున్నట్లు ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాత మహిళలు ఎక్కువశాతం మాయమవుతున్నారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేకు ండా పోయిందన్నారు. ప్రశ్నించే మహిళలను గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఎస్‌రాయవరం మండలమహిళాఅధ్యక్షురాలు నాగలక్ష్మి, పిర్లకళ్యాణి, బోడపాటిసుశీల,జడతలమరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి

### పొంగి పొర్లుతున్న వాగులు వంకలు



చింతూరు జూలై19 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం-ఉపరితల ఆవార్తనం ప్రభావంతో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,తెలంగాణా, ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సా ,ఎపిలకు భారీ వర్షసూచన ఉన్నట్టు వాతవరణ శాఖ ప్రకటించింది.ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్,ఢీల్లీ,గుజరాత్ వంటి రాష్ట్రాలను వరదలు ముంచెత్తటం,ఎలినియో ప్రభావం కారణంగా అతివృష్టి,అనావృష్టి సంభవించే అవకాశాలు ఉండటంతో పాటు తుఫానుల ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి.భారీ వర్షాల కారణంగా వరద సంభవించవచ్చు అనే సంకేతాన్ని ఇప్పటికే ఐయండి జారిచేసింది. దాంతో గోదావరి ,శబరి ఉపనదుల్లోకి వాగులు ఉప్పొంగటంతో వరద ఉదృతి కొనసాగుతుంది.దాంతో పాటు రాబోయో ఐదారు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు సైతం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఒకవేళ అనుకోని విధంగా గోదావరి-శబరి నదులకు వరదలు సంభవిస్తె లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం ,ముందస్తు హెచ్చరికలు జారిచేయటం,ఫ్లడ్ షల్టర్లను గుర్తించి వరద భాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవటంలో అధికారులు తలమునకలై ఉన్నారు.గత ఏడాది గోదావరి,శబరి నదులకు సంభవించిన భారీ వరదల కారణంగా వేలాదిమంది నిరాశ్రయులు కావటంతో పాటు సర్వం కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ నానా అవస్థలు పడి ప్రాణాలు కాపాడుకున్న పరిస్థితి మరిచిపోక ముందె మరోసారి వరదలు ముంచెత్తుతాయన్న భయం మాత్రం లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటాడుతుంది.



మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా గోదావరినదిపై ఎగువ భాగంలో ఉన్న బాబ్లీ,జక్వాడి,విష్ణుపురి,గంగాపూర్ వంటి ద్యాంల నుండి వరద నీటిని దిగువకు వదుతులుతున్నారు.దాంతో తెలంగాణాలోని కాళేశ్వరం వద్ద గోదావరి నది పరవళ్ళు త్రోక్కుతుంది.ఇప్పటికే, శ్రీరాంసాగర్ ,లక్ష్మిబ్యారేజ్‌ల నుండి సుమారు 3.84,450 క్యూసెక్కల వరద నీరు గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.తెలంగాణాలో భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి ఉపనదులుగా ఉన్న పలు చిన్న చిన్న నదులు,వాగుల్లో సైతం ప్రవాహం పెరగటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం బుధవారం రాత్రికి 35అడుగులు దాటే అవకాశం ఉన్నట్టు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.ఛత్తీస్‌ఘడ్‌లో కుంభ వృష్టి కురుస్తుండటంతో తాలిపేరు గెట్లు ఎత్తి వరద నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.ఇక ఒరిస్సాలో సైతం వర్షాలు దంచికొడుతుండటంతో పాటు తూర్పుకనుమల్లోని సింకరన్ పర్వతాల్లో భారీ వర్షాల కారణంగా శబరి నదికి ఉపనది అయిన కోలాబ్ నదిలో సైతం వరద ఉదృతిపెరగటం,ఒరిస్సాలోని నవరంగ్‌పూర్ జిల్లాలో ఇంద్రావతి నదిపై నిర్మించిన ఖాతీగూడా డ్యాంలోకి సైతం భారీ వర్షాల కారణంగా వరద నీరు వచ్చిచేరుతుంది.దాంతో చింతూరు వద్ద శబరి నది 25 అడుగులకు చేరుకుంది.అయితె సీలేరు నది ఎగువ ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నా బలిమేల,సీలేరు,డొంకరాయి వంటి డ్యాముల్లో పెద్దగా నీటి నిలువలు లేకపోవటంతో శబరి పరివాహక ప్రాంతాలకు పెద్దగా ముంపులేనట్టె.అయినా ఉపరితల ఆవర్తనం ,భారీ వర్షాల కారణంగా శబరినదిలోకి వరద నీటి ఉదృతి పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.గత ఏడాది జూలై 16న భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం అత్యధికంగా 71.3అడుగులు ఉంది.ప్రసుత్తం భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 32.8 ఉండగా ,తెల్లవారే సరికి 35 అడుగులు దాటవచ్చని సిడబ్ల్యుసి అధికారులు అంచనావేస్తున్నారు.భద్రాచలం వద్ద 43అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక,48అడుగులకు రెండవ ప్రమాద హెచ్చరిక,53 అడుగుల వద్ద మూడ ప్రమాద హెచ్చరిక జారి చేస్తారో.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 27అడుగులు దాటితె చింతూరు ,వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి చికిటివాగు వద్ద రహదారి నీటమునుగుతుంది.29అడుగులు దాటితె చింతూరు నుండి ఒరిస్సా రాష్ట్రాన్ని కలిపే రహదారి కుయుగూరు వాగుపై ఉన్న వంతెన నీటమునిగి రకపోకలు నిలిచిపోతాయి.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 36 అడుగులు దాటితె భద్రాచలం-చింతూరు మద్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వరదలు సంభవిస్తె ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు.గోదావరి-శబరి నదుల్లో నీటిమట్టం పెరగటం,ఏడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా వర్షం కురుస్తుండటం,ఇప్పటికే వాగులు ,వంకలు అన్ని పొంగిపొర్లుతుండటంతో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె ముందస్తు చర్యల్లో భాగంగా వి.ఆర్.పురం ,కూనవరం తాశీల్దార్‌లను అప్రమత్తం చేయటంతో పాటు లాంచీలు సిద్దం చేసుకోవటం,ఫ్లడ్ రిలీఫ్ క్యాంపుల్లో పరిస్దితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవటం భాగంగా సోములగూడెం ఫ్లడ్ షెల్టర్‌ను సందర్శించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

## పాడేరు ప్రధాన రహదారిపై నేలకొరిగిన విద్యుత్ స్తంభం

### విద్యుత్ సిబ్బంది శ్రమ అభినందనీయం



పాడేరు, జూలై 19,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఎడతురుపు లేకుండా కురుస్తున్న వర్షానికి పాడేరు పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన రహదారి సమీపంలో 33 కెవి లైన్ విద్యుత్ సిమెంట్ స్తంభం నెలకొరగడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఈ సమాచారం తెలుసుకున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది హుటాహుటిన చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అంతేకుండా ఈ ప్రధాన రహదారిలో ఎటువంటి వాహనాలకు అనుమతులు ఇవ్వకుండా విద్యుత్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు.నేలకొరగడానికి సిద్ధంగా ఉన్న సిమెంట్ స్తంభాన్ని జెసిబితో క్రింద పడకుండా దాపు పెట్టి నేలలో సిమెంట్ కాంక్రీట్‌తో ఉన్న ప్రదేశం వరకూ స్తంభం విరిగిపోయినా దానిని విద్యుత్ సిబ్బంది గుర్తించారు.ముందుగా స్తంభానికి ఉన్న 33 కెవి లైన్ వైర్లను సిబ్బంది తొలగించి అనంతరం ఒరిగిపోయి ఉన్న సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని జెసిబి సహకారంతో నెమ్మదిగా తొలగించారు.అనంతరం ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం కాంక్రీట్ ప్రదేశంలో విరిగిపోయినా దానిని తొలగించి ప్రత్యేకంగా వేరు చోటున స్తంభం ఏర్పాటు చేయడానికి గొయ్యి తీసి సిమెంట్ స్తంభాన్ని జెసిబి సహకారంతో యధావిధిగా నిల్చోబెట్టారు.దీంతో ఈ స్తంభం గుండా వెళ్లే 33 కెవి విద్యుత్ వైర్లను సిబ్బంది యుద్ధ ప్రాతిపధికన ఏర్పాటు చేసి మధ్యాహ్నం 2గంటల లోపే విద్యుత్ ను వినియోగదారులకు సరఫరా చేశారు. విద్యుత్ స్తంభం నేలకొరగటంతో సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరా పాడేరు పట్టణంలోనే కాకుండా నక్కలపుట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని అనుకున్న వినియోగదారులకు విద్యుత్ స్తంభం పనులను యుద్ధ ప్రాతిపధికన చేసి ము ందుగానే విద్యుత్‌ను సరఫరా చేసినందుకు పట్టణ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందిని అభినందిస్తున్నారు.పాడేరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలకు ఆను కుని ఉన్న డ్రైనేజీలను తొలగించడంతో ఈ స్తంభం విరిగిపోయి ఒరిగిపోయిందని సిబ్బంది పేర్కొన్నారు.రోడ్డు విస్తరణలో ఈ విద్యుత్ సిమెంట్ స్తంభంపై పడటంతో స్తంభం విరిగిపోయిందని సిబ్బంది తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపధికన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ సిబ్బంది శ్రమించారు. 33కెవి విద్యుత్ సిమెంట్ స్తంభం పునరుద్ధరణలో విద్యుత్ శాఖ పాడేరు లైన్ ఇన్‌స్పెక్టర్ త్రిమూర్తులు, లైన్‌మేన్లు శ్రీనివాస్,కొండలరావు,సింహాచలం,జోగిరాజు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలల్లో డ్రాఅవుట్ లేకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్‌భాషా



పాడేరు, జూలై 19,ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యార్థులు డ్రాఅవుట్ లేకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని అల్లూరిసీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్‌భాషా సూచించారు.బుధవారం స్థానిక శ్రీ కృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో మండలంలో ఉన్న అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులతో డిఇఒ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్ భాషా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యుర్థుల డ్రాఅవుట్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని డిఇఒ సలీమ్ భాషా సూచించారు. ఈ సమావేశంలో పాడేరు మండల విద్యాశాఖ అధికారులు ఎస్.రామచంద్రరావు,సిహెచ్ సరస్వతీదేవితో పాటు మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమాను పరామర్శించిన గుడివాడ అమర్‌నాథ్

గాజువాక, జులై19, ప్రభాతవార్త.



ఉమా పార్లర్ అధినేత ఉమాను రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తమ తండ్రి గురునాథ్‌రావుతో సత్సంభందాలు ఉండేవని అప్పటి సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా మొదటి సారిగా గురునాథ్‌రావు నగరానికి వస్తే భారీగా కారు ర్యాలీలు ఉమా పెట్టేవాడని అప్పటి నుండి గుడివాడ కుటుంభమంటే ఉమాకు అత్యంత అభిమాన్మని అందువలనే అభిమానంతోనే ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాదు, గుడివాడ లతీష్, సీఐ లంక భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో విద్యుత్ అంతరాయాలు

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరా లో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఈనెల 21న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ పి అండ్ టి కాలనీ 11కేవీ ఎన్ ఇ లేఔట్ , 11కేవీ బి ఎస్ లేఔట్, 11కేవీ ఏపీ ఎస్ ఈ బి మరియు 11కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్లు విద్యుత్ మరమ్మత్తులు చేయు నిమిత్తం ఈక్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. పి అండ టి కాలనీ ఏరియా, తహసీల్దార్ ఆఫీస్ ఏరియా, ఎన్ఆర్ ఐ హాస్పిటల్ వెనుక వైపు వున్న ఏరియా బి ఎస్ లేఔట్ విజయరెసిడెన్సీ ఏరియా, టిపిటి కాలనీ ఏరియా లో ఈఈ జోన్-1 జి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## దరఖాస్తుదారులకు సత్వర సేవలు అందించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశ్యం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

అగనంపూడి, జూలై 19, ప్రభాతవార్త



65వ వార్డు అగనంపూడి పరిధి దిబ్బపాలెం కొండయ్య వలస బీసీ కాలనీ పినమడక పెదమడక సచివాలయాల పరిధిలో బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ కార ్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని తెలిపారు. దరఖాస్తుదారులకు సత్వర సేవలందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. కొన్ని సేవలకు సంబంధించిన సర్టిఫికేట్లను వలంటీర్లే దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేశారు అన్నారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందివ్వాలన్నా లక్ష్యంతో వాలంటీరు సచివాలయం వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఏ పథకం అమలు చేసిన చిత్తశుద్ధితో అమలుపరచడమే కాకుండా ప్రజలకు చేరువ చేసేందుకు పాటుపడుతున్న గొప్ప మనసున్న ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. అలాంటి నాయకుడిని మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మన అందరి మద్దతు అందజేయాలన్నారు. సమాజ సేవకు అంకితమైన వాలంటీర్లను సంఘవిద్రోహసక్తులుగా ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. సమాజం పట్ల మహిళల పట్ల ఏ మాత్రం గౌరవభావం లేని ఇలాంటి వ్యక్తులను కటినంగా శిక్షించే విధంగా ప్రజాస్వామ్య వాదులందరూ డిమాండ్ చేయాలన్నారు. రాజకీయాల పట్ల అవగాహన లేని మూర్ఖులే అధికారంలో ఉన్న పేర్కొన్నారు. అనంతరం దరఖాస్తుదారులకు కుల ఆదాయ జనన మరణ మొదలు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇల్లపు వరలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక మున్సిపల్ కమిషనర్ పొందూరు సింహాచలం మండల సచివాలయం కన్వీనర్ సుబ్బరాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాదు రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ 79వ వార్డు ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మీ నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, నాయకులు గెద్దాడ సత్యవతి, దానబాల చిన్న అప్పలనాయుడు, రోతు అప్పలరాజు, పెదిరెడ్ల హరీష్, కరణం సంతోష్ కుమార్ ఎల్వీ రమణ మామిడి శ్రీను, కొలిపాక అప్పారావు, ఐఆర్సి హెచ్ అప్పారావు ఇల్లపు వాసు గెద్దాడ అప్పలరావు, దాసరి సత్యవేణి తోటాడ చంద్రమౌళి వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ పోటీలో లేమర్తి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

అగనంపూడి, జూలై 19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ పోటీలో లేమర్తి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభని కనబరిచారు కరాటే ఛాంపియన్ పోటీలో అండర్ 14 కేటగిరిలో విద్యార్థులు ఎమ్ కావ్య టి మేఘన గోల్ ్డ సిల్వర్ మెడల్ సాధించారు అలాగే అండర్ 11 కేటగిరిలో గోల్ ్డ బంగారం మెడల్ సాధించారు. విశేష ప్రతిభ కనబరిచి లేమర్తి హైస్కూల్‌కి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అలాగే విద్యార్థులు వెన్నంటే ఉండి అన్ని విధాలుగా శిక్షణ ఇచ్చి కష్టపడి పనిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అమ్మాజీ ని లేమర్తి హైస్కూల్ హెచ్ ఎమ్ అమ్మాజి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. వ్యాయమ ఉపాధ్యాయులు అంకితం భావంతో గతంలో కూడా అనేక పతకాలు సాధించారు. విద్యార్థులను వ్యాయమ ఉపాధ్యాయురాలు అమ్మాజీని తల్లిదండ్రులు అభినందనలతో తెలియజేసి ప్రశంసలు కురిపించారు.

## రాష్ట్ర ప్రయోజనాలు సాధించడంలో వైసీపీ పార్లమెంట్ సభ్యులు విఫలం

### బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర సమస్యల మీద పార్లమెంట్లో గళం ఎత్తవలసిన పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు కేసుల జగన్‌రెడ్డి అవినీతి అక్రమాలు సిబిఐ ఈడి కేసులు నుండి కాపాడటానికి కోసమే పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీష్ వైసీపీ పార్లమెంట్ సభ్యులపై విరుచుకుపడ్డారు. వైసీపీ పార్టీ తరుపున రాజ్యసభ నుంచి 31 మంది పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు కలిపి ఉన్నారని వీరంతా కలిసి ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్రానికి ఏమి సాధించారో రాష్ట్ర ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చట్టాల పరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లో అయినా వైసీపీ పార్లమెంట్ సభ్యులు పై మండిపడ్డారు. ప్రత్యేక హోదా తెస్తామని విశాఖ రైల్వే జోన్ తెస్తామని పోలవరం పూర్తి చేస్తామని ఎన్నికలకు ముందు ఓట్లు వేయించుకొని ప్రజలను నిలువెల్లా ముంచి నెట్టేట ముంచారని ఈ నాలుగు సంవత్సరాలలో కేంద్రం నుంచి ఒక్క ప్రాజెక్టు గాని సంస్థ గాని తీసుకురాలేని అద్దమైనారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన నిధులు కూడా అడగలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని దీనికి కారణం జగన్‌రెడ్డి అవినీతి అక్రమ కేసులు ప్రధాన కారణమని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు దెబ్బతీశారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రాజెక్టులపై ఏమాత్రం కూడా మాట్లాడకుండా జగన్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడానికి ఒకవేళ ఏర్పాటు చేసినా కూడా స్వప్రయోజనాలు కోసమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడూ ప్రయత్నం చేయలేదని ముఖ్యమంత్రి ఢిల్లీకి 20సార్లు పైగా ప్రధానమంత్రికి నిర్మల సీతారామన్ వినతులను వస్తూ నమస్కరించడం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం గాని చర్చించిన అంశాలు మీడియా కూడా ప్రస్తావించడానికి అనువర్తి ముఖ్యమంత్రి మిగిలిపోతారని వ్యాఖ్య నించారు. జగన్ అప్పుల కోసం ఢిల్లీ యాత్ర చేయడం తప్ప హక్కులు సాధించడంలో ఏమాత్రం శ్రద్ధ లేదని తన కేసులు తమ ప్రభుత్వానికి అరెస్టు కాకుండా లాబీయింగ్ ఎక్కువ సమయం కేటాయించడానికి ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు వారి రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేసి నిధులు సాధిస్తున్నారని కాని క్రిమినల్ ఆర్థిక నేరస్తుడు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తపరిచారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి మరోసారి మోసగించడానికి జగన్‌రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని అభివృద్ధి ఏం సాధించడానికి జగన్‌రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని అభివృద్ధి ఏం సాధించారని ప్రజలు వీళ్ళకి ఓట్లు వేయడానికి సిద్ధంగా లేరని ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ ముగ్గురు పార్లమెంట్ సభ్యులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకులు బొరా నాగరాజు దాడి జగన్ ఆర్ట్స్ రామచంద్రరావు విల్లూరి రమణబాబు సాలాపు నాయుడు బోడి వెంకటరావు పాల్గొన్నారు.

## 13వ వార్డులో 'జగనన్న సురక్ష'

ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ కాలనీ జీవీయంసీ కళ్యాణమండంలోబుధవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వియంఆర్డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగా అర్హులందరికీ సర్టిఫికెట్లు జారీ కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

కశింకోట జూలై 19 ప్రభాతవార్త

మండలంలోని బంగారయ్యపేట గ్రామానికి చెందిన యువకుడు అలంక షణ్ముఖ అన్వేష్ కుమార్ కనిపించడంలేదని ఇతను సోదరుడు అలంక సాయి సతీష్ కశింకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలంక షణ్ముఖ అన్వేష్ కుమార్ ఈనెల 17న ఉదయం ఏడు గంటలకు ఇంటిలో బియ్యం తెస్తానని మాకవరపాలెం మండలం కోడూరు వెళ్లాడని చెప్పి బయటకు వచ్చాడని తెలిపారు. కాని అప్పటినుండి షణ్ముఖ అన్వేష్ కుమార్ ఇంటికి రాలేదని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలలో బంధువులను, స్నేహితులను ఆచూకీ కోసం వెతకగా ఎవరివద్ద కూడా రాలేదని సమాధానం చెప్పడంతో అలంక సాయి సతీష్ కశింకోట పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు

### కార్యాలయాలు అధికారులు ఉట్టూ ప్రజలు తిరిగే దానికి స్వస్తి పలుకుదాం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త



ప్రజలు ఇబ్బందులు పడకూడదు జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యాల యాలు, అధికారులు చుట్టూ ప్రజలు తిరిగే దానికిస్వస్తి పలుకుదాం అని ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకుందాం ఇకపై సమస్య ఉందని ఏ ఒక్కరు అనకూడదు అన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడి లక్ష్యం అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 12 గంటలకు 40 కార్పొరేటర్ నాగేశ్వరరావు 63వ వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో 40వ, 63వ వార్డులకు సంబంధించి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధ్రువ పత్రాలు విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ధ్రువపత్రాలు ఇతర ఏ సేవలు నిమిత్తమైనా అధికారులు చుట్టూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ప్రజల పడే ఇబ్బందులకు ఈ కార్యక్రమం ద్వారా స్వస్తి పలుకుదామని ఆయన అన్నారు. ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మాకు ఈ సమస్య ఉందని ఏ ఒక్కరు బాధపడుకూడదు అనే లక్ష్యంతో ఆడారి ఆనంద్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న ఆడారి ఆనంద్‌కుమార్ పరిష్కరిస్తారని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పేదలకు మేలు చేయాలనిలక్ష్యం తోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 100శాతం అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు సమస్య ను నా సమస్యగా భావించివాటి పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో వైయసా ్రర్సాపీ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీను, మల్ల ధనలత, స్థానిక నాయకులు, ఆడారి హారీష్‌కుమార్ త్రినాథ్ అంగ రాంప్రసాద్ హనుమంతురావు, నమ్మి శ్రీను, పశ్చిమ నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ స్పందన బాబురావు గృహసారధులు జివిఎంసీ అధికారులు సచివాలయం కన్వీనర్లు, ఆరి ్ఎలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యంలో నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### శంకర్‌ఫౌండేషన్ సేవలు అభినందనీయం -ఆత్మకూరి యశోద సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలపెట్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త



స్థానిక శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య శాలలో ఆత్మకూరి యశోద సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ను మంత్రి అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు ఈసందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మారుతున్న కంటి వైద్య పరిశోధనలో అనేక కీలక మార్పులకు ఈ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. కృత్రిమ మేధో సంపత్తి ఇన్ఫర్మే ్మషన్ టెక్నాలజీ సాధనాలను వినియోగించుకొని కంటి వైద్యంలో నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి సేవ చేయాలని తెలిపారు. కంటి ఆసుపత్రి నిర్వహణతో పాటూ విద్యా ర్థులకు ఉపాధికల్పనలో భాగంగా శంకర్‌ఫౌండేషన్ నిర్వహిస్తున్న కళాశాలలో బిస్సీ ఆప్టోమెట్రీ డిప్లొమో ఇంటర్మీడియట్ ఒకేకషనల్ కోర్సు లలో వందలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసించడం ముదావహమని అమర్నాథ్ అన్నారు. కంటి వైద్యంలో ఆధునిక సాంకేతిక పరిజా ్ఞనాన్ని ఉపయోగించుకొని సమాజానికి సేవ చేయాలని ఆయన కోరారు. బయోమెడికల్ ఇంజనీరింగ్ బయో టెక్నాలజీ రంగాల్లో అనేక మార్పులు వస్తున్న నేపద్యంలో కంటి వైద్యంలో అనేక నూతనవరడులు ద్వారా మారుతున్న సాంకేతికి విప్లవాన్ని అందిపుచ్చుకొని పరిశోధనలు జరిపి రోగులకు మంచి సేవలు అందించాలని మంత్రి కోరారు. ప్రస్తుత ఆధునిక కాలంలో చిన్న పిల్లలు విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లను ఎక్కువగా వినియోగిస్తున్నారని దీనివల్ల భవిష్యత్తులో వారికి కంటిచూపు మందగించే ప్రమాదం ఉందని అమర్నాథ్ అవేదన వ్యక్తం చేశారు వీరు స్మార్టఫ్ వినియోగం తగ్గించుకునేలా కంటి వైద్యులు అవగాహన కల్పించాలని అలాగే ఈ స్మాట్ ఫోన్ వినియోగం ద్వారా వచ్చే సమస్యలను నివారించే దిశగా పరిశోధనలు చేపట్టాలని అమర్నాథ్ కోరారు. పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్ మాట్లాడుతూ శంకర్‌ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. కంటివెలుగు కార్యక్రమాలు అమలులో రాష్ట్రములోనే ఉత ్తమ కంటి ఆసుపత్రిగా పేరు సంపాదించుకొందని అభినందించారు. కంటి వైద్య పరిశోధనలో అనేక కీలక మార్పులకు ఈసెంటర్ ఎంతగానో దోహదపడుతుంది అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆత్మకూరి కృష్ణకుమార్ మాట్లాడుతూ తన ఆత్మకూరి శంకర్రావు ఆశయాలకు అనుగుణముగా శంకర్‌ఫౌండేషన్ ట్రస్టీలు డాక్టర్లు, ఉద్యోగులు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. నిష్ణాతులైన డాక్టర్ల ద్వారా శంకర్‌ఫౌండేషన్ ముఖ ్యముగా దయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా మయోపియా, కేరెటోకోనస్ తనికీలు ద్వారా వ్యాధిని త్వరగా నిర్ధారించి అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలను అందిస్తుందని చెప్పారు. కంటి వైద్యంలో ఈ నూతన పద్దతులను సాధించడానికి శంకర్‌ఫౌండేషన్ పరిశోధన విభాగం అప్తాల్మోలజీ సైన్సు లో నూతన పద్దతులలో ముందడుగు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు శంకర్‌ఫౌండేషన్ లోని కార్నియా గ్లకోమా, చిన్నపిల్లల కంటి వైద్యం, రెటీనా, ఆర్బిట్ విభాగాలలో నిష్ణాతులైన డాక్టర్లు సిబ్బంది ద్వారా రోగులకు సేవలను అందిసో ్తంది. అంధత్వ నివారణ సమాజసేవలో శంకర్‌ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు లో జగనన్న సురక్ష క్యాంపు

### ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త





రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప ్తంగా జగన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు ఏఎస్ఆర్ నగర్ సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, జోనల్ కమిషనర్ ఆర్ జివి క్రిష్ణ, ఎంఆర్వో జయ, ఏపిడి పద్మావతి, ఏఈ అర్చన, డైరెక్టర్లు యన్ రవికుమార్, ఐ రవికుమార్ సీనియర్ నాయకులు కమలకుమారి సబ్బవరపు శ్రీను , మెర్సీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాస గృహాల సమస్య పరిష్కరించాలని మాజీ సీఎం చంద్రబాబుకు వినతి

జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త



తెలుగుదేశం రాష్ట్రపార్టీ మంగళగిరి కార్యాలయంలో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడును కలిసి 33 వార్డు వెంకటేశ్వరమెట్ట ,ఏరియా ప్రాంతంలో నివాస గృహాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని టిడిపి విశాఖపట్నం పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడువిల్లూరి డాక్టర్ చక్రవర్తిజివిఎంసి 33వవార్డుక్లస్టర్ ఇన్‌చార్జి మరియు టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారికి సమితి సభసభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి మంగళగిరి పార్టీ కార్యాలయంలో చంద్రబాబుతో మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో వెంకటేశ్వరమెట్ట శ్రీవెంకట గౌరీగ్రంథాలయం వద్ద ఎనిమిది మంది జడ్జిలతో ఉచిత న్యాయ సలహాదస్సు ను నేనుఏర్పాటుచేసి అక్కడ ఉన్న ప్రజలు సమస్యను జడ్జిలకు వివరిస్తే వారు అప్పటి ఎండోమెంట్ ఇఒ, కమిషనర్‌ని ఆఫ్ ద కోర్టు వారి చాంబర్కి పిలిపించి వీరందరూ 1920 నుంచిపక్కా రిజిస్ట్ డాక్యుమెంట్లతో ఉన్నారని, దేవాదాయ శాఖ వద్ద ఎటువంటి డాక్యుమెంట్లుచూపించకపోవడంతో ఆగిపోయిందన్నారు. వారి గృహాలపై రుణాలరాకపోవడం తో పిల్లల విద్యా, ఉద్యోగ, వ్యాపార వివరిస్తూ వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలనికోరారు. అనంతరం మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సాలువతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్‌ట్రస్టు మెమెంటోను బహుకరించారు.

## రైవాడ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువను సందర్శించిన ఇరిగేషన్ అధికారులు



చోడవరం, జూలై 19, ప్రభాతవార్త

రైవాడ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువను చోడవరం ఇరిగేషన్ ఏఈఈ శ్రీదేవి పరిశీలించారు. రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో పెట్టిన సమస్యలపై లక్కవరం, సింహాద్రిపురం ఆయకట్టు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘ: జిల్లా కార్యదర్శి కోన మోహనరావు సమస్యను వివరించారు. చోడవరం మండలంలో ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు ఆయకట్టు భూముల విస్తీర్ణం ఆధారంగా సాగునీటి పంపకాలు అమలు చేయాలని అదనంగా వృథా అవుతున్న నీటిని అరికట్టి చర్యలు చేపట్టాలని కాలువల్లో పూడికను తొలగించాలని ఆధునీకరణ పనులు వెంటనే చేసి డ్రాప్ లకు గేట్లు అమర్చాలని తక్షణహే అన్ని గ్రామాల ఆయకట్టు రైతులందరిని ఉన్నతాధికారుల సమక్షంలో సమావేశపరిచి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పై అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు చేపడతామని ఏఈఈ శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పైలా రమేష్, లక్వరనం, సింహాద్రిపురం, గ్రామాల రైతులు వేచలపు నారాయణమూర్తి, బండారు నాయుడు, సబ్బవరపు వెంకటరమణ, సబ్బవరపు గోవింద తదితరులు పాల్గొన్నారు.

## వరి, పత్తి, కూరగాయల రైతుల ప్రయోజనాలే సిమోడిస్ ఆవిష్కరణ

జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త

వరి, పత్తి, కూరగాయల రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ ఆగ్-టెక్ కంపెనీ సింజెంటా ఇండియా ఇన్సిపియో, సిమోడిస్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సింజెంటా ఇండియా కంట్రీ హెడ్, మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్‌కుమార్ మాట్లాడుతూ ఈ అధునాతన ఉత్పత్తులు, విన్నూత్నమైన ప్లినజోలిన్ సాంకేతికత ఆధారంగా వివిధ తెగుళ్ళ నుంచి పంటకు రక్షణకు అందిస్తాయన్నారు. వాతావరణ మార్పులు, తెగుళ్ళ నిరోత నుంచి ఉత్పన్నమయ్యే సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇవి అభివృద్ధి చేశామన్నారు. ఇన్సిపియో ఒక హై-ఎండ్ క్రిమిసంహారిక కొత్తజాతుల కాండం తొలుచు పురుగులు, ఆకు ఫ్లోర్‌లు,వరి పంటపై దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటాయన్నారు. ఈ సందర్భంగా సింజెంటా ఇండియాఛీఫ్ సస్టయినబులిటి ఆఫీసర్ డాక్టర్ కెసి రవి మాట్లాడుతూ దేశంలో వరి, కూరగాయల సాగుదారులు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిరించడానికి ఇన్‌సిపియో, సిమాఎడిస్‌లను ప్రవేశపెట్టిందన్నారు. అనేక తెగుళ్ళకు వ్యతిరేకంగా సమర్థవంతమైన దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తాయన్నారు.దిగుబడిని పెంచడానికి , పంట నాణ్యతను మెరుగుపరచడాఇకి, కూలీల ఖర్చుపై ఆదా, వారి జీవనోపాదికి భద్రత కల్పించడంపై దృష్టిపెట్టామన్నారు.ఈ సందర్భంగా సింజెంటా ఇండియా మార్కెటింగ్‌హెడ్ బిక్రమ్‌జిత్‌సింగ్ మాట్లాడుతూ వరిపొలాలపై వినాశనం కలిగించే రెండు సాధారణ తెగుల్లైన కాండం తొలిచే పురుగులు, ఆకు ఫ్లాడర్‌లను ఎదుర్కోవడంలో ఇన్‌సిపియో ముందుంటుందన్నారు.సమర్థవంతమైన పరిష్కారాలను అందించడంలో సింజెంటా ముందు ఉందన్నారు.

## 48, 49వ వార్డులు బర్మా క్యాంపు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త





విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఊర్వశి కూడలి నుంచి బర్మా క్యాంపు సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వరకు రోడ్డు పున: నిర్మాణం కోసం ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది. బుధవారం రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్నటువంటి క్రమంలో రోడ్డ విస్తరనలో చిరు వ్యాపారస్తులు రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్నాటువంటి సమస్యను కె కె రాజు దృష్టికి తీసుకుని రావడం జరిగిందని త్వరితగతిన అధికారులతో మాట్లాడి చిరువ్యాపారుల బ్రతుకు తెరువుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, రాష్ట్ర సంయుక్త కార ్యదర్శి కిరణ్‌రాజు టీపీఓ శ్రీలక్ష్మి, వర్ క్ఇన్స్పెక్టర నరేష్, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం పోర్టు కార్మికుల నిరసనకు సంఘీభావం తెలిపిన బండారు, పల్లా

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

గంగవరం ఆదాని పోర్టు గంగవరం నిర్వసిత కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలంటూ 16వ రోజు చేపడుతున్న నిరసన దీక్షలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బుధవారం పాల్గొని సంఘీభావం తెలియజేశారు అనంతరం బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న గంగవరం నిర్వసిత కారి ్మకులతో శాంతియుత చర్చలను చేపట్టి సమస్యను పరిష్కరించకపోతే కార్మికులు శిబిరాన్ని పక్కనపెట్టి సంద్రంలా ఉప్పొంగి ఆదాని గంగవరం పోర్టు నీ ముంచి వేస్తారని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ నిర్వసితులతో జిల్లా కలెక్టర్ వద్ద చర్చలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే మంత్రికి గంగవరం నిరసితులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే గంగవరం పరిసరాల్లో పోలీసు లను ఒక గంగ లేకుండా చేసే ఆదాని పోర్టును గంగవరం నుంచి కాదు దేశం నుంచి విడిచి వెళ్లేలా మత్స్యకారులు సముద్రం కెరటంలో ఎగసిపడతారని అన్నారు. పోర్టు యాజమాన్యం తక్షణమే గంగవరం పోర్టు నిర్వసిత కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్నిమచ్చ కార గ్రామాలను కలుపుకొని ఛలో గంగవరం ఏర్పాటు చేస్తామని అన్నారు. 1600కోట్లు ప్రభుత్వ వాటాను ఆదానికి అప్పలంగా 600కోట్లకే కేవలం ఎలా దారతత్వం చేశారని ఇది కేవలం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకే ఆదానికి ప్రభుత్వ ఆస్తులను దారతత్వం చేశారని అన్నారు. గంగవరం పోర్టు నిర్వసిత కార్మికుల సమస్యలు పరిష ్కరించక పోతే ప్రాణ త్యాగాలు చేసేనా ఆదాని పోర్టును ఇక్కడ నుంచి తరిమి కొడతామని అన్నారు. ఈ శిబిరంలో పెద్ద ఎత్తున నిర్వసిత కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గంగవరం, స్టీల్‌ప్లాంట్ నిర్వాశితులకు అండగా కాంగ్రెస్ పార్టీ

గాజువాక, జులై19, ప్రభాతవార్త.



గంగవరం, స్టీల్‌ప్లాంట్ నిర్వాశితులకు అండగా కాంగ్రేస్ పార్టీ ఉంటుందని గాజువాక కాంగ్రేస్ పార్టీ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు కోరారు. ఇందుకు సంభందించిన ముఖ్య నాయకుల సమావేశం బుధవారం 76వ వార్డులో జరిగింది. రాబోవు రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో గొంప గోవింద్. లక్కరాజు రామారావు, వేగి వెంకటేష్, నిర్వాశితుల సంఘం పితాని భాస్కర్, ఉమ్మిది అప్పారావు, జి.అమ్మోరు, అప్పారావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

### ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందజేత



కొయ్యూరు, జూలై19, ప్రభాతవార్త

ఇటీవల అగ్నిప్రమాదానికిగురై పూరిల్లు కాలిపోయి నిరాశ్రయులైన మండలంలోని నల్లగొండలోని బాధితులను బుధవారం పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పరామర్శించారు. నల్లగొండ గ్రామానికి చెందిన కోనేటిఅచ్చియమ్మకు చెందిన పూరిల్లు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌వల్ల కాలిపోయిన విషయం విధితమే. దీనితో బాధితకుటుంబం కట్టుబట్టలతో మిగిలిప విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి బుధవారం హుటాహుటిన గ్రామానికివెళ్లి బాధితకుటుంబానికి భరోసా కల్పించారు. ప్రమాద వివరాలను ఆరా తీసారు. అటుపై జిల్లాకలెక్టర్‌కు విన్నవించి ప్రభుత్వం నుండి తక్షణ సాయంగా రూ.23వేలు అందజేసారు. అంతేగాక ఎమ్మెల్యే తనవ్యక్తిగతంగా బాధితురాలుకు నిత్యావసరసరుకులు, దుస్తులు అందించారు. బాధితురాలుకు ప్రభుత్వంనుండి అందేసాయాన్ని అందేలాచూస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతి రాజులమ్మ, బిసి డైరెక్టర్ గాడి నాగమణి, సూరిబాబు, సీనియర్‌నేత గాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VEMU ANANDA KUMAR S/o Vemu Suseela Rao, R/O 53-41-52/16, FNo. 401, Greens Enclave Apts., KRM Colony, Vizag changing my name from Vemu Ananda Kumar to Vemu Anand Kumar S/o Vemu Suseela Rao henceforth being called as VEMU ANAND KUMAR for all purposes.

(Ro.No. 17521)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996

## ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమం



హుకుంపేట, జూలై 19, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొర్ర బలరామ్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులను ఉద్దేశించి మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుండి ఆగస్టు 21 వరకు జరిగే ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ భూత్ ఇన్చార్జి, ప్రభుత్వ బిఎల్‌ఓ తో పాటు పాల్గొని ఓటర్ వెరిఫికేషన్ హౌస్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు బూత్, యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్‌లు కృషి చేయాలనీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా మనం సిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే మన నాయకుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో ప్రజల దగ్గరికి తీసుకువెళ్లాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి 1,22,000 అందుతుందని ఆ విషయాన్ని ప్రజల వద్దకు వెళ్లి చెప్పాలని తెలిపారు. గత ఎన్నికలో జరిగిన తప్పులను మరల చేయకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఓట్లను తొలగించే పరిస్థితి ఉందని దొంగ ఓట్లు నమోదు చేసే పరిస్థితి ఉంది కాబట్టి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ బూత్ ఇన్‌చార్జిలు జాగ్రత్తలు పాటించి ఇంటింటికి వెళ్లి బూత్ ఇన్‌చార్జిలు బాధ్యత తీసుకుని సక్రమంగా ఓటర్ వెరిఫికేషన్ చేయాలని పేర్కొన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ప్రచారం చేయాలనీ రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. మండల అధ్యక్షులు కొర్ర బలరామ్, మండల ప్రధాన కార్యదర్శి శిర్గం సూర్యకాంతం, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాడి బాలన్న అరకు అసెంబ్లీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొట్టి చిన్ని, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసీ శశి భూషణ్ నాయుడు, అడ్డుమండ ఎంపీటీసీ శెట్టి మహేశ్వరరావు, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సరంజి ప్రసాద్, తాడేపుట్టు సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, టీడీపీ సీనియర్ నాయకులు బొడ్డ శ్యామ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ దన్యంరిక రమేష్, వార్డు మెంబర్స్ కొర్ర నాగబాబు, లక్ష్మణ్, రాపా మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు,మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ కర్రిబాబు, పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడుతలు మురళి టీడీపీ నాయకులు కామేష్, చిట్టిబాబు, సమారెడ్డి కొండలరావు, బత్తిరి రామారావు, మేఘరాజు, కృష్ణారావు, గిరి పెదబయలు, హుకుంపేట మండలాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండరాయి పడి పశువుల మృతి

హుకుంపేట, జూలై 19, ప్రభాతవార్త



మండలంలోని కొట్నాపల్లి పంచాయతీలో పోలం గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండచరియలు విరిగి బండరాళ్లు దొర్లుకుంటూ వచ్చి పశువులశాలపై పడడంతో అందులో ఉన్న టువంటి రెండు మేకలు మృత్యువాత పడగా మరికొన్ని పశువులకు స్వల్ప గాయాలతో బయటపడింది. గ్రామానికి చెందిన గుంటా గోవిందరావ్ రైతు పశువులను మేపడానికి తీసుకువెళ్లి మంగళవారం సాయంత్రం పశువులను శాలకు తీసుకువచ్చారు. తిరిగి బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు రాళ్లు దొర్లి పశువులసాలపై పడడంతో గ్రామ స్థులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. అయితే కొంత సమయం తర్వాత చూసేసరికి పశువులశాలపై పెద్ద బండరాయి పడి ఉంది. పూర్తిగా ధ్వంసమైన పశువుల శాలను బయటికి తీసి చూసేసరికి రెండు మేకలు మిగతాశవులై పడి ఉంది. మిగతా పశువులు తప్పించుకుని స్వల్ప గాయా లతో బయటకు పరుగులు తీసాయి. మూగజీవ నష్టపై తాటి పండు పడినట్లు కూలి చేసుకునే మాలాంటి రైతులకు ఇలాంటి వర్షాల వల్ల నష్టాలు కలుగుతుంటే మేము ఎట్లా జీవనం గడపాలని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన మాలాంటి కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## స్వచ్ఛతకు దూరంగా తగరపువలస మెయిన్ రోడ్‌పై పారుతున్న మురుగునీరే నిదర్శనం

**టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్**



భీమునిపట్నం, జూలై 20, ప్రభాతవార్త

జీవీఎంసీ అధికారులకు స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకుల పైనే శ్రద్ధ తప్ప, వాస్తవానికి స్వచ్ఛతకు దూరంగా ఉందనడానికి తగరపువలస మెయిన్ రోడ్‌పై పారుతున్న మురుగునీరే నిదర్శనమని టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ అన్నారు. వర్షం పడినప్పుడు రోడ్డుపై నీరు కాలువల్లోకి వెళ్లడానికి బదులు తగరపువలస మెయిన్ రోడ్‌లో కాలువలోని మురుగునీరు, వ్యర్థాలు రోడ్డుపై ప్రవహించే నూతన విధానానికి అధికారు లు తెర తీశారని ఎద్దేవా చేశారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి మెయిన్ రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన ఓపెన్ డ్రైన్ (కాలువలు)ను సిమెంట్ పలకలతో కప్పేసి, ఆక్రమణలు చేసి దుకాణాలు పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న యజమానులు ఒకవైపు అయితే, దుకాణాదారుల నుండి చెత్త పన్ను వసూలు చేస్తూ వారి నుండి చెత్తను సేకరించకుండా ఉండడం వలన వ్యాపార వ్యర్థాలు కాలువల్లోనే మునిగిపోతున్నాయి. పేరుకుపోయిన చెత్తా చెదారం చిన్నపాటి వర్షం పడినా రోడ్డుపైకి మురుగు రావడం పరిపాటిగా మారి పోయింది. రోడ్లపైకి మురుగు, చెత్త, వ్యర్థాలు రాకుండా, కాలువలలో మాత్రమే ప్రవహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా అక్కరమాని పద్మావతి



భీమునిపట్నం, జూలై 19, ప్రభాతవార్త

జీవీఎంసీ 1వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా విజయం సాధించారు. మొత్తంగా 64 ఓట్లుతో పద్మావతి రామునాయుడు విజయం సాధించారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వైకాపా తీరు

**- భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి**



భీమునిపట్నం, జూలై 19, ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు పెరిగాయని, మైనర్ బాలికలు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో హత్యలకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం భీమిలిలో ఆత్మ గౌరవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు. శ్రీ నూకాలమ్మ ఆలయం నుండి భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి, గంటస్తంభం, మెయిన్ రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా చిన్న బజార్ జంక్షన్లో ఉన్న అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మీడియాతో బోయి రమాదేవి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రశాంత ఆంధ్రప్రదేశ్‌ను హత్యాంధ్రప్రదేశ్‌గా మార్చారని ఎద్దేవా చేసారు. ఎక్కడ చూసినా మహిళలపై దాడులు, మైనర్ బాలికలపై దాడులు అనే వార్తలు నామనసుని కలసివేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలను ఎంతో గౌరవించే ఈ రాష్ట్రంలో ఇలాంటి సంఘట నలు జరగడం సిగ్గుచేటని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో వందల సంఖ్యలో మహిళలపై హత్యా ప్రయత్నాలు జరిగాయని కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలు లేకపోవడం మహిళలు తలదించుకొనేలా ఉందని వాపోయారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా, పక్కా సాక్ష్యాదారాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రతీ సంఘటనలో వైసిపీ గూండాల హస్తం ఉండటం వలన వారిపై చర్యలకు ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందని అన్నారు. ఐదుగురు వైసిపీ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలపై ఆరోపణలు ఉన్నాయని వారిపై చర్యలు తీసుకొని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అన్నారు. ఇంకా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి శతపతి మంగాదేవి తదితరులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వాసుపల్లి పోలమ్మ, నందిని, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, ఆర్. సత్య, జిల్లా, నియోజకవర్గం,మండల, పట్టణం నుండి మహిళలు పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరుతున్న డిగ్రీ కళాశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టండి

అరకులోయ, జూలై 19, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలోని గదులు శిథిలావస్థకు చేరుతున్నాయని, తక్షణమే అధికారులు స్పందించి వాటికీ మరమ్మతులు చేపట్టాలని కళాశాల విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ కళాశాల భవనంలోని తరగతి గదుల్లో స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరుతున్న తరగతి గదులు పూర్తిగా తడిసి ముద్దాయి స్లాబ్ పెచ్చులు ఉన్నట్టుండి కిందకు పడుతున్నాయని, దీనివల్ల ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియక విద్యార్థులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నట్లు వారు చెప్పారు. దీనిపై పాలకులు ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి సమస్యను పరిష్కరిం చాలని, ప్రమాదపుటంచిన ఉన్న, పెచ్చులు ఊడుతున్న తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.

## సమాచార హక్కు చట్టాన్ని ఆశ్రయించిన టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూలై 19, ప్రభాతవార్త

మండలంలో జరుగు పలు వైసిపి ప్రభుత్వ అభివృద్ధి పథకా లపై సమాచారాన్ని బయట పెట్టడానికి సమాచార హక్కు చట్టాన్ని ఆశ్రయించి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు దరఖాస్తు చేశారు. భీమిలి నియోజకవర్గం పరిధి ఆనంద పురం మండలంలో జరుగుతున్న వైసీపీ అరాచకాన్ని వెలికి తీయడానికి వారు చేసిన అభివృద్ధి ఎంతవరకు కార్యరూపం దాల్చిందో లేక పేపర్లకే పరిమితం అయ్యిందో సమాచారం అధికారికంగా తీసుకొని పేపర్లో ఉన్న దానికి ప్రత్యక్షంగా చేసిన దానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయడానికి రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (సమాచార హక్కు చట్టం) క్రింద పలు ప్రభుత్వ కార్యాలయాల్లో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, రాష్ట్ర చెట్టు బలిజ కమిటీ అధ్యక్షులు అంగటి రాము, భీమిలి నియోజకవర్గం వాణిద్య విభాగ అధ్యక్షులు తాత్రాజ్ అప్పారావు, ఉపాధ్యక్షులు కొటియాడ రెడ్డి బాబు, ప్రధాన కార్యదర్శి గుండు చిన్న బాబు, ఆనందపురం ఎంపీటీసీ బంటుపిల్లి అప్పల స్వామి, సీనియర్ నాయకులు మరుపిల్లి ప్రసాద్, గంభీరం వైస్ ప్రెసిడెంట్ శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ కోరాడ వైకుంఠం, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుపిల్లి సాయి జ్ఞానేశ్వర్, ముత్యాలు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మిరేవుల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యం : ఎంపీపీ బోయిన కుమారి**

గూడెంకొత్తవీధి, జూలై 19 ప్రభాతవార్త



మండలంలో గుమ్మిరేవుల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి స్థానిక సర్పంచ్ కమలమ్మ అధ్యక్షతన తహశీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సచివాలయం పరిధిలో వివిధ అర్హతలకు 1755దరఖాస్తులు చేసుకోగా శుక్రవారం నాటికి 1415 మందికి ధృవీకర పత్రాలు జారీకి సన్నహాలు చేయడంచేయడం జరిగిందని మిగతా ధృవీకరణ పత్రాలు పరిశీలన అనంతరం గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో జారీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాడెల జ్ఞానమణి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పిల్ల బుజ్జి, మాజీ సర్పంచ్ బాబురావు, ఈవోపీఆర్డి పాపారావు, పిఆర్జెఈ జ్యోతి బాబు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్వో మంగ, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదివాసీలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డీకే హిమబిందు**

గూడెంకొత్తవీధి, జూలై 19, ప్రభాతవార్త



ఆదివాసీలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిమ్మ చెట్టు, తోటగ్రరం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. తొలుత వైద్యాధికారి ఆదివాసీల గృహాల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరుగురు జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజనులు సీజనల్ వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వేసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రత పెరిగిపోతుందని ఆమె తెలిపారు. అలాగే గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవ సమయానికి ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆసుపత్రి కి దూరంగా నున్న గర్భిణీలు ప్రసవ సమయానికి 10 రోజుల ముందు చింతపల్లి గర్భిణీల వసతి గృహంలో చేరి సుఖ ప్రసవం పొందాలని ఆమె తెలిపారు. ఎంపిహెచ్ఈఓ పోతురాజు, పీహెచ్ఎన్ రాణి, ఎంఎల్‌హెచ్ పి.కళావతి, నాగమణి పాల్గొన్నారు.

## దుచ్చరపాలెం గ్రామంలో కుటుంబ నియంత్రణ వైద్య శిబిరం ఏర్పాటు

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రత పాటించండి : వైద్యాధికారి వినయ్ కుమార్**

గూడెంకొత్తవీధి, జూలై 19 ప్రభాతవార్త



మండలంలో దుచ్చరపాలెం గ్రామంలో జీకేవీధి వైద్యాధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి నెలకు సరిపడిన మందులు ఇవ్వడం జరిగింది. అలాగే గర్భవతులకు రక్త పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలు చేసి ఐరన్ మాత్రలు ఇచ్చి తగిన సూచనలు పాటించాలని తెలిపారు. హైరిసిక్‌తో ఉన్న గర్భవతులు పది రోజులు ముందుగా బర్త్ హోమ్లకు చేరాలని సూచించారు. ఆస్పత్రులలో కాన్పు అయితే ఆరోగ్యంగా ఉండడంతోపాటు జెఎస్వై పథకం ద్వారా పారితోషికం అందించబడుతుందని అన్నారు. వర్షాకాల సమయాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని దగ్గు జలుబు జ్వరం వంటి లక్షణాలు కలిగిన వెంటనే దగ్గరలోని ఆస్పత్రుల్లో వైద్యులను సంప్రదించాలని దోమల బారిన పడకుండా దోమతెరలు ఆడాలని సలహాలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్ పి మధులత, ఆశ వర్కర్స్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకోయ గోండు భాషా దినోత్సవాన్ని ఐ.టి.డి.ఎలు అధికారికంగా నిర్వహించాలి : ఏటిప



ఎటపాక, జూలై 19, ప్రభాతవార్త

స్థానిక ఏటిఏ కార్యాలయం నందు అధ్యక్షులు కాకరాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పూసం శ్రీను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆదిమా జాతులకే కాదు నేటి ప్రపంచ భాషలన్నింటికీ ఆదివాసీ కోయ భాష తల్లి లాంటిది అని, అటువంటి కోయ భాషని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఐటీడీఏ పైన ఉందన్నారు. భాషా పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా రాష్ట్రాలకు ఇస్తున్న నిధులతో ఆదివాసి కోయా భాష, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించటానికి ఉపయోగించాలన్నారు. కోయ భాషకి లిపి లేకున్నప్పటికీ 10 నుండి 13 రాష్ట్రాలలో కోయా భాష విజయవంతంగా ఆచరణలో ఉందంటే ఆ భాషకున్న ప్రాముఖ్యతను ప్రత్యేకతను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. పాచాత్య సంస్కృతి సాంప్రదాయాల వలన అనేక భాషలు అంతరించి పోయిన లిపి లేని కోయ భాష ఇంకా తన ఉనికిని కొనసాగిస్తుంది అంటే ఆదివాసి పూర్వికులు ఏ రీతిగా ఆ భాషని కాపాడుకుంటూ మాట్లాడుకుంటూ వచ్చారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పురాతనమైన కోయ భాషని ఆదివాసిలు రానున్న తరాల వారు కూడా మాట్లాడే విధంగా ఐ.టీ.డీ.ఏలు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు కోరారు. అలాగే ఈనెల 21 న జరిగే విశ్వ కోయ గుండు భాషా దినోత్సవాని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచు, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు కలిసి భాష యొక్క ప్రాముఖ్యతను భాష అవసరాన్ని నేటి ఆదివాసి తరాలవారికి తెలియచేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాయం ప్రసాద్, మడివి నెహ్రూ, కారం దారయ్య, కణితి రామకృష్ణ, నూపా అనిల్, పూరి కిరణ్, కట్టం వెంకటేశ్వర్లు, కాక శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి రూ.10 సంస్థ ఆర్థిక సహాయం

కోటవురట్ల, జూలై 19, ప్రభాతవార్త



అభం శుభం తెలియని 3గురు పిల్లలతో అందులో ఒక బాబుకి తీవ్రమైన వ్యాధితో, తీవ్ర నిరుపేదరికంతో కుటుంబం కుమిలిపోతుంది. అనకాపల్లి మునగపాక మండలం మెల్లిపాకకి చెందిన సర్వ సిద్ధి బావని భర్త గణేష్ (లేట్)కి ముగ్గురు పిల్లలు, మొదటి బాబు గిరింద్ర. 10సం.లు రెండో బాబు అక్షిత్. 8సం.లు మూడో పాప హితిక్షలతో ముగ్గురు పిల్లలతో నిరు పేదరికంతో నివసిస్తున్న వాళ్ళ రెండో బాబుకి పోలియో అనే వ్యాధికి గురికావడంతో అదే సమయంలో బాబుకి రైట్ సైడ్ బ్లడ్ సర్కిలేషన్ ఆగిపోయింది. ఒక్కసారిగా వాళ్ళ గుండెలు పగిలిపోయే పరిస్థితి. ఏమీ చేయాలో తోచని అథోగమనం.! వైజాగ్ కేర్ హాస్పిటల్‌కి తీసుకు వెళ్లగా ఆపరేషన్ చేయాలని దానికి సుమారు 4 లక్షలు అవుతుంది అని చెప్పడంతో ఏ ఆధారం లేక చుట్టు అయినవాళ్ళు అనే వారు లేక ఎవరూ పట్టించుకోకపోవడంతో ముగ్గురు పిల్లలతో ఇంటికే పరిమితం అయి తినడానికి కూడా ఇబ్బంది పడుతూ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అనకాపల్లి సాయానికి రూ.10సేవా సంస్థని ఆశ్రయించారు. సంస్థ అధ్యక్షుడు ఏసు బాబు వాళ్ళ దగ్గరకి వెళ్లి వాళ్ళ పరిస్తితి చూసి ఒక వీడియో చిత్రీకరించి భవాని వాళ్ళ బాబు కోసం కోసం ఎనిమిది రోజుల పాటు సంస్థ సభ్యులు అందరూ కూడా దాతల దగ్గర నుంచి రూ.8,71,900 కలెక్ట్ చేసి భవాని కుటుంబానికి సంస్థ అధ్యక్షుడు ఏసు బాబు, నుకేష్, సారథి, ఖాన్, నరసింగరావు, గణేష్, రాముడు, సాయి, నాగేష్, లహరి, ప్రియాంక, సింధు, తరుణి, తులసి, పద్మ, అంజలి, రమ్య, వెన్నీల, నవ్యల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. చిన్న వయస్సులో వీళ్ళు చేస్తున్న సమాజ సేవలని పలువురు మెచ్చుకున్నారు. తమని తమ ఫౌండేషన్ మీద ఉన్న నమ్మకంతో భవాని కష్టానికి స్పందించి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ ఏసు బాబు పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 10 మంది అరెస్ట్



మోతుగూడెం, జూలై 19, ప్రభాతవార్త

పోలీసులు వ్యూహం పోలీసులది స్మగ్లర్ల వ్యూహం స్మగ్లర్లది 400 కేజీలతో 10 మందిని అరెస్టు చేసి 3 రోజులైన గడవలేదు మరలా మరో పది మంది మూడు ముఠాలుగా పట్టుబడిన వైనం అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మోతుగూడెం పోలీస్ స్టేషన్లో నెలకొంది చింతూరు ఏఎస్‌పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు చింతూరు సీఐ అప్పలనాయుడు పర్యవేక్షణలో మోతుగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్ జి.గోపాలరావు, వారి సిబ్బందితో మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా మూడు కేసులలో 10 మంది ముద్దాయిలను రెండు కార్లను, మూడు టూవీలర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. మొత్తం మూడు కేసులలో 44 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 1,32,000 ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ 24 గంటలు పోలీస్ స్టేషన్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తామని గంజాయి రవాణా జరగకుండా అడ్డుకుంటామని ఎవరైనా దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ తనిఖీలలో రాజేశ్వరరావు, హెచ్‌సిఎస్ సోమరాజు రవికుమార్, రాజు కానిస్టేబుల్ మురళి కృష్ణ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు



అరకులోయ, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వైసిపి నాయకుడు భార్గవరెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ, దీనిని తెలుగు మహిళలు తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అరకులోయ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళలు బుధవారం మహిళల ఆత్మ గౌరవ ర్యాలీ చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళ నాయకులు, మాజీ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బూర్జ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బిబి లక్ష్మి, సివేరి ఇచ్చావతి, వార్డు సభ్యురాలు గంగ, ఆర్తి హస్తానా, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెనుమాల నిర్మల, పార్టీ నియోజకవర్గం అధికార ప్రతినిధి కొర్రా నీరజ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్న వారికి మంచి బుద్ధులు ప్రసాదించాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి తమ నిరసనను తెలియజేశారు. మహిళా నాయకులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం, నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల ఆత్మ గౌరవ ర్యాలీని చేపట్టినట్లు వారు తెలిపారు. భార్గవరెడ్డి మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా ఆయన తమ ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రికి, భార్గవరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో చెందిన తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## కంచరపాలెం బిఆర్‌టిఎస్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు

మాధవధార, జూలై 19, ప్రభాతవార్త



కంచరపాలెం నుండి ఊర్వశి జంక్షన్ బిఆర్టీఎస్ సర్వీస్ రోడ్డులో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు, ఎస్ఐ పాపారావు, ఎస్ఐ ఊళహాక్‌లు, సెక్రటేరియట్ సిబ్బంది తో కలసి ట్రాఫిక్‌కి అంతరాయంగా ఉన్న ఫుట్‌పాత్ విక్రేతలును, తోపుడు బల్లును, రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించడం జరిగింది. నిబంధనలు పాటించని వారికి సెక్రటేరియట్ సిబ్బంది జరిమానాలు విధించడమైనది. ద్విచక్ర వాహనదారులు సర్వీస్ రోడ్డులో సింగల్ లైన్‌లో పార్కింగ్ చెయ్యాలని, డబుల్ పార్కింగ్ చేసిన, కార్లు ఆటోలను రోడ్డుపై ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించే విదంగా నిలిపి ఉంచిన కేసులు నమోదు చేసి జరిమానాలు విధించబడునని సీఐ మళ్ల అప్పారావు హెచ్చరించారు.

## ఎస్టీ ఎస్సీ మహిళలపై దాడులు చేస్తే సహించేది లేదు : మాజీ ఎమ్ఎల్ఏ గిడ్డి ఈశ్వరి



చింతపల్లి, జూలై 19, ప్రభాతవార్త

ఎస్టి ఎస్సీ మహిళలపై దాడులు చేస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డేశ్వరి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు మహిళలతో చిన్నపాటి రారే నిర్వహించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లే కోర్టులు ప్రదర్శించి వినోదాలు చేశారు రాష్ట్రంలో పేటీఎం బ్యాచులు మహిళలపై దాడులు చేస్తున్న ప్రభుత్వం స్పందించలేదన్నారు. పాదయాత్రలో అక్క చెల్లెమ్మ అంటూ ముద్దులు పెట్టుకుని వెళ్ళిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఒంగోలులో గిరిజన యువకుడిపై దాడి చేసి మూతిన చేసిన ఎందుకు మాట్లాడలేదన్నారు జగన్ నియంత్రత్వపాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో భయకాపూను సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జగన్ పాలనతో రాష్ట్ర ప్రతిష్ట మంటగలిసిందని ఆ సమత పాలనతో అప్రఖ్యాతి తెచ్చిన ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగరంపాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన రోజు నుంచే మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చునని పేదలహన్ క్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. జగన్ నేను తర్వాత పాలతో రాష్ట్ర ప్రజలు విసిగిసిందారని రానున్న ఎన్నికల్లో వైకాపాను సాగనంక ఎందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం గూడెం కొత్త వీధి చింతపల్లి మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణకి నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకు నారాయణ మాజీ జెడ్పిటిసి నెలలు చల్లంగి లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్రావు ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఈశ్వరమ్మ స్వర్ణ శ్రీధర్ ఆనంద్ నాజర్వల్లి మధు సోమేశ్ పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ సిద్ధంగా ఉండాలి : మాజీ ఎంఎల్ఎ వంతల రాజేశ్వరి

వి.ఆర్.పురం, జూలై 19, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యాకర్తలు ప్రతి ఒక్కరు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, రంపచోడవరం మాజీ ఎంఎల్ఏ వంతల రాజేశ్వరి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఎఎస్‌డిఎస్ కార్యాలయంలో టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా సారయ్య అధ్యక్షతన ఆర్‌టిఎస్‌పై వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక నాలుగు మండలాల స్థాయి సదస్సు జరిగింది. సదస్సులో రంపచోడవరం మాజీ ఎంఎల్ఏలు వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నబాబు రమేష్, మాజీ ఎంపి సోడి రామయ్య, స్థానిక జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, శివకుమార్, తోకల రాంబాబులు మాట్లాడారు. టిడిపి నాయకులు, కార్యాకర్తలు ప్రభుత్వ డొల్లతనాన్ని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమశ్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన పోరాడాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకొని, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయటం కోసం టిడిపి శ్రేణులంతా సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. వైస్ ఎంపిపి వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామా రావు, కూన వరం అధ్యక్షులు బరపాటి ప్రకాష్, చింతూరు అధ్యక్షులు చిన్నారెడ్డి, ఎటపాక అధ్యక్షులు పుట్టి రమేష్, ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రట్రి బొర్రా నరేష్, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షులు గొర్ల సునిత, రాష్ట్ర ఎస్‌టి సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గం వాణిజ్య విభాగం కార్యదర్శి బీరకా సూర్యప్రకాష్ రావు, మండల మహిళా అధ్యక్షులు ఆకోజు రమణ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

యలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నుండి రొయ్యల లోడుతో డీసీఎం కంటైనర్ వ్యాన్ గాజువాక వెళుతుండగా జాతీయ రహదారి కొక్రాపల్లి బస్ స్టాప్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో కంటైనర్ డ్రైవర్ బొక్క లక్ష్మీనారాయణ (28) మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోతిలో పడిన చిన్నారిని రక్షించిన సోమన్న

**దగ్గరుండి హాస్పిటల్‌కు పంపించిన కోడా సింహాద్రి**

పాడేరు, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం చిట్టివలస దగ్గర నేషనల్ హైవే పనులు నిమిత్తం మట్టి తీసి రోడ్ వేసే సందర్భంలో తీసిన ఆరడుగుల గోతిలో ఇదే గ్రామానికి చెందిన పిల్లలు ఆడుకునే సందర్భంలో స్వప్న అనే 8సం.ల పాప ప్రమాదవశాత్తు గోతిలో మునిగిపోయింది. మునిగిపోతున్న పరిస్థితిని గమనించి వచ్చిన సోమన్న వెంటనే చూసి వెంటనే బంటగోతికిదూకి పాపను అది కష్టం మీద పైకి తీశారు. డ్యూటీ ముగించుకొని అరకు వైపు వెళుతున్న కూడా సింహాద్రి అది గమనించి వెంటనే తన కారును ఆఫ్ చేసి సంఘటన ప్లేస్ చేరుకొని పాప మింగిన నీరును దగ్గరుండి బయటకు వచ్చినట్టుగా చేసి వెంటనే హాస్పిటల్‌కు తరలించే ఏర్పాటు చేయటం జరిగింది. హైవే పనులు చేసే కాంట్రాక్ట్ ప్రమాదకరమైన ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడం వల్లనే ప్రమాదాలు జరుగతున్నాయని కోడా సింహాద్రి ఆరోపించారు. పాపకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## ఒంగోలులో గిరిజన యువకుడిపై పైశాచిక దాడి

**వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి -బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జీ రవికుమార్ పెనుమాక**

పాడేరు, జూలై19, ప్రభాతవార్త

రాష్ట్రంలో రోజురోజుకు బలహీన వర్గాల మీద దాడులు పెరుగుతున్నాయని అటువంటి వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జీ రవికుమార్ పెనుమాక డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రకాశం ఒంగోలు జిల్లా గిరిజన యువకుడిపై దాడిచేసి నోట్లో మూత్రం పోసి పైశాచికత్వంతో వ్యవహరించిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి శతాబ్దాలు గడుస్తున్నా ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయి. బీజేపీ ఎస్సి మోర్చా తీవ్రంగా ఖండిస్తున్నామని కోరారు.

# విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలి

జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణపై బుధవారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి వైఎస్సార్‌సిపి పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను లేవనెత్తిన అంశాలను వివరించారు.

**-బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి:**

బీసీలకు సంబంధించి వైఎస్సార్‌సిపి మొదటినుంచి చాలా స్పష్టమైన విధివిధానాలతో ఉంది. ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన ఏ రకంగానైతే చట్టసభల్లో రిజర్వేషన్‌లను అమలుచేస్తున్నారో...అంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్‌లను అమలులో ఉంది. అదే మాదిరిగా దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైంది. జనాభా ప్రాతిపదికన చూస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని వైఎస్సార్‌సిపి తరఫున సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన చెప్పారు.

**పార్టీ ఫిరాయింపుల చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి:**

పార్టీ ఫిరాయింపుల చట్టం విషయానికి వస్తే రాజ్యాంగం 10వ షెడ్యూల్‌లో దీనిని పొందుపరిచినప్పటికి అది పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. అటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు బీజేపీ ప్రభుత్వం రెండు కూడా ఆ చట్టం అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. ఇదే విషయాన్ని అఖిలపక్ష సమావేశం దృష్టికి తీసుకొచ్చాం. రాష్ట్రాల్లో, లోక్‌సభలో ప్రిసైడింగ్ అధికారులుగా ఉన్న స్పీకర్లు పార్టీ ఫిరాయింపుల చట్టం అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి తాను ప్రస్తావించినట్లు విజయసాయిరెడ్డి చెప్పారు.

**ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు:**

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయాన్ని కూడా మేం వర్షంలో పెట్టాం. ప్రత్యేక హోదా అనేది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. పదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను కల్పిస్తామన్నారు. మరి, కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లిపోయి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళైనా ఆ రోజు వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు. విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అనేది అవసరమని...అది ఆంధ్రుల హక్కుగా దీన్ని మేం అడుగుతున్నాం. ఇప్పటికైనా ఆ హోదాను కల్పించమని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

**-పోలవరం ప్రాజెక్టుకు త్వరితగతిన నిధులు ఇవ్వాలి:**

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి బీజేపీప్రభుత్వం నిధులు మంజూరులో సానుకూలంగానే వ్యవహరిస్తుంది. జలవనరుల ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్1లో రూ.12911 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన నిధులు రూ.4,233 కోట్లకూడా త్వరలోనే విడుదల చేయాలని కేంద్రానికి మేం విజ్ఞప్తిచేయడం జరిగిందని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1313 కోట్లు ఖర్చుపెట్టగా, ఆ బకాయిల మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

**రైల్వేజోన్ ఏర్పాటుపై కాలయాపన తగదు:**

ఇక సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ విషయంలో...ఏపీ పునర్విభజన చట్టం షెడ్యూల్ 13.8వ పాయింట్‌లో విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. సౌత్ కోస్టల్ రైల్వేజోన్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి నాలుగేళ్లు అయ్యింది. రైల్వేజోన్ ఏర్పాటుకు డీపీఆర్ సమర్పించి మూడేళ్ళయ్యింది. కానీ, సౌత్ కోస్టల్ రైల్వేజోన్ మాత్రం ఇంతవరకు ప్రారంభం కాలేదు. దీనిపై కాలయాపన చేయకుండా తక్షణం అఖిలపక్ష సమావేశంలో చెప్పి రైల్వేజోన్ ప్రారంభాన్ని త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

**వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని మళ్ళీ స్పష్టం చేశాం:**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై వైఎస్సార్‌సిపి అభిప్రాయాన్ని ఇప్పటికే అనేకసార్లు కేంద్రానికి చెప్పినట్లు స్పష్టం చేశామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈరోజు అఖిలపక్ష సమావేశ వేదికగా మరోమారు దీనిని ప్రస్తావించాం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలనే కేంద్ర నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని, కనుక ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని అఖిలపక్షంలో కేంద్రప్రభుత్వాన్ని స్పష్టంగా చెప్పాం. నష్టాల్లో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించాలనేది బీజేపీ ప్రభుత్వ విధానం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో ఉన్న సంస్థ. లాభాల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలనే బీజేపీ ప్రభుత్వ నిర్ణయం చాలా తప్పు అనే విషయాన్ని మేం పదే పదే చెప్పాం. ఈ రోజు అఖిలపక్ష సమావేశం ద్వారా కేంద్రానికి మరోమారు దీనిని తెలియచేశాం. ఈ అంశాలన్నింటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున వైఎస్‌ఆర్‌సిపి ఎంపీలంతా పోరాటం చేయనున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

## బాబు స్లీపర్ సెల్స్‌కు స్క్రిప్ట్ పంపి డైరెక్షన్ చేసినా ఎవరూ పట్టించుకోరు

7వ పేజీ తరువాయి

జగన్‌పై అసూయ, ద్వేషం పెంచుకోవడం తప్ప ప్రజలు తమను ఎందుకు తిరస్కరించారో ఆత్మశోధన చేసుకోవడానికి టిడిపి సిద్ధపడటం లేదు. ప్రజాశ్రేయస్సు వదిలి సిఎం లక్ష్యంగా మౌళిక దాడులకు తెగబడటం వల్ల ఒనగూరేది ఏమి ఉండదు. గ్రామానికి పది మంది కొత్త కార్యకర్తలను తయారుచేసుకున్నా రాజకీయ పార్టీగా మనుగడ ఉండేదని విజయసాయిరెడ్డి అన్నారు.

**తాడే పాములై కరవడమంటే ఇదేనేమో**

ప్రభుత్వ సేవలను పేదల గుమ్మం వద్దకు చేరుస్తున్న వలంటీర్‌వ్యవస్థపై అనేక నిందలు మోపాయి టిడిపి దాని అనుంగు పక్షాలు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గినా వారి కడుపుమంట మాత్రం తగ్గలేదు. దీంతోకొత్త వర్గ మొదలై వంటోళ్ల సర్వేలుకు మరింత గౌరవం దక్కింది. ప్రజలు వారిని తమ సంరక్షకులుగా భావిస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు లోబడే అప్పు చేస్తోంది

7వ పేజీ తరువాయి

అప్పులపై దర్యాప్తు జరిపిస్తామని ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ దృష్టికి తీసుకువెళ్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేసి వ్యాఖ్యలపై స్పందిస్తూ జీవీఎంసీ ఆవరణలో మీడియా ప్రతినిధులు బుధవారం అమర్నాథ్‌ను ప్రశ్నించగా ఆయనపై విధంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రజా ఒకపక్క ప్రజా సంక్షేమాన్ని మరోపక్క రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తుందని దీనికి అవసరమైన మొత్తాన్ని నిబంధనలకు మేరకు వివిధ రూపాల్లో సేకరిస్తుందని చెప్పారు. తాము ఎవరికీ చెప్పకుండా చేసింది అప్పులు లెక్క లేకుండా తెచ్చిన మొత్తాన్ని దుబారా చేయడం లేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అప్పులకు లెక్క జమా లేదని ఆయన ఆరోపించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిజెపి కూడా భాగా ఆయనతో కలిసి ఉందని అప్పుడు బిజెపిలో ఉన్న చిన్నమ్మగారు చేసిన అప్పుల గురించి ఎందుకు అడగలేదని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి పైసాకి లెక్క చెబుతోందని అంటూ అధ్యక్షురాలిగా పురందేశ్వరి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏదో మాట్లాడాలి కాబట్టి జటుపటని వ్యాఖ్యలు చేస్తున్నారు. చిన్నమ్మ నిజాలు తెలుసుకుంటే మంచిదని అమర్నాథ్ హితవు పలికారు.

## గాజువాక నియోజవర్గం జగనన్న సురక్ష కార్యక్రమం

7వ పేజీ తరువాయి

వెలుగుల పరశురాముడు, జెసిఎస్ క్లస్టర్ ఇంచార్జి వానపల్లి రామచంద్రరాజు, వేగొ ఒడి శ్రీనివాసరావు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీవాణ్ పట్నాయక్ మాలాని శ్రీనివాసరావు, యోహాను పెంటారావు కన్వీనర్లు నిర్మల వరలక్ష్మి, బాలకృష్ణ రాజ్యలక్ష్మి వంటిక పరదేశి కాసిం ప్రసాద మూర్తి, దేవా, వర్మ, సాయి పండు వాలంటీర్లు, గృహ సారథులు ఆర్పీలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో వైసీపీదే విజయం

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే విజయం సాధించారని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్థాయి సంఘం ఎన్నికల్లో పాల్గొని ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ అయినా వైఎస్సార్‌సీపీకి పూర్తి మెజార్టీ ఉండని తెలుగుదేశం పార్టీకి ఎటువంటి మెజార్టీ లేనప్పటికి ఎన్నికలలో పోటీ చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎటువంటి ఎన్నికలైనా ఎప్పుడూ విజయాన్ని సాధిస్తుంది అన్నారు. స్థాయి సంఘంలో గెలుపొందిన అభ్యర్థులలో ఊరుకుటి నారాయణరావు కు 66వ వార్డు అక్రమాన్నీ పద్మకు 64, పీలా లక్ష్మీసౌజన్యకు 64, కోడిగుడ్ల పూర్ణిమకు 63, కంటిపాము కామేశ్వరికి 63, బల్ల లక్ష్మణరావు, 63, గుడ్ల పోలిరెడ్డి 62, ఉరుకూటి మహాలక్ష్మికి 62, వల్లా రజనీకి 61, భూపతిరాజు సుజాతకు 63 ఓట్లు, గుడ్ల విజయసాయిని 62 ఓట్లు వచ్చాయని కమిషనర్ తెలిపారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తున్నట్లు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు.

## విశాఖలో భార్యాభర్తల ఆత్మహత్య

7వ పేజీ తరువాయి

సంస్థకు డిపాజిట్ల కింద ముట్టజెప్పారు. రోజులు గడుస్తున్నా సదరు సంస్థ వారికి ఉద్యోగాలు ఇవ్వకపోగా... కట్టిన డిపాజిట్లు చెల్లించలేదు. ఉత్తరాంధ్ర ఉభయగోదావరి జిల్లాల్లో నిరుద్యోగులకు బురిడీ కొట్టించడంతో దంపతులకు నిరుద్యోగుల నుండి ఒత్తిడి వచ్చింది. నిరుద్యోగులకు తిరిగి చెల్లించాలు చేసే క్రమంలో భార్యాభర్తలు సొంత ఇంటిని కూడా అమ్ముకున్నారు. అయినప్పటికీ బాధితుల సంఖ్య పెరిగిపోవడంతో వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో పెద్ద ఎత్తున వారిపై బాధితులు రకరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆగస్టు 20న బాధితులకు చెల్లింపులు చేస్తామని రకరకాల పోలీసులు ఎదుట భార్యాభర్తలు ఎంపికే ప్రసాద్, రాజరాజేశ్వరిలు బైండోవర్ అయ్యారు. ఇదిలా వుండగా దంపతులకు నిధుల సమకూరకపోవడంతో మనస్తాపానికి గుర్రై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పీఎంపాలెం సిఐ వై.రామకృష్ణ నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా వుండగా కృష్ణ ప్రసాద్, రాజరాజేశ్వరిల మృతి వార్త తెలుసుకున్న స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ బాధితులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## రావణాసుర జీ తెలుగులో..

ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త

రవితేజ నటించిన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. హీరో రవితేజ క్రేజీ దాయర్ రవీంద్రగా మెప్పించిన రావణాసుర జూలై 23 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని తెలిపారు.

# ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు 222 పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి



దేవీపట్నం, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు పేట తహాశీల్దార్ కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యి పూడిపల్లి నిర్వాసితులకు పట్టాలు అందజేశారు. అదేవిధంగా ఇంకా ఎవరికైనా పట్టాలు చిన్నచిన్న టెక్నికల్ ప్రాబ్లం కారణంగా ఆగిపోయి ఉంటే వాళ్లు మరేమీ అధైర్య పడవద్దని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు సమయం పట్టిన పట్టాలు అందజేసే బాధ్యత మాధని ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి చెప్పారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన గిరిజనులు, గిరిజనేతలు అర్హులందరికీ న్యాయం చేస్తామని సభ ముఖంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా రావలసిన నిధులు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి పరిష్కారం చేస్తామని వివరించారు. పలువురు పూడిపల్లి లబ్ధిదారులు ఎమ్మెల్సీ అనంతబాబుకు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, అధికారులకు ఈ సభా ప్రాంగణంలో పలు సమస్యలు క్లుప్తంగా వివరించడంతో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ అధికారికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఫోన్ చేసి సమస్య అడగడంతో కొన్ని సమస్యలు కోర్టులో జరుగుతున్నాయని అవి జరిగిన వెంటనే మిగతా వాళ్ళకి కూడా న్యాయం చేస్తామని వివరించారు. గుడి బడి అంగన్వాడి స్కూలు అన్నీ కూడా మా కాలనీలోనే నిర్మించాలని లబ్ధిదారులు కోరారు. అదేవిధంగా ఇందుకూరుపేట గ్రామానికి చెందిన శానాపతి సత్తిబాబు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధనలక్ష్మి ధైర్యం చెప్పారు. అనంతరం పెనికిలపాడు కాలనీలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెడ్‌పిటిసి సిరసం సత్యవేణి పెద్దబ్బాయి దొర, ఎంపీపీ కుంజం మురళి, మండల కన్వీనర్ కందుల బాబ్జి, గండి పోశమ్మ ఆలయం కమిటీ చైర్మన్ కట్టా సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, సర్పంచ్‌లు కలుం నర్సయ్యమ్మ, కోసు లక్ష్మణ్ కారం కృష్ణ బాబు, కోమలి ప్రసాద్, బండారు శివరామకృష్ణ, జీడి రామారావు, ఆకుల లక్ష్మణరావు, వంగూరు పోశమ్మ, బండారు రమేష్, బుడ్డిగ శ్రీను, గొర్రెల గంగాధర్, మండల నాయకులు, కార్యకర్తలు, ఐసిడిఎస్ అధికారి సంధ్యారాణి, తహాశీల్దార్ సత్యనారాయణ, డి టి రామకృష్ణ, ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి, విద్యుత్ శాఖ ఏఈ దొరబాబు, ఏపీవో, ఏపీఎన్, లబ్ధిదారులు, కొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలతో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జ్ఞానవేణి సమావేశం



యలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

యలమంచిలి తహాశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో బుధవారం నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జ్ఞానవేణి సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 21వ తారీకు నుండి ప్రతి వార్డులోని ఇంటింటికి వెళ్లి వాటర్ నమోదు క్షుణ్ణంగా పరిశీలిస్తారని దీనికి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారి జ్ఞానవేని మాట్లాడుతూ ఓటర్ నమోదులో పరిశీలించుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీలు విధిగా ప్రతీదీ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. తహసిల్దార్ రాణి అమ్మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్య దొర మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి నుండి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నగుమ్ములూరులో జగనన్న సురక్ష.. లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ



ఎస్.రాయవరం, జూలై 19, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం చిన్నగుమ్ములూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్దిదారులకు ధృవ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు చేపట్టడమే ఈ జగనన్న సురక్ష పథకం ముఖ్యోద్దేశమని, గ్రామస్తుల్లో ఎవరైనా ఇప్పటికి అర్హులై ఉండి పథకాలు అందని వారు ఉంటే ఈ జగనన్న సురక్ష పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామచంద్రమూర్తి, జడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ గాడి అప్పల నరసింహ, పంచాయితీ కార్యదర్శి కళ్యాణి,వైసీపీ నాయకులు కొణతాల శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి...



నక్కపల్లి, జూలై 19, ప్రభాతవార్త

మండలంలోని గుడిచర్ల జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి బైక్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన.! మండలంలోని వేంపాడుకు చెందిన కల్లేపల్లి సుబ్రహ్మణ్యం రాజు (51) కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపో నందు డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మంగళవారం పని ముగించుకుని స్వగ్రామైన వేంపాడు తన బైక్‌పై వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడక్కడ మృతి చెందాడు. ఎస్సై శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి : వంగలపూడి అనిత



నక్కపల్లి, జూలై 19, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన నక్కపల్లి మండలం టీడీపీ బూత్ కన్వీనర్‌లు సమావేశం మంగళవారం ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత హాజరై ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ శిక్షణ కేంద్రం నిర్వహించారు. అనిత మాట్లాడుతూ జూలై 21 నుండి ఎలక్షన్ కమిషన్ నిర్వహించే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో బూత్ ఇంచార్జీలు అందరూ బిఎల్‌ఓతో కలిసి పాల్గొని ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారి ఓట్లను ఏ విధంగా తొలగించాలని అలాగే కొత్తగా నమోదు చేసుకునే ఓట్లను ఏ విధంగా నమోదు చేసుకోవాలి అన్నది క్లుప్తంగా వివరించారు. ఈ మేరకు హౌస్ మ్యాపింగ్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకోవాలని చెప్పారు. కుటుంబ సాధికార సారథులను ఏ విధంగా నియమించు కోవాలనేది వివరించారు. ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు. క్లస్టర్ ఇన్‌చార్జి కొప్పిశెట్టి బుజ్జి అయినంపూడి అప్పలరాజు, వెలగా శ్రీనివాస్ రావు, గోసల చిన తాతారావు, దార్లకృష్ణ, అడ్డురి లోవరాజు, పేదిరెడ్డి రమేష్, ప్రగడ వీరబాబు, గింజల శ్రీను, పిక్కి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చందనాడ దళితుల భూములకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం డిమాండ్



నక్కపల్లి, జూలై 19, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం, చందనాడ దళితులకు చెందిన గుళ్ళ బట్టీల భూములను, డీ-ఫారం భూములను ప్రభుత్వం వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటుకు ఈ భూములు సేకరిస్తున్నారు. ఈ భూములకు వెంటనే దళితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, స్థానికులు పెదపూడి రమణ, యేడిద సన్యాసి, యేడిద మన్నియ్య, యేసు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా వరదలు పట్ల అప్రమత్తంగా ఉన్నాం...

## 15 రోజులు కిందటే అధికారులతో చర్చించాం -అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం : అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



పాడేరు, జూలై 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉధృతంగా కురుస్తున్న వర్షాలకు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది జూలై 9న శబరి నది ఉప్పొంగి చింతూరు ప్రాంతం అంతా జలమయమై, అనేక గ్రామాలు నీట మునిగాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి అక్కడ ప్రజలకు పునరావాసం కల్పించిందని తెలియజేశారు. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ముందుగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను అల్లూరి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించానని అమర్నాథ్ చెప్పారు. అల్లూరి జిల్లాకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా రంగం సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. వరద ఉధృతి పెరిగినా, అల్లూరు జిల్లా ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండాఅన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. వైద్య సిబ్బందిని, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం చేశామని ఆయన తెలియజేశారు. గత ఏడాది వరద ఉగ్ర రూపం దాల్చినా, ఏ ఒక్కరు చనిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, ఆ తర్వాత వరదల్లో నష్టపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించింది అన్న విషయాన్నిమంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.



కడప ప్రాంతంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను చైర్మన్ కమిటీ పరిశీలిస్తున్న సందర్భంలో కమిటీతోపాటు ఆ సంస్థ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ పర్యటనలో ఉన్న దృశ్యం. నక్కపల్లి, ప్రభాతవార్త

# ఎమ్మెల్యే గొల్ల బాబురావును ఘనంగా సత్కరించిన గ్రామస్తులు



నక్కపల్లి, జూలై 19, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద బోధిగలం సచివాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావును ఆ సచివాలయ ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. వైకాపా సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ ఎస్కే మునిషా బేగం, గొర్ల విజయలక్ష్మి, ఎంపిటిసి గొర్ల దుర్గ, గొర్ల నాగప్పరాజులతోపాటు పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఉప తహశీల్దార్ నీరజ లతో పాటు పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సొరకాసులు గోవిందు, కులందాసు నానాజీ పలువురు మండల స్థాయి అధికారులు ఎన్.నరేష్ కృష్ణ రాజు సచివాలయ కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.

# పథకాలు ఉపయోగించుకోండి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, జూలై 19, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని నక్కపల్లి, పెద్ద దొడ్డిగల్లు సచివాలయం పరిధిలో బుధవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఈవో పిఓపిఆర్డి వెంకటనారాయణ, ఉప తహశీల్దార్ నీరజల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకున్న ధృవపత్రాల లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. నక్కపల్లిలో సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్యాలయం చుట్టూ తిరగకుండా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల ధృవపత్రాలను ఉచితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. సర్పంచులు ఎస్.కె బేగం, గొర్ల విజయలక్ష్మి, ఎంపీటీసీ గొర్లదుర్గ, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సురకాసులు గోవిందు, వార్డు సభ్యులు కొలనాటి దుర్గా ప్రసాద్, గొడుగులు బంగారు రాజు, కర్రి బాబ్జి, సురేష్, అల్లాడ కొండబాబు, కురందాసు నానాజీ, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొనగా కార్యదర్శులు సంఘం నాయకులు మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను ఉన్నారు.

# నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అప్పన్నబాబు బాధ్యతలు స్వీకరణ



ఎస్.రాయవరం, జూలై 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన గంటాడ అప్పన్నబాబు బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఇప్పటివరకు పనిచేసిన సీఐగా విధులు నిర్వహించిన వి.నారాయణరావు నుంచి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అప్పన బాబు స్థానిక విలేకరులతో బుధవారం మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు, పక్కదారి పడుతున్న యువతను సక్రమమైన మార్గంలో పెట్టేందుకు, రాత్రి సమయాల్లో గస్తీ పెంచేందుకు, అన్ని గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో ద్వారా నేరాల నియంత్రణకు చైతన్య పరిచేటట్లు కృషి చేస్తానని, అందరు భాగస్వామ్యంతో ముందడుగు వేస్తానని, ప్రజల సహకరించాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన అప్పనను సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఐలు శిరీష, ప్రసాద్, నర్సింగరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రూప్-1 మెయిన్స్‌లో సత్తా సాటిన గిరిపుత్రికలు



పాడేరు, జూలై 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్‌లో ముగ్గురు గిరిజన పుత్రికలు మరోసారి సత్తా చాటారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 12 మంది అర్హత సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం విధితమే. వారిలో ముగ్గురు ఇటీవల జరిగిన మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో 21వ సెంచరీ శిక్షణా సంస్థ ద్వారా వేపగుంట వైటీసీలో సివిల్స్ సర్వీసెస్ పరీక్షలకు తర్ఫీదు అందించారు. వీరిలో చిట్టిపులి జీవన, నవ్యసాయి గౌరి, వెంకట సత్య కీర్తి మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూకు ఎంపికైన విద్యార్థులకు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, 21వ సెంచరీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అధినేత ధరణి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగలకు తాట తీశారు

7వ పేజీ తరువాయి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సౌత్ క్రైమ్స్‌సిఐ సూర్యనారాయణ తన సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. సదరు బృందం, తమ దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరచి, ముద్దాయిల గురించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈమేరకు ఈ నెల 18న గిరిజా కాలనీ, దయాల్‌నగర్, పెదగంట్యాడ వద్ద నేరస్తులు ఆశనాల శామ్యూల్, ఆశనాల సురేష్‌లను అరెస్ట్ చేసి, దొంగ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. వీరిద్దరూ అన్నదమ్ములుగాను పాత నేరస్తులు గాను పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు శామ్యులు మీద గాజువాక, న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 12 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయి. రెండో నిందితుడు సురేష్ మీద కూడా గాజువాక, న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో సుమారు 10 కేసులు ఉన్నాయి. వీరిద్దరి మీద న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్‌లు కూడా నడుస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నేరస్తులను అరెస్ట్ చేయడంలో ప్రతిభకనబర్చిన అధికారులను, సిబ్బందిని సిటీ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ అభినందించారు.

**లారీలు ఆపి దోపిడీ చేసిన ముఠా అరెస్ట్**

లారీలు ఆపి దోపిడీ చేసిన ముఠాను ఎయిర్పోర్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన బండా లింగస్వామి ఈనెల 14వ తేదీ రాత్రి 9 గంటలకు ఒడిశా స్టేట్ నవరంగపూర్ ఊరు నుంచి తారు లోడ్ కొరకు తన లారీని తీసుకుని హెచ్పీసీఎల్ లోడింగ్ కొరకు బయలుదేరి వచ్చాడు. ఈమేరకు ఎయిర్పోర్ట్ జంక్షన్ దాటి రెండో కల్వర్టు చేరుకొనే సరికి వద్ద కొంతమంది కుర్రవాళ్ళు రెండు బైకులు, ఒక డియో బండితో అతడి లారీ ముందుకు వచ్చి తన లారీని ఆపి రూ.500లు అడిగారు. ఇవ్వకపోవడంతో బెదిరించి దాడి చేసి అతని నుంచి రూ. 2వేలు, సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. అలాగే మరో లారీ డ్రైవర్ జయశంకర్ బెదిరించి ఫోన్, డబ్బులు, డ్రైవింగ్ లైసెన్స్, డీజిల్ కార్డు తీసుకొని పరారయ్యారు. దీంతో బాధితుడు ఎయిర్‌పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెస్ట్ క్రైమ్స్ ఇన్‌చార్జి సిఐ సూర్యనారాయణ సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ఈమేరకు 19న ఉదయం 6 గంటలకు కైలాసపురం, డిఎల్బీ పోర్ట్ గ్రౌండ్ వద్ద నేరస్తులు కంచరపాలెంకు చెందిన ఎర్రిపిల్లి సురేష్ (19), పోలవరపు లక్ష్మణ్ (18), వాసుపల్లి నాగేంద్ర కుమార్ (18)లతో పాటుగా నలుగురు బాలురులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి దొంగ సొత్తుతో పాటుగా నేరానికి ఉపయోగించిన 3 మోటార్ సైకిళ్లను, ఒక వెదురు కర్రను స్వాధీనం చేసుకున్నారు.

**ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం... ముఠాను మారి దోపిడీ :**

ముగ్గురు ముద్దాయిలు, నలుగురు జువెనైల్‌లు చెడు అలవాట్లుకు, జల్సాలకు అలవాటుపడి, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒకరితో ఒకరి పరిచయాలు ఏర్పరచుకొని, వారి చెడు అలవాట్లు తీర్చుకోవడానికి అవసరమైన డబ్బులు కోసం, నేరాలు చేయడం ప్రారంభించారు. వీరందరూ నైట్ ఔట్స్ అనే కొత్త రకం అలవాటు నేర్చుకొని, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒకరికి ఒకరు మెసేజ్లు పంపుకొని, అందరూ డిఎల్బీ పోర్ట్ గ్రౌండ్‌లో సమావేశమై, ఆ తర్వాత అందరూ కలిసి మోటార్ సైకిళ్లపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ అర్ధరాత్రి వరకు బీచ్‌రోడ్డులో తిరుగుతూ, అర్ధరాత్రి దాటిన తర్వాత, సిటీ శివారు ప్రాంతాల్లో హైవే రోడ్లపై మాటువేసి, నెమ్మదిగా వెళ్తున్న లారీలను టార్గెట్ చేసి, ముఖ్యంగా బయట రాష్ట్రాల నుంచి వచ్చిన లారీలను టార్గెట్ చేసి, వాటిని అడ్డగించి, సదరు లారీ డ్రైవర్ల వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేసి డబ్బులు, సెల్‌ఫోన్‌లు లాక్కుంటారు. డబ్బులు ఇవ్వకపోతే లారీ అద్దాలు రాయితో పగలగొడతామని బెదిరించి, కర్రలతో కొట్టి చంపుతామని వారి దగ్గర నుంచి బలవంతంగా డబ్బులు లాక్కుంటారు. అయినప్పటికీ ఇవ్వకపోతే వారిని తీవ్రంగా గాయపరుస్తారు. వారి చెడు అలవాట్లకు డబ్బులు కోసం, నగర శివారు హైవే రోడ్లో నిర్మానుష ప్రాంతాల దగ్గర కాపలా కాసి, లారీలను ఆపి, సదరు లారీ డ్రైవర్‌లకు కత్తి, మారణ ఆయుధాలు చూపించి వారి దగ్గర డబ్బులు, సెల్‌ఫోన్లను లాక్కోవడం ఇవ్వకపోతే డ్రైవర్లను కొట్టడం వీళ్ళ ప్రవృత్తి.

**16 కేసుల్లో చోరీ సొత్తు స్వాధీనం**

విశాఖ నగరంలోని 16 చోరీ కేసుల్లో బంగారు నగలను పోలీసులు రికవరీ చేశారు. చెల్లా జౌశ్వ అమిత్‌కుమార్ పెందుర్తి పీఎస్‌లోని ఆకాశపు విజయలక్ష్మి ఇంట్లో దొంగతనం చేసి అరెస్ట్ అయ్యాడు. ఈమేరకు అతనిని ఈనెల 14న పోలీస్ కస్టడీపై తీసుకుని వచ్చి విచారించగా, తాను విశాఖపట్నం సిటీ లిమిట్స్‌లో సుమారు 16 ఇంటి దొ ంగతనాలు చేసినట్టు పోలీసులకు తెలిపాడు. దొంగిలించిన వస్తువులలో కొన్ని అమ్మివేసి ఇచ్చిన డబ్బులు ఖర్చు చేసినట్టు, మిగిలిన బంగారు వస్తువులు దేవి జువెలర్స్ షాప్ ఓనర్ కొలగట్ల రామచంద్రరావు వద్ద తాకట్టు పెట్టినట్టు తెలియజేశాడు. ఈమేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెస్ట్ క్రైమ్స్ ఇన్‌చార్జి సిఐ సూర్యనారాయణ సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి 402 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశారు. ముద్దాయిని తిరిగి జుడీష్యల్ కస్టడీకి పంపించారు. ముద్దాయి ఇదివరకు హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, విశాఖపట్న జిల్లాలో మొత్తం 52 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయి. ఇతడు హైదరాబాద్ ఏరియాకు చెందినవాడు ఇతడిపై హైదరాబాద్ కుసాయిగూడ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ ఉంది.

# వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది

7వ పేజీ తరువాయి

పోయింది. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. టిడిపి వాళ్లకైతే ఒక న్యాయం వైసీపీ వాళ్ళకి అయితే ఒక న్యాయమా అని ప్రశ్నించారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టం తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది శూన్యం అని ఎద్దేవా చేశారు రాష్ట్ర తెలుగు మహిళాఅధ్యక్షురాలు అనితపై అసభ్యకరంగా సోషల్ మీడియా లో పోస్టులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధ అనంతలక్ష్మి దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, తెలుగు మహిళా పార్లమెంట్ కార్యదర్శి గనగళ్ళ సత్యవతి, గాయిత్రి ఫణికుమారి, పుక్కెళ్ళ రాజేశ్వరి, ఏ శైలజ రామలక్ష్మి, సునీత, నూకవేణి, ఈశ్వరమ్మ, వెంకటలక్ష్మిదేవి, కార్యకర్తలు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించండి



వేపాడ, జూలై 19, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలో జీరోతో ఉన్న ఓటర్లకు నూతన డోర్ నెంబర్లు కేటాయించాలని నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల తహశీల్దార్ ప్రసన్నకుమార్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంత వరకు ఓటర్ల జాబితాలో డోర్ నెంబర్ లేకుండా జీరో జీరో అని నమోదైన ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా డోర్ నెంబర్‌ను వేయాలని బిఎల్ఒలను ఆదేశించారు. అలాగే కేంద్ర ఎన్నికల సంఘం ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారుకు అన్ని చర్యలు చేపడుతున్నందున గ్రామస్థాయిలో తప్పులు, పేర్లు తప్పులు పడినా, ఆధార్ నెంబర్లు, ఫోన్ నెంబర్లు, పొటో మార్పులు ఉంటే సవరించాలని సూచించారు.

## ఇంటిగ్రేషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి కోళ్ల

కొత్తవలస, జూలై 19, ప్రభాతవార్త



శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో బుధవారం కొత్తవలస మండలంలో ఉన్న 68 పోలింగ్ కేంద్రాల బూత్ కన్వీనర్లుకి కొత్తవలస మండల పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేషన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గంలో ఓటరు వెరిఫికేషన్ 99శాతం, ఐడెంటిఫికేషన 80శాతం మాత్రమే పూర్తయిందన్నారు. మిగిలిన ఒకటి 20శాతం పూర్తి చేయాల్సిన బాధ్యత బూత్ కన్వీ నర్లుపై ఉందన్నారు. దీనికి సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వీలైనంత త్వరగా శతశాతం ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా బూత్ కన్వీనర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ఆఫ్ లైన్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని జులై నుంచి ఆగస్టు వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వస్తారని, వారితో పాటు, టీడీపీ తరపున ఎస్.కోట నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలో ఏర్పాటైన బూత్ కన్వీనర్లు వెళ్ళాలన్నారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో ఎక్కడైనా డబుల్ ఎంట్రీ ఉన్నా, వలసవెళ్ళినా, మరణించిన వారు ఉన్నా, తప్పుడు ఓటర్లు ఉన్నా సంబంధిత బూత్‌లెవెల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్ళాలని బూత్ కన్వీనర్లుకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జి చెక్కా కిరణ్‌కుమార్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కల్యాణ్, ఓటరు వెరిఫికేషన మీద భూమిరెడ్డి మోహన్‌రాజు, టీడీపీ విశాఖ పార్లమెంటరీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికారి ప్రతినిధి కోళ్ళ వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లపు సూరి బాబు, కొత్తవలస మండల పార్ట ప్రధాన కార్యదర్శి కనకల శివ, వీరభద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకట రత్నాజీ, టీడీపీ రాస్రట అయ్యారక సాధికార సమితి కన్వీనరు బంగారు రమేష్, టీడీపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పొలమర శెట్టి శ్రీనివాసరావు, టీడీపీ విశాఖ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, టీడీపీ విశాఖ పార్లమెంటరీ తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, కొత్తవలస మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ కర్రి సూర్య నూకరాజు, టీడీపీ సీనియర్ నాయకులు గొంప దుర్గ ఉమేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు తొలగించే ముందు నోటీసు ఇవ్వాలి : జాయింట్ కలక్టరేట్ మయూర్ అశోక్



విజయనగరం, జూలై 19, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా నుంచి ఎవరైనా ఓటు తొలగించే ముందు తప్పనిసరిగా నోటీసు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మరణించిన ఓటర్ల పేరల్‌ను కూడా సంబంధిత కుటుంబానికి నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే తొలగించాలని స్పష్టం చేశారు. ఇచ్చిన నోటీసులను,దరఖాస్తులను తప్పనిసరిగా ఫైల్ చేయాలని సూచించారు. విజయనగరం నియోజకవర్గంలోని బూత్‌స్థాయి అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జె.సి మయూర్ అశోక మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఒలదే కీలకపాత్ర అన్నారు. వీరు నేరుగా ఎన్నికల కమీషన్‌కు జవాబుదారీ అని స్పష్టం చేశారు. కమీషన్ నిబంధనలను తూచ తప్పకుండా అమలు చేయాలని, వాటికి అనుగుణంగా ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యుల ఓట్లలన్నీ ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని యువ ఓటర్లకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ప్రతీ ఓటరకు ఖచ్చితమైన చిరునామా, డోర్ నెంబర్ ఉండాలని, దీనికి అనుగుణంగా ఓటర్ల జాబితాలను సవరించాలని చెప్పారు. ఈ నెల 21 నుంచి ప్రారంభించనున్న ఇంటింటి సర్వే సమగ్రంగా నిర్వహించాలని ప్రతీ ఇంటికి వెళ్ళి వివరాలను నమోదు చేయాలని జేసి ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇఆర్ఒ, ఎస్‌డిసి సూర్యనారాయణ, తహశీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎన్నికల డిటిలు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

## ప్రయారిటీ భవనాలన్నీ సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, జూలై 19, ప్రభాతవార్త




ప్రభుత్వ ప్రయారిటీ భవనాలపై సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్‌క్లినిక్ నిర్మాణాలు సెప్టెంబర్ 15 నాటికి ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 30 నుంచి ఈ భవనాల నుండే కార్యాలయాలు పని చేయాలని స్పష్టం చేశారు. లక్ష్యాలను చేరని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్టేజి అప్డేషన్ చేయాలని, పురోగతి కనబడాలని సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఎంపిడిఓలు, డిఈలు, ఎఇలతో ప్రయారిటీ భవనాల పురోగతిపై మండల వారీగా భవనాల వారీగా సమీక్షించారు. గతంలో బిల్లులు చెల్లింపులు కాలేదని ఆలస్యం అయ్యాయని చెప్పేవారని, ప్రస్తుతం బిల్లులన్నీ పెండింగ్ లేకుండా చెల్లించడం జరిగిందని, ప్రతి మండలం నుండి లక్ష్యాలను సమర్పించాలని వారి కార్యాచరణ ప్రణాళికను, టైంలైన్లను చెప్పాలని, చెప్పిన గడువులోగా పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెల్లింపులు మొత్తం జరిగినా పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ప్రశ్నించారు. ఏజెన్సీలతో మాట్లాడి ఎప్పటికి పూర్తి చేస్తారో టైం లైన్ తీసుకొని, వారితో నిరంతరం పని చేయించాలని అన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెల్లింపులు మొత్తం జరిగిన పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ప్రశ్నించారు. ఏజెన్సీలతో మాట్లాడి ఎప్పటికి పూర్తి చేస్తారో టైం లైన్ తీసుకొని వారితో నిరంతరం పని చేయించాలని అన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన భవనాలను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్లో కంప్లీషన్ అని పెట్టారని భవనం ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. భవనాలన్నిటిని పూర్తి చేయడానికి ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ, తలుపులు, కిటికీలు అన్నీ పూర్తయిన తరువాత కంప్లీషన్‌లో అప్డేట్ చేయాలన్నారు.పూర్తి చేయకుండా అప్డేట్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.బిల్లులను వెంటనే అప్డేట్ చేయాలని, ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఎస్.ఈ పంచాయతీరాజ్ ప్రతి రోజు ప్రోగ్రెస్‌ను సమీక్షించాలని, వారానికి ఒకసారి పూర్తి నివేదిక,ఖర్చు చేసిన నిధుల వివరాలను తనకు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని మెటీరియల్ కొరతలేకుండా చూడాలని సూచించారు. వ్యవసాయ పనులు మొదలైనందున రైతుభరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు నిల్వ చేసుకునేలా స్థలం అవసరమౌతుందని, ఆర్.బికెలపై దృష్టి పెట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టిన పనులకు సంబంధించి ఎమ్మెల్యే సభ్యులతో చేర్చిస్తూ వెంటనే మొదలు పెట్టాలని, అలాగే వాటి బిల్లులను అప్లోడ్ చేయాలని తెలిపారు.

### నాన్ ప్రయారిటీ పనులకు ఒక్కో మండలానికి రూ.60 లక్షల నిధులు

నాన్ ప్రయారిటీ పనులకు సంబంధించి ఒక్కో మండలానికి ఉపాధి హామీ నిధులతో 60 లక్షల వరకు ఖర్చు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆ పనులకు కూడా రెండు రోజుల్లో ప్రతిపాదనలను పంపించాలని ఎంపిడిఒలకు సూచించారు. ఈ నిధులతో సిసి రోడ్లు, బి.టి రోడ్లు, డ్రైనేజీలు చేపట్టవచ్చని తెలిపారు. ఎక్కడెక్కడ అవసరం ఉందో గ్రామ సభలను నిర్వహించి, ప్రజాప్రతినిధుల సిఫార్సులతో వెంటనే ప్రతిపాదనలను పంపాలని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ సీఈఒ రాజకుమార్, సిపిఒ బాలాజీ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజా, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఇ ఉమామహేశ్వర్, పంచాయతీరాజ్ ఎస్.ఇ గుప్తా, డిఎస్‌డబ్ల్యు జిల్లా కోఆర్డినేటర్ నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా నిర్దేశించిన వ్యాపార లక్ష్యాలను పూర్తి చేయాలి

### ఆప్కాబ్ సీజీఎం రామచంద్రయ్య ఆదేశం

విజయనగరం కార్పొరేషన్, జూలై 19, ప్రభాతవార్త



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ద్వారా నిర్దేశించిన మేరకు ఈ ఏడాది 2,500 కోట్ల రూపాయల వ్యాపారలావాదేవీలను పూర్తి చేయాలని ఆప్కాబ్ చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) బి.రామచంద్రయ్య ఆదేశించారు. చీఫ్ జనరల్ మేనేజర్ పదోన్నతి పొందిన రామచంద్రయ్య మొదటిసారిగా విజయనగరం వచ్చారు. ఈ సందర్భంగా డీసీసీబీ సమావేశ మందిరంలో సీనియర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు వ్యాపార లావాదేవీలను విస్తృతం చేయాలన్నారు. వ్యాపారాభివృద్ధికి కోసం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో రైతాంగానికి మెరుగైన సేవలను అందించడంతో పాటు బ్రాంచిల ద్వారా ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు కార్యకలాపాలను నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎటువంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా ఆర్థిక లావాదేవీలు, వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు సీనియర్ అధికారులు, నోడల్ అధికారులు తనిఖీలు నిర్వహించి బ్యాంకుల పనితీరును మరింత మెరుగుపరచాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్దన, ఇన్చార్జ్ జీఎం, డీసీసీబీ ఓఎస్డీ జి.ఎస్.ఎన్.రాజు, డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్లు కె.వి.వి.ఆర్.ఎస్ సత్యనారాయణ (నాని), చిప్పాడ ఉమామహేశ్వర రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు బి.ఎస్.ఎస్. ప్రసాద్, పి.వి.రమణ, పి.రామ్మోహన్, పి.వి.ఎస్. రామారావు, ఎం.రామకృష్ణ, పి.వి.ఎస్.రామారావు, అరసాడ శ్రీనివాసులునాయుడు, సహకార సంఘాల డెవలప్మెంట్ సెల్ రిసోర్స్ పర్సన్ కొట్టక్కి రామానంద పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌గా చినరామునాయుడు

### ఏడుగురు సభ్యుల కమిటీ కొనసాగింపు -చైర్మన్ పదవిని ఆశించిన చనమల్లుకు నిరాశ



విజయనగరం కార్పొరేషన్, జూలై 19, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా వేచలపు వెంకట చినరామునాయుడుతో పాటు మిగతా సభ్యుల పదవి కాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా చినరామునాయుడు కమిటీ సభ్యులుగా పాండ్రంకి సంజీవి, చనమల్ల వెంకటరమణ,అంబటి రాధ, లోలుగు నారాయణరావు, శివుకు కాంతరావు, బోని అప్పలాయుడుల పదవి కాలాన్ని పొడిగించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం తదుపరి పదవి కాలం పొడిగించడం గాని, ఎన్నికలు వచ్చేవరకు గాని కమిటీ కొనసాగింపు ఉంటుందని పేర్కొంది. డీసీసీబీ చైర్మన్ మారుతారని జోరుగా, హోరుగా ప్రచారం జరిగినప్పటికీ చినరామునాయుడునే ప్రభుత్వం కొనసాగించింది. వివాదరహితుడిగా పేరు సంపాదించుకున్న చినరామునాయుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీచైర్మన్ మజ్జిశ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఈ పదవి కోసం ఆశించిన నెల్లిమర్ల మండలానికి చెందిన డీసీసీబీ పాలకవర్గ సభ్యుడు చనమల్లు వెంకటరమణకు నిరాశే ఎదురైంది. ఈయనకు డీసీసీబీ చైర్మన్ పదవి ఇస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. మొదట్లో కాంగ్రెస్‌పార్టీ, ఆ తరువాత వైఎస్సార్ పార్టీలో సీనియర్ నాయకుడిగా వ్యవహరిస్తున్న వెంకటరమణకు ఈ పదవి రాకపోవడం పట్ల అసంతృప్తి చెందుతున్నట్లు తెలిసింది. చైర్మన్ పదవి కోసం చాలా ఏళ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆయనకు పదవి దక్కక పోవడం పట్ల నిరాశతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేసిన ఆయన చాలా ఏళ్ల నుంచి డీసీసీబీ పాలకవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

## మహిళలపై దాడులకు నిరసనగా టీడీపీ ర్యాలీ



విజయనగరం కార్పొరేషన్, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులపై నిరసనగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పైడితల్లమ్మవారి కోవెలలో పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి కోవెల నుంచి గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి కోవెల వరకు ర్యాలీ జరిగింది. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహలక్ష్మి మాట్లాడు తూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలపై దాడులు, హింసకు పాల్పడిన వారిపై వైకాపా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అక్కచెల్లమ్మలంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో 49వ వార్డు కార్పొరేటర్ కర్రోతు రాధామణి, టీడీపీ మహిళా నాయకులు పత్తిగుళ్ల సూర్యకుమారి, కొర్నాన రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ స్తంభించడంతో వినియోగదారుల ఇక్కట్లు

గుమ్మలక్ష్మీపురం, జూలై 19, ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతంలోని గత రెండు రోజులుగా బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ తరచూ స్తంభించుకోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ నెట్‌వర్క్‌లో సిగ్నిల్ తరుచూ నిలిచిపోవడంతో పాటు వాయిస్ బ్రేకింగ్ అవుతుండటంతో వినియోగదారులు ఇక్కట్లు పడుతున్నారు. దీని కారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో బిఎస్ఎన్ఎల్ ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో ప్రభుత్వ కార్యక లాపాలు స్తంభించుకుపోతున్నాయని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అలాగే వినియో గదారులు దూరప్రాంతాలకు సమాచార రాకపోకలు నిలిచిపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు వేరే నెట్‌వర్క్ ఆశ్రయించి తమ సమాచార రాకపోకలకు కొనసాగిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగు పరచాలని వినియోగదారులు కోరుతున్నారు.

## దేవుడా జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించు : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, జూలై 19, ప్రభాతవార్త



దేవుడా రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్దుని ప్రసాదించాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో సీఎం జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోళ్ళ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగేళ్ళ వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ చూసినా ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని రోజుకు యాభై మందిపై అత్యాచారాలు జరుగుతున్నాయని అందుకు మిగిలిన వైసిపి ఏడాది పాలనలో మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ కోళ్ల లలితకుమారి అమ్మవారిని ప్రార్థించారు. మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల కార్యదర్శి జీఎస్ నాయుడు, ఐటిడిపి కార్యదర్శి సి.హెచ్.కిరణ్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై ఉప ముఖ్యమంత్రికి వినతి

సాలూరు, జూలై 19, ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గ కేంద్రం ఉన్న సమస్యలపై అధికారులతో సమీక్ష జరిపి వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు గిరిజన సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు. బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వెళ్ళి పలు సమస్యలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిర్మాణమైన రైతుబజార్‌ను వెంటనే వాడుకులోకి తేవాలని, టమాటా రేటు కేజి 150 రూపాయలు ఉందని పౌరసరఫరా ద్వారా రైతుబజార్‌లో 50 రూపాయలకే అందించాలని కోరారు. అంతేకాకుండా శాఖ గ్రంథాలయం అనేక ఏళ్లుగా అద్దె భవనంలో ఉందని అలాగే ప్రభుత్వ ఐటిఐ కూడా అనేక సంవత్సరాలుగా అద్దెభవనంలో ఉంటుందని అందువల్ల ప్రభుత్వ స్థం ఇప్పించి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అనేక సమస్యలు తెలియజేసి పరిష్కరించాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు, ఎం.శ్రీనివాసరావు, సీదరపు అప్పారావు, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.



## మెనూ సక్రమంగా అమలు చేయాలి

కురుపాం, జూలై 19, ప్రభాతవార్త

వసతి గృహంలో కొత్త మెనూను సక్రమంగా అమలు చేయాలని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ఎటిడబ్ల్యూఒ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో డిడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త మోనూను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఎటిడబ్ల్యూఒ చంద్రబాబు, ఎఎంఒ బి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## నవధాన్యాల పొలాల పరిశీలన

గరుగుబిల్లి, జూలై 19, ప్రభాతవార్త



నాగూరు క్లస్టర్ దత్తివలస గ్రామంలో రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర్, పార్వతీపురం డిపిఎం షణ్ముఖరాజు నవధాన్యాలు వేసిన పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. పిఎండిఎస్ వేయడం వల్ల కలుపు నివారణ ఎరువులు ఖర్చు తగ్గుతుందన్నారు. భూమిలో సేంద్రీయకర్బన శాతం పెరుగుతుందన్నారు. వరి, కూరగాయల పంటలకు వచ్చే తెగుళ్ళు, పురుగులు నివారణకు దవపర్ని కషాయం తయారు చేయాలన్నారు. వారి వెంట మండల ఇన్‌ఛార్జి పోలినాయుడు, బి.శ్రీనివాసరావు, సూరీడమ్మ, జామి సూరిబాబు, సుక్క వెంకటనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## స్వ.బంగారునాయుడు మాస్టారి సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్సీ డా.సురేష్ బాబు

నెల్లిమర్ల, జూలై 19, ప్రభాతవార్త



రిటైర్డు ప్రిన్సిపాల్, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ బోని బంగారు నాయుడు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్ బాబు) అన్నారు. బంగారు నాయుడు సంస్మరణ సభ బుధవారం నగర పంచా యితీ పరిధిలోని జరజాపుపేటలో జరిగింది. ఈ సందర్భంగా మాస్టారి చిత్రపటానికి ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాస్టారి శిష్యుడు, మిమ్స్ మెడికల్ కళాశాల హెచ్ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు అద్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సురేష్‌బాబు మాట్లాడారు. బంగారునాయుడు మాస్టారు కృషితో డాక్టరేట్ సాధించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని అన్నారు.ప్రధమ వర్ధంతి సమయానికి మాస్టారి విగ్రహాన్ని తయారు చేయించి తాను సమకూరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గరివిడి, మెరకముడిదాం, నెల్లిమర్ల ఎంఇఓలు పోలుబోతు రామారావు, మాత చంద్రశేఖర్, ఈపు విజయ్‌కుమార్, రిటైర్డు ఎంఇఓ ఆరిపాక కృష్ణమాచారి, రిటైర్డు ఉపాధ్యాయులు కడలి ప్రకాశరావు, సుంకర వాసుదేవరావు, ఇరిగేషన్ ఇఇ సీతారాంనాయుడు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డు డిజిఎం చైనులు, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, టిడిపి నాయకుడు అవనాపు సత్యనారాయణ, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, ఆరిపాక శ్రీనివాసరావు, జూనియర్ లెక్చిరర్ మొయిద హను మంతరావు, ఉపాధ్యాయులు బోలే రమణారావు, మద్దిల సత్యనారాయణ, కొండపల్లి జైరామ్, బిపిఎం పసుమర్తి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. కుటుంబీకులు నల్లి బంగారు చంద్రశేఖర్, కుమారుడు బోని శ్రీనివాస్, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, కనకల హైమావతి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి : కమిషనర్ బాలాజీ ప్రసాద్



నెల్లిమర్ల, జూలై 19, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల శానిటరీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మెప్మా ఆర్‌పిలు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని నగర పంచాయితీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. నగర పంచాయితీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు వారి సంపూర్ణ పారిశుద్య నిర్వహణ చేపట్టాలని, కాలువల్లో స్ప్రేయింగ్ చేయించాలని, వీధుల్లో ఫాగింగ్ చేయాలని, ఫీవర్ సర్వే చేపట్టి వివరాలను వైద్యులకు నివేదించాలని ఆయన సూచించారు. మురుగు నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఎంఎల్ ఆయిల్ బాల్స్‌ను విడుదల చేయాలని అన్నారు. శానటరీ సెక్రటరీలు ,ఎఎన్ఎంలు తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో కమీషనర్‌తో పాటు మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నెల్లిమర్లలో ఆత్మ గౌరవ ర్యాలీ

నెల్లిమర్ల, జూలై 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసాత్మక సంఘటనలకు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు సూచనల మేరకు నెల్లిమర్లలో బుధవారం సాయంత్రం నగర పంచాయితీ టిడిపి కమిటీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి ఆధ్వర్యంలో నిరసన, ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక కనక దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువయిందని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమయిందని ఆయన విమర్శించారు. మహిళలు మరింత చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతితో పాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చిల్లా పద్మ, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొంతు ఉమ, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని, కోట్ల సునీత, నగర పంచాయతీ మహిళా అధ్యక్షురాలు రెడ్డి సంతోషి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : టీడీపీ నెల్లిమర్ల ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు

విజయనగరం, జూలై 19, ప్రభాతవార్త



టిడిపి అధిష్టానం రూపొందించిన సమగ్ర శిక్షణను టిడిపి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సది ్వనియోగం చేసుకుని పార్టీ పటిష్టతకు తోడ్పడాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నగరంలోని ఆనంద్ గ్రాండ్ ఫోర్ట్ హోటల్ ఫంక్షన్ హాలులో శిక్షణా కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. శిక్షణా కార్యక్రమంలోని అంశాలను ఆకళింపు చేసుకుని తద్వారా గ్రామాల్లో కార్యకర్తలకు, అభిమానులకు అవగాహన కల్పించాలని అన్నారు. పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నగర పంచాయితీ అధ్యక్ష రాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రా ష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, రైతు విభాగం అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌లుగా నల్లం శ్రీనివాసరావు, కాళ్ల రాజశేఖర్, శ్రీహరి వ్యవహరించారు.

## హెచ్ఎం వేదకుమారి దంపతులకు ఘన సత్కారం



నెల్లిమర్ల, జూలై 19, ప్రభాతవార్త

మండలంలోని సతివాడ ప్రాథమిక పాఠశాల (ఆర్) ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన వేదకుమారి దంపతులకు బుధవారం ఆ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ తదితరులు ఆ దంపతులకు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. గతంలో ఆ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసిన వేదకుమారి తిరిగి ఆ పాఠశాలుచూసేందుకు బుధవారం వచ్చారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ ఏది? తెలుగు మహిళల సూటి ప్రశ్న

గజపతినగరం, జూలై 19, ప్రభాతవార్త



రాష్ట్రంలోని వైస్సార్‌సిపి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని టీడీపీ పార్టీ నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు, మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు వైకుంఠం మైదలి ప్రియాంక అన్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం నియోజకవర్గ తెలుగు మహిళలు గంట్యాడ శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ గజపతినగరం నాలుగు రోడ్ల జంక్షన్ వరకు చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఎనిమిది గంటలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతుందని, రోజుకు యాభై మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనరు బాలికల అత్యాచార కేసుల నమోదులో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండవ స్థానంలో ఉండటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఇటీవల నమోదైన మిస్సింగ్ కేసులలో నూటికి డబ్బైమంది మహిళలే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న మహిళలపై తప్పుడు కేసులు పెడుతూ, వారిపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరంగా పోస్టులు పెడుతూ, మానసికంగా హింసిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. దిశా చట్టం పేరుతో మహిళలకు మోసం చేసిన ప్రభుత్వం వైఎస్సార్‌సిపి ప్రభుత్వమన్నారు. ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన చదువు ఇవ్వకపోగా, ఇంకోవైపు పిల్లలకు గంజాయి ఇచ్చి నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మహిళల ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, రాష్ట్ర తెలుగు కార్యనిర్వాహక కార్యదర్శి రొంగలి రమణమ్మ, మాజీ ఎంపిపి బీంపల్లి దేవుడమ్మ, పార్లమెంటు ఉపాధ్యక్షురాలు వైకుంఠం మైథిలీ ప్రియాంక, బొండపల్లి తెలుగు మహిళా అధ్యక్షురాలు ముంజేటి పార్వతి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థులకు పోలీస్ ప్రశంసలు

విజయనగరం రూరల్, జూలై 19, ప్రభాతవార్త



పట్టణంలో కంటోన్మెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో 2023 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విజయనగరం ఒకటో పట్టణ సి.ఐ బి.వెంకటరావు అభినందించారు. ఈ పాఠశాలలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఐ.లోకేష్ (587 మార్కులు) టి.ప్రశాంతి (582 మార్కులు), ఆర్.విష్ణు ప్రియ (565 మార్కులు) సాధించారు. అంతేకాకుండా వీరిలో ఇద్దరు విద్యార్థులు నూజీవీడు ఐఐటిలోలో సీటు సాధించారు. ముగ్గురు విద్యార్థులను ఒకటో పట్టణ సి.ఐ బి.వెంకటరావు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ బి.వెంకటావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉన్నత శిఖరాలు చేరుకుని తల్లిదండ్రుల ఆశలను నిజం చేయాలని బాధ్యత కలిగిన వ్యక్తి సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.కాంచన, ఒకటో పట్టణ ఎస్.ఐ బాస్కరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి




బూర్జ, జూలై 19 ప్రభాతవార్త

దళిత డప్పు కళాకారుల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఉప్పునివలస గ్రామంలో అధ్యయన తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కుల పీడన, కుల అణచివేత, కుల వివక్షకు గురవుతున్న దళిత డప్పు కళాకారులు అందరికీ సాగుభూమిని, నివాస స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డప్పు కళాకారులకు ఐదువేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కొనసాగుతున్న డప్పు కళా పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని దళితుల కులాలపై ఆదిపత్య కులాల వారు పెత్తనం చేస్తున్నారని వీటి నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత డప్పు కళాకులకు బస్సులు, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యాలను కల్పించాలని, డప్పు కళ అంతరించిపోకుండా రాష్ట్రంలో ప్రతిజిల్లాలో ఒక డప్పు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి కళాకారులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. జూలై25, 26 తేదీల్లో పాతపట్నంలో సామాజిక భవనంలో దళిత డప్పు కళాకారుల అధ్యయన తరగతులు జరగనున్నాయని ఈ శిక్షణ తరగతులకు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దమ్ము కృష్ణ, గెడ్డపు రాజారావు, బోనెల రామారావు, సవలపురపు అప్పన్న, కొష్ఠుల నారాయణ, నాస రాము, కొనడా సూర్యనారాయణ, సవలపురపు ధనుంజయరావు, సవలపురపు ఎర్రయ్య, కొనడా ముత్యాలు, దమ్ము చిన్నారావు, సవలపురపు నాగయ్య, దమ్ము తవుడు, కరపాటి గున్నయ్య, దమ్ము సూర్యనారాయణ, పిల్లి త్రినాథ్, బొమ్మాళి దాలయ్య, బోనెల పారయ్య, సవలపురపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గమధ్యలో మొరాయించిన ఆర్టీసీ బస్సు

పాతపట్నం, జూలై 19 ప్రభాతవార్త



పాతపట్నం, టెక్కలి మధ్య తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు ఎప్పటకప్పుడు మొరాయిస్తుండడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం సాయంత్రం పాతపట్నం నుంచి టెక్కలి వెళ్తున్న ఆర్టీసీ బస్సు తెంబూరు గ్రామం వద్ద మొరాయించింది. దీంతో ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రయాణీకులు చేసేదేమీ లేక ఆటోల్లో తమ తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా టెక్కలి, పాతపట్నం మధ్య తిరుగుతున్న బస్సులు సరైన కండిషన్‌లో లేకపోవడంతో ప్రతి మూడు రోజులకు ఒకసారి బస్సులు మొరాయిస్తూనే ఉన్నాయి. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## డిజిటల్ అసిస్టెంట్‌లు లేక ప్రజలకు అవస్థలు

### -సచివాలయం-3ను సందర్శించిన ఎంపీటీసీ రేణుక



పాతపట్నం, జూలై 19 ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికా రంలోకి వచ్చాక సచివాలయం వ్యవస్థని తెచ్చారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ సమీపంలోనే సచివాలయాలను ఏర్పాటు చేశారు. కానీ ప్రజలకు పథకాలకు సంబంధించి గాని ఇతర పనులకు సంబంధించి గాని సచివాలయాల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంతో ప్రజలు పనులు జరగడం లేదు. పాతపట్నం మండల కేంద్రంలో మూడు సచివాలయాలు ఉన్న ప్రజలకు మాత్రం సరైన సేవలు అందించడం లేదని తెలుస్తుంది. ఇదిలా ఉండగా సచివాలయం 1, సచివాలయం 3లలో ఏడాదిగా డిజిటల్ అసిస్టెంట్‌లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు సచివాలయానికి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. సచివాలయంలో 1లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌ను ఆధార్ పనులకు వినియోగించుకుంటున్నారు. సచివాలయం 3లో డిజిటల్ అసిస్టెంట్ ఆమెకు పెళ్లయి వెళ్లిపోవడంతో ఏడాదిగా ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ముఖ్యంగా సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు పనే ప్రజలకు ఎక్కువగా ఉంటుంది. అలాంటిది ఇక్కడ వారు ఆ స్థానంలో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పాతపట్నం ఎంపీటీసీ పోలాకి రేణుక సచివాలయం 3ను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. అందరూ సమయానికి రావాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. సచివాలయాలకు డిజిటల్ అసిస్టెంట్లు అందుబాటులో ఉంచాలని ఆమె కోరారు. సచివాలయ సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు. ఈ సచివాలయాలపై సంబంధిత అధికారులు శ్రద్ధ చూపించకపోవడం, జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని ఇప్పటికైనా మండల అధికారులు, జిల్లా అధికారులు స్పందించి డిజిటల్ అసిస్టెంట్లను సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆమెతో పాటు ప్రజలు కోరుతున్నారు.

## సంక్షేమానికి చిరునామా జగనన్న

కవిటి, జూలై 19 ప్రభాతవార్త



సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి జగనన్న అంటూ జెడ్పీ చైర్మన్ విజయ సాయిరాజ్‌తో పాటు ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బుధవారం కవిటి మండలంలో డిగొనపపుట్టుగ, మాణిక్యపురం పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా జెడ్పీ చైర్మన్ విజయసాయిరాజ్‌తో పాటు ఎమ్మెల్సీ నర్తు రామారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమంటూ ఘంటాపదంగా చెప్పారు. అర్హత ఉండి దానికి అవసరమైన ధృవపత్రాలు లభించక నేటి వరకు పథకాలకు నోచుకోని లబ్ధిదారుల కోసమే జగనన్న సురక్ష పథకం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్‌లు దేవరాజుసాహు, బెందాళం విజయకుమారి, పత్రి ప్రకాష్, పలువురు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యల పరిష్కరించాలని వినతి

లక్కవరపుకోట, జూలై 19 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ అసిస్టెంట్స్ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎల్.కోట మండలం విఆర్ఎ సంఘం అధ్యక్షులు కొట్యాడ మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్.కోట తహాశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలోని విఆర్ఎలు పలు సమస్యలు ప్రస్తావిచంఆరు. విఆర్ఎలకు పేస్కేల్ వర్తింపజేయాలని నామినీలను విఆర్‌లుగా నియమించాలని అలా ంటి వారందరికీ విఆర్ఒ అటెండర్ వాచ్‌మేన్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిఎ రికవరీ నిలిపివేసిన డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని ఇటువంటి ప్రదాన డిమాండ్స్ పరిష్కరించాలని తదతర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పొందుపర్చారు. అలాగే సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించకున్నా పలితం లేకుండా పోయిందని అందుకే రాష్ట్ర విఆర్ఎలన సంఘం పిలుపు మేరకు ఈ నెల 20 నుంచి ఆగస్టు 25వతేదీ వరకు పలు దశలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విఆర్ఎల మండల అధ్యఓఉలు కె.మహేష్ విలేకర్లుకు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం ఉపాధ్యక్షుడు ఈర్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న సురక్షను వినియోగించుకోండి

### -రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, జూలై 19 ప్రభాతవార్త



నగరంలో వైఎస్సార్ కళ్యాణమండపంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివీధికి చెందిన లబ్ధిదారులంతా ఇక్కడ శిబిరానికి హాజరయ్యారు. 296 మందికి వివిధ ధృవీకరణపత్రాలు అందించారు. మొత్తంగా శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలో సుమారు 25వేల మందికి సురక్ష ద్వారా వివిధ ధృవీకరణలు జారీ చేయనున్నారు. మంత్రి ధర్మాన మాట్లాడుతూ నిస్సహాయులకు అండగా నిలిచేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నాము. ఇందుకు సహకరిస్తున్న అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ఇంకా ఎవరైనా ప్రభుత్వ పథకాలు అందకుండా మిగిలిపోతే అలాంటి వారికోసమే జగనన్న సురక్ష. ఇందులో భాగంగా అర్హులను గుర్తించి వారికి ధృవీకరణపత్రాలు వెను వెంటనే ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టాలు తీసుకుని తదనుగుణంగా పరిపాలనలో మార్పులు చేసి అందరి సంతోషాలకూ కారణం అయ్యామని, దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆంధ్రావని వాకిట జగన్ పాలన ఆదర్శంగా ఇవాళ నిలుస్తుందని అన్నారు. అందుకు కారణంగా ఆ రోజు మీరంతా ఓటు వేసి మమ్మల్ని గెలిపించడమేనని అన్నారు. సమర్థ నాయకత్వానికి అండగా మీరంతా నిలిచిన కారణంగానే ఇన్ని పాలన సంబంధ సంస్కరణలు సాధ్యం అయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు మోసం చేశారు చంద్రబాబు. వారికి చెందిన రుణాలు చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా తెలివిగా తప్పుకున్నారు. ఆ విధంగా మోసం చేసి వెళ్లిపోయిన చంద్రబాబు మళ్లీ మరొక్క అవకాశం కావాలని అడుగుతున్నారు. కానీ జగన్మోహన్‌రెడ్డి మాత్రం విపక్ష నేతకు భిన్నంగా ఇచ్చిన హామీ మేరకు మీ అందరి రుణాలను నాలుగు విడతలుగా చెల్లిస్తానని చెప్పారు. ఆ మాట ప్రకారం బ్యాంకర్లకు చెల్లించి మీ అందరినీ తలెత్తుకునే విధంగా చేశారు. ఓటు అడిగే ముందు మీ ఎదుట తన మేనిఫెస్టోను ఉంచి ఆ రోజు జగన్ ఎన్నికలకు వెళ్లారు. ఆ రోజు చెప్పిన విధంగానే ఇప్పటికే 98 శాతం పనులు పూర్తి చేశాము. గౌరవంగా పథకాలు అందుకునే పద్ధతిని తీసుకు వచ్చాము. జన్మభూమికమిటీ సభ్యులు హవా సాగించిన రోజులు ముగిసాయి. ఒకనాడు పథకాలు అందాలి అంటే వారికి లంచం ఇవ్వనిదే పనులు జరిగేవి కావు. కానీ ఇప్పుడు ఆ విధంగా కాదు. ఆ రోజులు పోయాయి. నిత్యావసర ధరలు దేవం మొత్తం మీద పెరిగాయి అన్న విషయం పౌరులు గుర్తించాలి. వాటి ధరలు కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయి. సమాజంలో అందరి జీవన ప్రమాణాలు పెరగాలని సిఎం జగన్ నిరంతరం ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన వివిధ పథకాలను అమలు చేస్తూ ఉన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని చాటుకున్నారు. ఆదేశిక సూత్రాలను అనుసరించి పాలన సాగిస్తూ పేద, ధనిక వర్గాల మధ్య బేధ భావాలు లేకుండా చేస్తున్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడస్తున్నా సమాజంలో ఇప్పటికీ మిగిలి ఉన్న అసమానతలు తొలగిపోవాలని అన్నా, జీవన ప్రమాణాలు పెరగాలన్నా వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలి. అందుకు మీ మద్ధతు మళ్లీ అవసరం. మీరు మేలు చేసే ప్రభుత్వానికి మరోసారి అండగా నిలవండి. ఇవాళ అవినీతి లేని వ్యవస్థను రూపకల్పన చేశాం. అలానే మధ్యవర్తుల ప్రమేయం అన్నది లేకుండా పథకాల వర్తింపు అన్నది సుసాధ్యం చేశాం. వలంటీరు వ్యవస్థలో అనేక పౌర సేవలను చేరువ చేశాం. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో మీ ఇంటి చెంతకే పాలన తీసుకు వచ్చాం. జగనన్న సురక్షతో మీ గడప దగ్గరకే 11 రకాల సేవలను మరింత సుసాధ్యం చేశాం. వీటి కోసం ఒకప్పుడు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇకపై రాదు కూడా ఆ విధంగా ఇవాళ అధికార యంత్రాంగం కృషి చేస్తుంది. అందుకు అనుగుణంగా సిఎం జగన్ నిర్ణయాలు అన్నవి ప్రజాశ్రేయస్సు కోరి ఉన్నాయి. శ్రీకాకుళం నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. పెద్దమార్కెట్ రూపురేఖలను పూర్తిగా మార్చేశాం. పెద్దమార్కెట్ రూపురేఖలను పూర్తిగా మార్చేశ్యాం. రిమ్స్‌లో 900 బెడ్స్ అందుబాటులోకి తీసుకు వచ్చాం. వీటన్నింటినీ చూసి మీరు మీచెంత జరిగిన అభివృద్ధిని మరోసారి గమనించి గత పాలనకూ, ఇప్పటి పాలనకూ ఉన్న బేధాన్ని గుర్తించండి. విపక్షాల మోసపూరిత మాటలకు ఆకర్షితులు కాకండి. అన్ని వర్గాల శ్రేయస్సునూ కోరుకునే జగన్‌కు అండగా నిలవండని విన్నవిస్తున్నట్లు మంత్రి ప్రసాదరావు పేర్కొన్నారు. మున్సిపల్ హెల్త్ అధికారి వెంకటరావు, పిల్లల నీలాద్రి, అర్జున్‌రెడ్డి, చిన్నబాబు, ఖాన్, భానుప్రసాద్, అశిరి నాయుడు, పొన్నాడ రిషి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా వైస్సార్సీపి మీకు అండగా ఉంటుంది



తెర్లాం, జూలై 19 ప్రభాతవార్త

వైఎస్సార్ సిపి పార్టీ అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటుందని బొబ్బిలి, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, కంబాల జోగులు అన్నారు. బుధవారం వారివురి ఉద్దవోలు వెళ్ళి కృష్ణమాస్టర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ మాస్టర్ మాకు మంచి మిత్రుడని, మేము అలాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. వైఎస్సార్‌సిపి మీకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ కృషి చేసి గ్రామాభివృద్ధికి నిరంతరం పాటు పడే వ్యకిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఉన్నారు.

**బీజెపి మాజీ ఎమ్మెల్సీ పరామర్శ ...**

మండలంలో ఉద్దవోలు ఇటీవల ఉపాధ్యాయుడు ఎగిరెడ్డి కష్ణ మృతి చెందిన విషయం తెలిసిన విషయం విదితమే. బీజెపి విశాఖ మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ మాదవ్ కృష్ణమాస్టర్ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. కృష్ణ మాస్టర్ చాలాసార్లు నన్ను కలిశారని ఎప్పుడు గ్రామ సమస్యలు చెబుతూ ఉండేవారని, నిరంతరం ప్రజలు కోసం పాటు పడే వ్యక్తిని హత్యచేయడం దారుణమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం

వీరఘట్టం, జూలై 19 ప్రభాతవార్త



రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తే ఆధునిక మెలకువలను అందిపుచ్చుకుంటే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాఖ ఎడి ఎ.రత్నకుమారి అన్నారు. మండలంలోని తెట్టంగా గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఓ జక్కు సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భూమిని సహజ సిద్ధమైన వనరులతో బాగు చేయాలన్నారు. భూసారాన్ని బట్టి ఎరువులు వాడాలని సూచించారు. వానపాము, సేంద్రీయ ఎరువులు ఎక్కువగా వాడాలని రసాయన ఎరువులు తగ్గించాలని అన్నారు. విత్తనశుద్ధితో చీడపీడలను నివారించవచ్చు అన్నారు. బ్యాక్టీరియా వైరస్ సంబంధిత మందులు, వేప గింజలు కషాయంతో శత్రు పురుగులను నివారించవచ్చునని అన్నారు. రసాయనక ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించి తద్వారా సాగు ఖర్చు తగ్గించుకుని పంటలు దిగుబడులను స్థిరీకరించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. అలాగే రైతుల సందేహాలను వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## పది మద్యం బాటిళ్లు పట్టివేత

సంతకవిటి, జూలై 19 ప్రభాతవార్త

మండలం గొల్ల సీతారాంపురం వైన్‌షాపు నుంచి రేగిడి ఆమదాలవలస మండలం అంబఖండి గ్రామంలో బెల్టు షాపుకు మద్యం విక్రయించేందుకు తీసుకెళ్తుండగా మద్యం బాటిళ్లను పట్టుకున్నామని ఎస్సై బుడుమూరు లోకేశ్వరరావు తెలిపారు. రేగిడి మండలం అంబఖండి గ్రామానికి చెందిన జి.సత్యం బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయించేందుకు తీసుకు వెళ్తుండగా మాటు వేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించిన వాళ్ల వివరాలు ఉంటే పోలీసులకు అందజేయాలని ఆయన కోరారు.

## తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేత



రేగిడి, జూలై 19 ప్రభాతవార్త

మండలం పెద్దతామరాపల్లి పంచా యతీ సచివాలయ పరిధిలో పెద్ద సిర్లాం గ్రామంలో ఈ నెల 11వ తేదీన సహజ మరణం చెందిన బెజ్జిపురపు ఆదినారాయణ భార్య నామిని బెజ్జిపు రపు గిరిజా కుమారికు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు గ్రామ సర్పంచ్ ఎల్.రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా ఇటీవల సహజ మరణం పొందిన ఆదినారాయణ భార్య గిరిజాకుమారికు 10వేలు రూపాయలు తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని తెలిపారు. గిరిజా కుమారి మాట్లాడుతూ తక్షణ సహాయం కింద పది వేల రూపాయలు అందజేసిన అధికారులకు కృతజ్ఞుతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌పాడి సుధీర్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలి

దత్తిరాజేరు, జూలై 19 ప్రభాతవార్త



అధికారులందరూ వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఇరిగేషన్ జెఈ నెలకొకరోజైన మండలానికి రావడం లేదని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ముందుగా వివిధశాఖ అధికారులు సమావేశంలో చదివి వినిపించారు. వ్యవసాయ అదికారి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు అందరికీ అందించామని రైతుభరోసా కేంద్రాలను కొన్ని పంచాయతీలో ప్రారంభించలేదని అన్నారు. ఈ క్రాప్ట్ భూమిలేని వారికి భూములు ఉన్నట్లు వి.ఎ.ఎలు ఈ క్రాప్ట్ చేస్తున్నారని గడసాం ఎంపిటిసి వ్యవసాయ అధికారికి తెలిపారు. రైతుల డిజిటల్ సైన్లు ఎవరు నిలుపుదల చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్‌ని ఎం.లింగావలస ఎంపిటిసి నిలదీశారు. గ్రామాల్లో వ్యాక్సిన్ వేసుకోలేని పిల్లలను గుర్తించి వ్యాక్సిన్ ఇప్పిస్తున్నామని సీజనల్ వ్యాధులు రాకుండా ముందుసుత జాగ్రత్తలు తీసుకుని పంచాయతీలో పాగింగ్ మిషన్ ద్వారా దోమల నియంత్రణ చేస్తున్నామని మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా రాపిడ్ టెస్టులు చేస్తున్నామని వైద్యాధికారులు సంతోష్, రూప, ఆనంద డాక్టరుల తెలిపారు. హార్టికల్చర్ ద్వారా మామిడి మొక్కలు జీడి మొక్కలు కొబ్బరి మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఎకరాకు 40 మొక్కలు వేసుకోవచ్చని మొక్కలు 60 రూపాయలు ఖర్చుకు మీ అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. చెత్త సంపద యంత్రాలు మరమ్మతు చేయించుకున్న వారికి బిల్లులు అందలేదని సర్పంచ్ జెఈని నిలదీశారు. పశువులకు ఇన్సూరెన్స్ డబ్బుఉ అకౌంట్‌లో పడ్డాయని పశువైద్యాధికారి అన్నారు. దాసుల్లుపేట అంగన్వాడీ కేంద్రాన్ని కార్యకర్త సరిగ్గా నడపలేదని గుడ్లు, పాలు చక్కీలు పక్కాదారి పడుతున్నాయని వైసిపి నాయకులు శంకరరావు ఐసిడిఎస్ పిఓను నిలదీశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేష్‌నాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహాశీల్దార్ గురుమూర్తి, డిప్యూటీ తహాశీల్దార్ రమేష్, ఏవో శివాజీ పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు



పాచిపెంట, జూలై 19 ప్రభాతవార్త

పాచిపెంట ఐసి డిఎస్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో ప్రింటిం గ్‌వలస అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు వైభవంగా నిర్వహిం చారు. ఈ సీమంత కార్యక్మానికి ప్రాజెక్టు అధికారిణి అనంతలక్ష్మి హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు అయ్యేముందు సీమంతాలు చేయడం వల్ల తల్లి పిల్ల క్షేమంగా ఉండే విధంగా పలువురు మహిళలు దీవించి ప్రసవాలు సక్రమంగా జరిగి తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని పలువురు దీవెనలు అందించడానికి సీమంతాలు నిర్వహిస్తుంటారని ఐసిడిఎస్ పిఒ అన్నారు. ఈ సీమంత కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి కిట్టును బాలమృతం అందించారు. అదేవిధంగా సర్పంచ్ వీరయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఐసిడిఎస్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నిరుపేద గర్భిణీలకు ఎంతో దోహదపడుతుందన్నారు. గిరిజన మహిళలు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాగోలులో 55 లక్షలతో జలజీవన్ పథకం శంకుస్థాపన

గుర్ల, జూలై 19 ప్రభాతవార్త

మండలంలోని రాగోలు గ్రామంలో 55 లక్షల రూపాయలతో ఇంటింటి కొళాయిలకు నిర్మాణ కార్యక్రమంలో జిల్లా వైసిపి ప్రదాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడులు బుధవారం పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎంపిటిసి రాగోలు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ఈ పథకం దోహదపడుతుందని అన్నారు. అలాగే మహిళలకు ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే తాగునీరు అందించడమే వైఎస్సార్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతీ గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, జమ్ముపేట సొసైటీ చైర్మన్ కరుమునెల్లి శ్రీను, గొలగాం సర్పంచ్ అప్పలరాజు, గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు



# ఆడపిల్లల్లో ధైర్యం, తెగువ నూరిపోస్తూ..



ఒక్క క్షణతం గడిస్తే.. ఆమె మెడకు ఉరిపడేదే! కానీ ఆ ఒక్క క్షణంలోనే తన జీవితం మలుపు తిరిగింది. అత్తింటి వేధింపులు తట్టుకోలేక చనిపోదామయనుకున్న సవితా ప్రధాన్ ఇద్దరు పిల్లలతో ఒంటరి పోరాటం చేసింది. ఐఎఎస్ సాధించి.. హిమ్మత్‌వాలీ లడ్కియా పేరుతో నేటితరం ఆడపిల్లల్లో ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ నూరిపోస్తోందిలా..

తెలివైన ఐఎఎస్ అధికారిగా గుర్తింపు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, చంబల్‌కు అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ హోదా. ఇది ప్రస్తుతం.. ఆకలికి తట్టుకోలేక లోదుస్తుల్లో రొట్టెలు దాచుకుని బాత్‌రూమ్‌లో గుట్టుగా తిన్న చేదు గతం మరోవైపు. మధ్యప్రదేశ్‌లోని మండీ గ్రామం మాది. ఆదివాసి కుటుంబం. అమ్మానాన్నలకు మేం ఏడుగురం నేను మూడో సంతానం. బిడి ఆకులు ఏరుతూ, కూలీ చేసుకుంటూ పొట్ట పోషించుకునేవాళ్లం. చదివించాలని లేకపోయినా నాకొచ్చే రూ.75 స్కాలర్‌షిప్ డబ్బులు. ఒక పూట జావ, జత యూనిఫాం కోసం పాఠశాలలో చేర్చారు. ఉద్దేశం ఏదైనా కష్టపడి చదివి పది పాసయ్యా. మా ఊళ్లో పది పూర్తి చేసిన మొదటి అమ్మాయినిని చాలా సంతోసించా. ఇంతలోనే పెళ్లన్నారు. నాకన్నా పదకొండేళ్ల పెద్దవాడు. పెళ్లిచూపుల్లోనే అతని దురుసుతనం బయటపడింది. నాకీ పెళ్లివద్దని చెబితే.. పెద్దింటి సంబంధమని నోరు నొక్కేశారు. అత్తింట్లో పరిస్థితి మరీ దారుణం. వాళ్లకికావాల్సింది కోడలుకాదు, పనమ్మాయి అందరూ తిన్న తర్వాతే నేను తినాలి. ఒకవేళ ఏమీ మిగలకపోతే మళ్లీ వండకూడదు. నలుగురిలోకి రాకూడదు. తలమీద చెంగు తీయకూడదు. నవ్వకూడదు. టివి చూడకూడదు. ఎదురు తిరిగితే రక్తం కారేలా కొట్టేవాడు నా భర్త. నవ్వడం ఎప్పుడో మరిచిపోయా. ఆత్మహత్య చేసుకుందామనుకొనే సమయానికి.. గర్భవతిని అని తెలిసింది. అలాంటి సమయంలో కూడా సరిగా తిండి పెట్టేవారుకాదు. దాంతో ఆకలికి తట్టుకోలేక నాలుగు రొట్టెలు దొంగిలించి లోదుస్తుల్లో దాచుకుని రహస్యంగా స్నానాలగదిలో తినేదాన్ని. ఇవన్నీ అమ్మకు చెబితే ఒక బిడ్డపుడితే అంతా సర్దుకుంటుందిలే అంది. ఇద్దరు పుట్టారు. యుజుష్, అథర్వ్. పరిస్థితిలో ఏ మార్పూ రాలేదు.

**ఆఖరి క్షణంలో....** ఈ కష్టాలతో విసిగిపోయి ఉరిపోసుకోవడానికి సిద్ధమయ్యా. చీర ఫ్యాన్‌కి బిగించా. మెడకు చుట్టుకునేటప్పుడు అనుకోకుండా నా చూపుకిటికీ వైపు పడింది. అక్కడ మా అత్తగారు నేను చేసేదంతా కన్నార్పకుండా చూస్తుందే తప్ప ఆపలేదు. కనీసం ఎందుకిలా చేస్తున్నావ్ అని అడిగే ప్రయత్నం కూడా చేయలేదు. 'ఛీ ఇలాంటి వాళ్ల కోసమా నేను చావాలనుకుంటుంది. అయినా నేను పోయాక పిల్లల పరిస్థితి ఏంటి? అన్న ఆలోచన వచ్చింది. పిల్లల కోసమైనా బతకాలి. బయటకెళ్లి.. పాచిపని చేసుకునైనా నా బిడ్డల్ని సాకుతా తప్ప ఇక అక్కడ ఒక క్షణం కూడా ఉండకూడదని నిశ్చయించుకున్నా.

**నాలుగంకెల జీతం...** రెండువేల రూపాయలతో ఇంట్లోంచి బయటకు వచ్చాను. ఓ బ్యూటీపార్లర్‌లో సహాయకురాలిగా చేరా. చిన్నపిల్లలకు ట్యూషన్లు చెప్పడం. ఇంట్లో వంటపనులు చేయడం. ఇలా దొరికిన పనల్లాచేశా. ఇవన్నీ చేస్తూనే బిఎ పరీక్షలు రాశా. ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశా. యూనివర్సిటీ ఫస్ట్. కొన్ని రోజులకి అమ్మ సాయం కూడా తోడైంది. చిన్న ఉద్యోగం వస్తే చాలనుకుని దినపత్రికలు తిగేస్తోంటే..యూపిఎస్సీ నోటిఫికేషన్ కనిపించింది. అందులో నాకు మొదట కనిపించింది మంచి జీతమే. ఎంతకష్టమైన సాధించాలన గట్టిగా అనుకున్నా రేయిబవళ్లు చదివి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించా. 24 ఏళ్లకే ఐఎఎస్ ఆఫీసర్‌నయ్యా.

**నా జీవితమే పాఠంగా...** ఇల్లొదిలి వచ్చినా నా కళ్లపై నేను నిలబడినా నా భర్త వేధింపులు తగ్గలేదు. ఎక్కడుంటే అక్కడకు వచ్చి కొట్టేవాడు. ఆఖరికి పోలీసులకు ఫిర్యాదు చేసి అతన్నుంచి విడాకులు తిసుకున్నా. నాకు నచ్చిన హర్షని రెండో వివాహం చేసుకున్నా. నాలా మౌనంగా బాధలు భరించే ఆడపిల్లల కోసం హిమ్మత్ వాలి లడ్కియా (బ్రేవ్ గర్ల్స్) పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను మొదలుపెట్టా. నా జీవితాన్నే వాళ్లకి పాఠాలుగా చెబుతూ.. అమ్మాయిలకు ధైర్యం, తెగువ నూరి పోస్తున్నా. ❑

# తెల్ల జుట్టు తగ్గించే నూనెలు

**నాలుగు పదులు దాటగానే మొదలయ్యే తెల్ల వెంట్రుకలు..** ఇప్పుడు చిన్న వయసులోనే కనిపిస్తున్నాయి. జీవనశైలి మార్పులూ, పోషకాల లేమి, మెలనిన్ తక్కువగా ఉండటం వంటివన్నీ ఇందుకు కారణాలే. ఈ సమస్యను అధిగమించడానికి ఈ చిట్కాలు కొంతవరకూ తోడ్పడతాయి.



విటమిన్ మాత్రలతో.. సి,ఇ,బి7, బి9, బి12.. వంటి విటమిన్ల లోపం కారణంగా కూడా తెల్ల జుట్టు రావొచ్చు. తీవ్రమైన ఐరన్, జింక్ లోపంతోనూ ఈ ఇబ్బంది ఎదురవుతుంది. ఇలాంటప్పుడు వైద్యుల్ని సంప్రదిస్తే.. సంబంధిత సప్లిమెంట్లను సూచిస్తా. ఆహారంతోనూ ఈ పరిస్థితిని అధిగమించొచ్చు.

**ఉసిరి...** ఈ కాయల్లో యాంటాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు నెరసిపోకుండా కాపాడతాయి. పెరుగుదలకూ సహాయపడతాయి. ఉసిరిని చిన్న ముక్కలుగా కోసం గ్లాసు నీటిలో వేసి మరిగించాలి. సగం నీరయ్యాక దించి చల్లారనిచ్చి మాడుకు పట్టించాలి. అరగంట ఆగి మాములు నీళ్లతో తలస్నానం చేయాలి.

**కొబ్బరినూనె...** జుట్టుకు సరైన పోషకాలు అందకపోవడం వల్ల కూడా తెల్లవెంట్రుకలు వస్తుంటాయి తలకు కొబ్బరి నూనెను రోజూ పట్టించాలి.

**కరివేపాకు నూనె :** దీనిలో బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టు సంరక్షణకు దోహదపడతాయి. ఇందుకు కప్పు కొబ్బరి నూనెలో గుప్పెడు కరివేపాకు వేసి మరిగించాలి. చల్లారాక వడపోసి దాన్ని మాడు నుంచి కుదుళ్ల వరకు పట్టించాలి. గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా నెలకు రెండుసార్లైనా చేస్తే ఫలితం ఉంటుంది.

**కలబంద గుజ్జు :** క్యాల్షియం, సెలెనియం, జింక్, క్రోమియం వంటి పోషకాలు తల నెరవకుండా దోహదపడతాయి. ఇవన్నీ కలబంద గుజ్జులో పుష్కలంగా ఉంటాయి. ఈ గుజ్జుకి హెన్నా, కాఫీ, టీ డికాషన్ కలిపి తలకు రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది.

**భృంగరాజ్ ఆయిల్:** వీటిలో మెలనిన్ ఉత్పత్తికి దోహాదపడే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టుకు సహజమైన మెరుపును అందిస్తాయి. భంగరాజ్ నూనెను తలకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపుతో తలస్నానం చేయాలి. ఈ పొడికి నీటిని కలిపి పేస్ట్‌లా తయారుచేసి కూడా వాడుకోవచ్చు. ❑

# అందానికి గండభేరుండ డిజైన్లు







ఆధునికతను అందిపుచ్చుకోవడంలోనే కాదు.. సంప్రదాయ వైభవాన్ని ఫ్యాషన్ల రూపంలో చాటి చెప్పడంలోనూ ఈ తరం ఒకడుగు ముందే ఉంటోంది. అలా వైవిధ్యం కోరుకునే వారికోసం పాతకాలం నాటి డిజైన్లు ఇప్పుడు కొత్త సొగసులద్దుకుని మురిసిపోతున్నాయి. అలా నారసింహ రూపావతారాల్లో ఒకటైన గండభేరుండ ఆకృతిలో చేసిన పెండెంట్లూ, హారాల హవా నడుస్తోందిప్పుడు, కుందన్లూ, రాళ్లు నవరత్నాలు పొదిగిన ఈ నగలు మగువల మనసు దోచేస్తున్నాయి.















# చర్మం మంట నివారణకు..

మెడ, నడుము, మోచేతులు, మోకాళ్లు ఇలా చర్మం ముడతలుపడే చోట కొద్ది నల్లగా అవుతుంటుంది. కొందరిలో ఎర్రబారి దదుర్లు కూడా వస్తాయి. అందవిహీనతనూ, బాధనూ కలిగించే దీని నివారణ మన చేతిలోనే ఉంది.

- మెడ, నడుము, చేతి ముడతల వద్ద కనిపించని దుమ్ము పేరుకుని ఈ సమస్య మొదలవుతుంది. బూట్లు, సాక్స్ ధరించడం వల్ల గాలి సోకనందువల్లా దద్దురు వస్తుంది. అధిక బరువు కూడా కారణమే. చర్మం పరిశుభ్రంగా ఉంచుకోవడం, ముడతల్లో తడి లేకుండా చూడటం, తగినంత వ్యాయామం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు. చెమటగా అనిపించినప్పుడు స్నానం చేయండి లేదా వెట్ టిష్యూ వైప్స్‌తో మెల్లగా తుడవండి.
- కొన్నిసార్లు మెడ, చేతులు, కాళ్ల ముడతల్లో దురదగా లేదా మంటగా ఉంటుంది.



అలాంటప్పుడు రుద్దినా, గోకినా చేస్తే పుండ్లు పడతాయి. బదులుగా టాల్కం పౌడర్ లేదా పెట్రోలియం జెల్లీ ఉపయోగించండి. దద్దుర్లు వచ్చిన ప్రదేశంలో హెయిర్ డ్రయర్ సాయంతో వేడి గాలి ప్రసరింపచేయడం ద్వారానూ ఫలితం ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

- మోచేతులూ మోకాళ్లకు క్రమం తప్పక కొబ్బరి నూనె రాసి మర్దనా చేస్తే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బిగుతుగా ఉండే దుస్తులు వేసుకోవద్దు. చెమటపట్టే సింథటిక్ వస్త్రాలను బదులు నూలువి ధరిస్తే మంచిది. ❑

**చెలి చిట్కా**

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నాన బెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరం లోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# పనీర్ బొబ్బట్లు



**కావలసినవి :** పనీర్ తురుము, మైదాపిండి- 1 కప్పు చొప్పున, పంచదార పొడి- అరకప్పు, ఏలకుల పొడి-అరటీస్పూన్, పచ్చికోవా-కొద్దిగా, ఉప్పు-సరిపడా , నెయ్యి-4 టేబుల్ స్పూన్ల పైనే ,

**తయారీ :** ముందుగా మైదాపిండి, తగినంత ఉప్పు వేసుకుని.. నీల్లు పోసుంటూ చపాతీ ముద్దలా చేసుకుని పెట్టుకోవాలి. 2. అనంతరం ఒక బౌల్ తీసుకుని. అందులో పనీర్ తురుము, పంచదారపొడి, పచ్చికోవాల, ఏలకుల పొడి వేసుకుని చిన్న చిన్న బాల్స్‌లా చేసుకోవాలి. 3. ఇప్పుడు కొద్దికొద్దిగా మైదా మిశ్రమాన్ని తీసుకుని.. చిన్న చిన్న అట్లు మాదిరి ఒత్తుకోవాలి. 4. మధ్యలో పనీర్ మిశ్రమంతో తయారు చేసుకున్న బాల్స్‌ని ఉంచి చుట్టూ మైదా మిశ్రమంతో మళ్లీ బాల్స్‌లా చేసుకుని వాటిని అట్లుగా ఒత్తుకోవాలి. 5. వాటిని ఒకదాని తర్వాత ఒకటి పెనంపైన నేతిలో వేయిస్తే భలే రుచిగా ఉంటాయి. ❑

# ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకరరెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా పాపకు 13 సంవత్సరాలు. ఎనిమిదవ తరగతి చదువుతోంది. అమ్మాయిలో చాల ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. ఎప్పుడు చూసినా గోళ్ల కొరుకుతూఉంటుంది. చదివేటపుడు, అన్నం తినే సమయంలోను గోళ్ల కొరుకుతుంది. రాసుకునే సమయంలోకూడ కుడి చేత్తో రాస్తూ, ఎడమ చేయి గోళ్ల కొరకుతుంటుంది. కొరికి కొరికి వేళ్ల మొద్దుబారి పోయాయి. ఒక్కోసారి రక్తం కూడ వచ్చేలా కొరుకుతుంది. ఇలా గోళ్ల కొరకడం మంచిదికాదు. అరిష్టం అని ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోదు. తిట్టికొట్టినా మార్పు రావటం లేదు. ఇటీవల ఒకరోజు కాలిగోళ్ల కొరకే ప్రయత్నం చేసింది. వీలు పడక పోవడంతో ఒదిలేసింది. ఆదృశ్యం చూసిన మా చిన్నమ్మాయికి నవ్వు ఆగలేదు. అమ్మా అక్కకు యోగా నేర్పిస్తే మంచిది, అప్పుడుకాళ్ళు కూడా నోటి వద్దకు తెచ్చుకుని తనివితీరా కాలివేలి గోళ్ల కొరికి తింటుందని హేళన చేస్తోంది. ఇదిలా ఉండగా ఎవరైనా కొత్తవారు ఇంటికివస్తే తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంటుంది. వారితో కలవాలన్నా, మాట్లాడాలన్నా భయపడుతుంది. రాత్రుల్లో పీడకలలు రావడం వల్ల ఉలిక్కిపడి లేవడం, తనలో తాను మాట్లాడటం చేస్తుంది. అప్పుడప్పుడు నిద్రలో పళ్ల కొరుకుతుంది. వారంలో కనీసం మూడుసార్లు అయినా నిద్రలో పక్క తడుపుతుంది. అన్నం తినడం, స్నానం చేయడం చూస్తే నత్తనడక గుర్తుకు వస్తుంది. చాల నిదానంగా తింటుంది. అర్థగంటకుపైగా స్నానం చేస్తుంది. ఎన్ని సార్లు చెప్పినా ఆమె ప్రవర్తనలో మార్పు రావడం లేదు. రెండేళ్ళకు ముందు మంత్రం వేయించి తాయత్తు కూడా కట్టించాము. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. ఈ మధ్య కాలంలో చదువుపట్ల ఏకాగ్రత నిలపలేకపోతున్నది. చదువుతూ, చదువుతూ ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉంటోంది. అలాగే చదివింది మొత్తం మరుసటి రోజుకే మరచి పోతున్నది. పది రోజుల క్రితం మాకు తెలిసిన ఒక డాక్టరు వద్దకు తీసుకెళ్లాము. ఆయన అమ్మాయితో చాల సమయం మాట్లాడిన తరువాత, ఆరోగ్య సమస్యలు యేవీలేవని చెప్పారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమన్నారు. గోళ్ల కొరకడం కూడా మానసిక సమస్య అంటే నమ్మలేకపోతున్నాము. కాబట్టి మాకు సరైన పరిష్కారం చెప్పండి. **- ఒక సోదరి, తిరుపతి**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో ఆందోళన, సిగ్గు, బిడియం ఉన్నట్టు అర్థం అవుతున్నది. అలాగే ఈ సమస్య దీర్ఘకాలం కొనసాగడం వల్ల అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి) లక్షణాలు కూడా తలెత్తాయి. సాధారణంగా తీవ్రమైన సమస్యలను మాత్రమే మానసిక రుగ్మతలుగా భావిస్తుంటారు. అయితే అసాధరణ ప్రవర్తనలన్ని మానసిక సమస్యల లక్షణంగా భావించాలి. సాధారణంగా ఎప్పుడో ఒకప్పుడు గోళ్ళు కొరకడం అందరూ చేస్తుంటారు. అయితే నిత్యం గోళ్ల కొరకడం మాత్రం ఆందోళను, చిన్నాం భయం, ఆందోళన ఆత్మన్యూనత ఉన్నవాళ్ళు తరచు గోళ్ల కొరుకుతుంటారు. మీ అమ్మాయిలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నందున దీన్ని దీర్ఘకాళిక, తీవ్ర సమస్యగా భావించాలి. సైకాలజిస్టు కౌన్సెలింగ్ ద్వారా ఆమెలో భయం పొగొట్టి ఆందోళన తగ్గిస్తారు. తనంతకు తాను ఈ సమస్య నుంచి బయట పడేందుకు తగిన మార్గాలను సూచిస్తారు. నిజానికి గోళ్ల కొరకడం మంచిదికాదు. ఈ అలవాటు వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాలు ఉన్నాయి. ఇది చెడు అలవాటు మాత్రమేకాదు. మానసిక సమస్యలకు చిహ్నాం, అనారోగ్యానికి హేతువు. ఈ అలవాటు వల్ల గోళ్ల పాడవడమే కాకుండా సార్మేనేలా, క్లొబ్సిల్లా ఇతర చెడుబ్యాక్టీరియా నోట్లోకి వెళ్లడంవల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వేళ్ళ చివరి చర్మం, కణజాలం దెబ్బతింటుంది. ఒక్కోసారి గోళ్ల చుట్టూ పుండ్లు ఏర్పడుతాయి. కొందరికి కడుపు ప్రేగుల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. కొందరిలో కాల్షియంలోపం వల్ల ఈ సమస్య వస్తుంది. మీ అమ్మాయిని పరీక్షించిన డాక్టరు ఇలాంటివి యేమీ లేదనడం ఒక విధంగా అదృష్టంగా భావించాలి. కౌన్సెలింగ్ చేయించడం ద్వారా ఆమె ఆలోచన ప్రవర్తనలో మార్పు తీసుకరావడం మొదట చేయాల్సినపని. అలాగే గొళ్లకు నెయిల్ పాలిష్ వేయడం వల్ల వేళ్ళు నోట్లోపెట్టుకోగానే పాలిష్ వాసన వస్తుంది. దీని వల్ల అయిష్టత ఏర్పడుతుంది. అలాగే చేతివేళ్ల చివర్లు గోళ్లకు ఆలోవెరా జల్ రాయడం చేయవచ్చు. దీనివల్ల వేళ్ల నోటిలో పెట్టగానే చేదుగా ఉండటం వల్ల వెంటనే తీసేస్తారు. అలాగే గోళ్లను చిన్నగా కత్తిరించడం చేయాలి. టెన్షన్ వల్ల గోళ్ళు కొరికే వారికి చూయింగ్ గమ్ ఇస్తే మంచిది. అది నములుతున్నందువల్ల గోళ్ల కొరకాలన్న తపన జనించదు. అలాగే స్ట్రెస్‌బాల్ నలుపుతుండటం కూడ ఒక మార్గం అయితే ఇవన్నీ విరక్తికలిగించడాని, డైవర్షకు తోడ్పడుతాయి. ఆందోళన తగ్గించి, ఆత్మవిశ్వాసం పెంచడం శాశ్వత పరిష్కారం, ఆమెలో గూడు గట్టుకున్న భయం, ఆందోళన, ఆత్మన్యూనతను వెలికితీసి, బయట పడేయాలి. దీనికి నిపుణుల సహాయం తప్పనిసరని గుర్తించండి. అంతే తప్ప తిట్టి, కొట్టి అలవాట్లను మాన్పించడం వీలుకాదు. దీనివల్ల మరింత ఆందోళన కలిగే అవకాశం ఉంది. కాగా మంత్రాలు వేయించడం, తాయత్తులు కట్టించడం వల్ల మానసిక సమస్యలు తగ్గవని గుర్తించండి. ఇలాంటి వాటివల్ల చిన్నస్థాయి సమస్యలు తగ్గవచ్చు తప్ప దీర్ఘకాలిక సమస్యలు తగ్గవు. అంటే నమ్మకం వల్ల ధైర్యం వచ్చి చిన్న చిన్న సమస్యలనుంచి బయటపడవచ్చని అర్థం. ❑

# కుదరదా? సరేలే !

**ఆధ్యాత్మికం**



**13 మార్చి 1924**న హార్దా నుండి కృష్ణారావు నారాణరావ్ పారూళ్‌కర్ కుటుంబంతో సాయంకాలం నర్మదా నదీ తీరం చేరుకున్నారు. అప్పటికి కొంచెం చీకటి పడుతోంది. వారు ఆ నర్మదా నదిని దాటి ఆవలితీరం చేరాలి. వారు అసలు ఎప్పుడో అక్కడకు చేరుకుని ఉండవలసినది. దారిలో బండి చక్రం ఇరుసు ఊడిపోవటం వలన అంత ఆలస్యం అయింది. కారణం ఇది అని చెప్పినా ఎవరూ నదిని దాటిస్తామని ముందుకు రాలేదు. డబ్బు ఎక్కువగానే ఇస్తామన్నారు అయినా ఒప్పుకోలేదు. అందరికి నిరాశ ఏర్పడ్డది. వెనుకకు వెళ్లిపోదాం అనే నిశ్చయానికి వచ్చారు కృష్ణారావ్. ఈ లోగా ఎవరో ఫకీరు వచ్చాడు. వస్తూనే జబర్దస్తీగా ఫకీరు మేము పగలంతా అటూ, ఇటూ తిరుగున్నాము. పద, మమ్మల్ని ఆవలి తీరం చేర్చు అన్నాడు. ఆ ఫకీరు కృష్ణారావ్ కుటుంబం ఉన్న చోటుకు వచ్చి మీరు ఆవలి తీరం చేరాలా? అని అడిగాడు. అవును అన్నారు వారు. కారణం కూడా చెప్పారు ఫకీరుకు. పడవ వాడు రానన్నాడు. అప్పుడు ఆ ఫకీరు ఇక్కడ అజమాయిషీ అంతా ఎవరు చేస్తారు? అని అడిగాడు. ఇదంతా ఆంగ్లేయుల అధీనంలో ఉన్నది అన్నాడు పడవవాడు. సరే నేను ఇప్పుడే స్టేషనుకు వెళ్లి ఉత్తర్వులు తీసుకువస్తాను అని ఆ ఫకీరు వెళ్ళిపోయాడు స్టేషన్ వైపు. ఆ పడవవాడు మిమ్మల్ని పడవలో ఆవలి తీరానికి తీసుకువెళతాను రండిఅన్నాడు కృష్ణారావ్ కుటుంబాన్ని చూసి. మనస్సు మార్చుకోవటానికి కారణం ఏమి చెప్పలేదు ఆ పడవవాడు. ఇంకా ఆ పడవ వాడు తొందరగా రండి అనసాగాడు. అందరూ సామాన్లతో పడవ ఎక్కారు. పడవ కదిలింది ఆవలి తీరం చేరింది. కృష్ణారావ్ కుటుంబ సభ్యులకు కళ్ళ నుండి నీళ్లు వచ్చాయి. ఆ ఫకీరు ఎవరో కాదు సాయిబాబాయే అని వారు గ్రహించారు. కృష్ణారావ్ మావంటి మూర్ఖులు, సంసార చక్రంలో ఇరుక్కుపోయిన వారికి ఇటువంటి లీలలను చూపకుంటే సాయిబాబా చరణాలపై శ్రద్ధ కలగదు. సాయి చరణాలపై శ్రద్ధ కలిగేటట్లు చేయమని సాయిని ప్రార్థిస్తున్నాను అంటారు. నది ఆవలి తీరం చేర్చటమే కాదు, సంసార సాగరాన్ని కూడా దాటిస్తాడు సాయి.

- యం.పి.సాయినాథ్

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మందస, జూలై 19 ప్రభాతవార్త

ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సిరిపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పని చేసిన ఉపాధ్యాయులు అందించిన సేవలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు దోహదం చేశాయని తెలిపారు. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన ఉపాధ్యాయులను బెల్లుపటియా సర్పంచ్ అగ్గున సూర్యారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శివప్రసాద్ మహంతి కొనియాడారు. సన్మాన గ్రహీత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత విలువలను పెంపొందించే విధంగా విద్యాబోధన కొనసాగించేందుకు అవకాశం కల్పించిన ఈగ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. బదిలీపై వెళ్లిన సన్మాన గ్రహీతలు నగిరి కరుణాకర్, గవ్వ భీమారావు, సుశాంత్‌కుమార్, కృష్ణప్రసాద్, ఇందిరా, జయలలితను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రథమ సహాయకులు సామనాధ్, సింహాచలపతి, దువ్వు వైకుంఠరావు, ఢిల్లీరావు, నారాయణరావు, శశి, బాబూరావు, తనూజ, రమణారావు, వేణుగోపాల్, మోహనరావు, హరితారాణి, సాన కామేశ్వరరావు, బి.మురళీమోహన్, సురేంద్ర పండా, లక్ష్మీ పాల్గొన్నారు.

## అప్పారావు మాస్టారు సేవలు మరువలేము

**ఆత్మీయ వీడ్కోలు సభలో విద్యార్థులు, తల్లిదండ్రులు**



నరసన్నపేట, జూలై 19 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన వి.అప్పారావు మాస్టారు దంపతులను విద్యార్థులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానం చేశారు. మాస్టారు సేవలను కొనియాడుతూ ఎల్లప్పుడూ గుర్తుంచుకునే వ్యక్తి అని గ్రామస్తులు అన్నారు. సర్పంచ్ తరపున ఏ.రవికుమార్, వైసీపీ నాయకులు అంపోలు వెంకటరమణ, తెలుగుదేశం నాయకులు అడపా చంద్రశేఖర్, ఎ.బాలగంగాధర్, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాజాపు దమయంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, గెడ్డవానిపేట ఉపాధ్యాయులు భూషణ్ మాస్టారు, ఎ.సౌమ్య, వెటర్నరీ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు హాజరయ్యారు.

## జగనన్న సురక్ష పేదలకు వరం

ఆమదాలవలస, జూలై 19 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించే మార్గమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో సైలాడ గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. రైతులు, విద్యార్థులు, మహిళలు తమ ధరఖాస్తులు అందజేస్తే ఉచితంగా సిటిజన్ సర్వీసులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైలాడ దాసునాయుడు, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శం : రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి



పలాస, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన యావత్తు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రజా సమస్యలు, అవసరాలు తీరాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగితే గాని సమస్యలు పరిష్కారం అయ్యేవి కావన్నారు. కానీ బెటర్ ఫర్‌ది చేంజ్‌గా భావించి మొట్టమొదటిసారి ఏ ప్రభుత్వం తలపెట్టలేని విధంగా వాలంటీర్లు, అధికారులు ప్రజల ఇంటి వద్దకు వెళ్లి వారికి అసవరమైన సర్టిఫికేట్లును, సంక్షేమ పథకాలను అందించడానికి తక్షణ చర్యలకు జగనన్న చేస్తున్న ప్రయత్నం చరిత్రలో నిలుస్తుందన్నారు. మండలం చినంచల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మంజూరైన ధృవపత్రాలను ధరఖాస్తుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చంద్రబాబు హయాంలో ప్రజలు సర్టిఫికేట్లు కోసం కార్యాలయాల చుట్టూ, నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది నేరుగా ప్రజల ఇళ్లకే వెళ్లి సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రజల అవసరాలను తెలుసుకుని పరిష్కరించే విధంగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఎంపిసి అధ్యక్షులు పి.వి.సతీష్, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ పలాస పిఏసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు(బిట్టిబాబు), వ్యవసాయాభివృద్ధి కమిటీ చైర్మన్ ఓ.మోహనరావు, సర్పంచ్ కంచరాన భాస్కరరావు, మండల అభివృద్ధి అధికారి ఎన్.రమేష్‌నాయుడు, డిప్యూటీ తహశీల్దార్‌తో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుత్వం చర్యలు

**ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

ఆమదాలవలస, జూలై 19 ప్రభాతవార్త



ప్రజా పంపిణీ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ప్రజలు వాడే నిత్యావసర సరుకుల ధరలు మార్కెట్‌లో పెరిగే క్రమంలో అటువంటి వస్తువులను ప్రభుత్వమే సబ్సిడీతో ప్రజలకు అందించేందుకు ముందుకొస్తుందని ఆయన తెలిపారు. బుధవారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని రైతు బజార్ కేంద్రంలో ప్రభుత్వ రాయితీతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభించే ప్రతి నిత్యావసర వస్తువును సామాన్యుడు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వస్తు ఉత్పత్తి తగ్గినప్పుడు డిమాండ్ క్రమంగా పెరుగుతుందన్నారు. దీని వలన సామాన్యులకు అందుబాటులో లేని విధంగా ధరలు మార్కెట్‌లో అధికంగా ఉన్నాయన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువైనా కిలో 48రూపాయలకు, సాధారణ బియ్యం కిలో 35 రూపాయలకు అందిస్తున్నారు. మార్కెట్‌లో ఏదైనా నిత్యావసర వస్తువు ధర అమాంతంగా పెరిగితే అది ప్రజలకు భారం కాకూడదనేదే సీఎం జగన్మోహన్‌రెడ్డి అంతిమ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ డి.వెంకటరమణ, తహశీల్దార్ గణపతిరావు, డిటి డి.అమర్నాథ్, నాయకులు, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, మామిడి ప్రభాకరరావు, కుసుమంచి శ్యాంప్రసాదరావు, శిల్ల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి ధ్యేయం



నందిగాం, జూలై 19 ప్రభాతవార్త

పేద ప్రజల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ టెక్కలి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. బుధవారం పెద్దతామరాపల్లి గ్రామంలో సర్పంచ్ తమిరి దేవేంద్రరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ వాణి పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగేళ్లలో అర్హులైన పేద ప్రజలందరికీ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేసి అన్ని వర్గాల ప్రజలకు, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆర్థికంగా చేయూత నందించారని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం తిలక్ వాణి ప్రజా ప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, నందిగాం మండల స్పెషలాఫీసర్ మురళీకృష్ణ, ఎంపీడీఓ శివప్రసాద్, పెద్దతామరాపల్లి ఎంపీటీసీ సభ్యులు సైలాడ లవన్న, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ జద్దాడ జయరాం,మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ తమిరి ఫల్గుణరావు, ఎంపీటీసీ అంబోజి విష్ణు, సర్పంచ్‌లు మండపాల సంజీవరావు, తమిరి రాజు, టొంప రామారావు, శ్యామసుందరరావు, జీరు లక్ష్మణరావు, భీమారావు, నాగరాజు, ఉమ్మఖరావు, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, వ్యవసాయ శాఖాధికారి శ్రీకాంత్‌రావు, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వలలో చిక్కిన వింత చేప



పలాస, జూలై 19 ప్రభాతవార్త

పలాసలోని పురుషోత్తపురంలో గల ఎర్రచెరువులో మత్స్యకారులు కొంత మంది బుధవారం ఉదయం వలలతో చేపలు పడుతుండగా ఓ మత్స్యకారుని వలకు ఓ అరుదైన చేప చిక్కింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బయట నుంచి చెరువులోకి వచ్చి ఉండవచ్చని పలువురు భావిస్తుండగా గతంలో తామెన్నడూ ఇటువంటి వింత చేపను చూడలేదని స్థానికులు చెబుతున్నారు. కాగా ఈ అరుదైన చేపను చూసేందుకు ప్రజలు వర్షాన్ని సైతం లెక్క చేయక క్యూ కట్టారు.

## భూముల రీసర్వేలో అలసత్వం వహిస్తే సహించేది లేదు : జేసీ నవీన్‌కుమార్

బూర్జ, జూలై 19 ప్రభాతవార్త



భూములు రీసర్వేలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జేసీ నవీన్ కుమార్ హెచ్చరించారు. ఆయన బుధవారం మండలంలోని అప్పలపేట గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని నరేంద్రపురం పాలవలస మసానుపుట్టి కొరగగాం గ్రామాల్లో భూముల రీసర్వే నత్తనడకన సాగడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఈ నెల 22వ తేదీలోగా ఆయా గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆర్ఐ చీమల వెంకటరమణ గణపతిరావుతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకి మన ప్రభుత్వం

మెళియాపుట్టి, జూలై 19 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పెద్దపద్మాపురం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు. సమస్యలు ఉంటే స్థానిక నాయకత్వం దృష్టికి లేదా తమ దృష్టికి తీసుకు వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద పద్మాపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్హులై ఉండి ఇంకా ఏవైనా ధృవపత్రాలు కావాలనుకుంటే పూర్తి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆ విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, స్థానిక ఎంపీటీసీ హంసమ్మ, ఎంపీడీఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, అగ్రికల్చర్ ఆఫీసర్ దానకర్ణుడు, ఎపిఎం లలిత మరియు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు 7 నుంచి 9శాతం వడ్డీకే రుణాలు : డీసీసీబి మేనేజర్ సంధ్యారాణి

ఆమదాలవలస, జూలై 19 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలకు మూడు లక్షల లోపు రుణాలకు కేవలం 7 శాతం వడ్డీతో ఐదు లక్షల లోపు రుణాలపై 8 శాతం వడ్డీతో ఐదు లక్షల నుంచి పైన రుణాలపై 9 శాతం తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆమదాలవలస డిసిసిబి బ్యాంకు మేనేజర్ సంధ్యారాణి తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్యలో తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సిబ్బందికి జరిగిన శిక్షణా మరియు సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న ఏ మహిళకు కూడా తమ ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోకుండా వ్యక్తిగతంగా యూనిట్ నడిపించుకున్న వారికి కూడా తక్షణమే రుణాలు మంజూరు అయ్యేటట్లు చూస్తామన్నారు. సేవింగ్ ఖాతాలో పొదుపు చేసుకున్న నిల్వలను సభ్యులు ఇంటర్నల్ లెండింగ్ చేసుకోవడానికి సంఘం తీర్మానం ప్రకారం విత్‌డ్రాకు అనుమతిస్తామని తెలిపారు. సంఘ సభ్యులకు మా బ్యాంకులో డబ్బులు చెల్లించిన వెంటనే పాస్‌బుక్‌ను ప్రింట్ తీసి మహిళలకు పారదర్శకంగా అందిస్తామన్నారు. ఆహార ఉత్పత్తులతో పాటు ఇతర ఉత్పత్తులు చేస్తున్న వారికి కూడా అదనపు మిషనరీల కొనుగోలు నిమిత్తం పిఎంఈజీపీ పథకం ద్వారా పరిశీలించి అర్హత గల వారందరికీ రుణాల మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎపిఎం కూర్మారావుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సత్తా రాబోవు రోజుల్లో నిరూపిస్తాం

కోటబొమ్మాళి, జూలై 19 ప్రభాతవార్త



మహిళల సత్తా ఏమిటో రాబోవు శాసనసభ ఎన్నికల్లో నిరూపిస్తామని టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో మహిళా నాయకులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుల ఆదేశాల మేరకు గురువారం మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీపాలనలో మహిళలపై దాడులు, హింసాత్మక ఘటనలు మితిమీరాయన్నారు. ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వ పాలనలోమహిళలకు రక్షణ కరువైందన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ గుడారం ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కోటబొమ్మాళి, టెక్కలి మాజీ మండల అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, మట్ట సుందరమ్మ, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, సిమ్మ వరలక్ష్మి, కార్యదర్శి వాన లక్ష్మి తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూలై 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. బుధవారం మండలం మహాసాహెబ్‌పేట సచివాలయం వద్ద సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులందరికీ అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనన్నారు. ప్రభుత్వ పథకాల నగదు నేరుగా తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని, మహిళలు ప్రభుత్వ పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, జెసిఎస్‌కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, తాటిపర్తి పంచాయతీ ఉపసర్పంచ్ తర్ర రమణ, బొడ్డు వెంకటరమణ, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఉపతహశీల్దార్ ఆర్.మధు, పంచాయతీరాజ్ ఏఈ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యు ఎఇ కావ్యశ్రీ, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపినాయుడు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.







## సమస్యలు తలెత్తకూడదు

కోటబొమ్మాళి, జూలై 19 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులపై ఎంతైనా ఉందని తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారులకు మీరంతా సమాయ సహకారాలు అందజేయాలని ఆమె కోరారు. అలాగే బూత్ స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి సమస్యలురానీయకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల ఉపాధ్యక్షులు దుక్కరోజా రామకృష్ణారెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బోయినరమేష్, లాడి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వెలమల కామేశ్వరరావు, పేడాడవెంకటరావు తదితరులు ఉన్నారు.

### జలుమూరులో....

బిఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పని చేయాలని ఇఆర్‌ఓ నరసన్నపేట జి.జయదేవి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వారితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు తావు లేకుండా పని చేయాలని సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ బి.సత్యం, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాయల్ టెక్నాలజీస్ కంప్యూటర్స్ ప్రారంభించిన ఎంజీఆర్

పాతపట్నం, జూలై 19 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో రాయల్ టెక్నాలజీస్ కంప్యూటర్స్ బి.ఖగేశ్వరరావు ఆహ్వానం మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాయల్ టెక్నాలజీస్ కంప్యూటర్స్ వ్యాపారాభివృద్ధి జరిగి కంప్యూటర్ వినియోగదారులకు ఎంతో ఉపయోగపడాలని ఎంజీఆర్ అన్నారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇలా వదిలేస్తే ఎలా?

**రోడ్లపై అడ్డదిడ్డంగా పశు సంచారం -నిర్లక్ష్యంగా వదిలేసిన యజమానులపై అధికారులు చర్యలు శూన్యం -తరచూ వాహనాలకు అంతరాయం, ప్రమాదాలు -పొలాల్లో, ఇళ్లల్లో చొరబడుతున్న పశువులు**

సంతబొమ్మాళి, జూలై 19 ప్రభాతవార్త



మండలంలో నౌపడ పంచాయతీలో పశువులు ప్రధాన రహదారులపైన సంచరిస్తూ ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయి. కొంత మంది పశువులను ఇలా రోడ్లపై వదిలేయడంతో రోడ్లపైనే సేద తీరుతున్నాయి. నౌపడ బస్టాండ్ నుంచి స్టేట్‌బ్యాంక్ వరకు మూడు రోడ్లు, సీతానగరం రోడ్లపైనే నిత్యం పదుల సంఖ్యలో పశువులు కూర్చుంటున్నాయి. పశువులు రోడ్లపైనే ఉండడంతో పలుమార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. నిత్యం రోడ్లపై పశువులు రాత్రి పగలు తేడా లేకుండా సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ వాహనదారులు కొన్ని సందర్భాల్లో అదుపు తప్పుతున్నా, యజమానులు మాత్రం వాటిని కట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. రాత్రి వేళల్లో పశువులు కొన్ని దుఖాణాల ముందు పడుకుని అశుభ్రం చేస్తున్నాయి. ఈ మార్గాల్లో వెళ్లే సమయంలో పశువులు గాని, వాహనాలు గాని ప్రమాదంలో గాయాలు అయితే ఎవరిది బాధ్యత అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాత్రి వేళలో పశువుల సంతలా మారుతుంది. పంచాయతీ అధికారులు పశువులను సంరక్షకుల ద్వారా రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు. అలాగే గతంలో పచ్చని పొలాల్లో ఆవులు దూరి చేనును మేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసిన రోజులు ఉన్నాయి. ఇప్పుడిప్పుడే ఇంకా రైతులు విత్తనాలు వేయడం కూడా ప్రారంభిస్తున్నారు. రోడ్లపై పశు సంచార వ్యవహారం చిన్న విషయం లాగే కనిపించినప్పటికీ వీటి వల్ల ప్రమాదాలకు గురైన వారికి అదెంత తీవ్రమైనదో అవగతమవుతుంది. పాలు మాత్రమే పితుక్కుని పోషణను పట్టించుకోకుండా మూగజీవులను ఇలా నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఆవులను రోడ్లపై వదిలిన యజమానులపై చర్యలు తీసుకోవాలి పలువురు కోరుతున్నారు.

## వివిధ పంచాయతీల్లో జగనన్న సురక్ష



మందస, జూలై 19 ప్రభాతవార్త

మందస మండలం భోగాపురం పంచాయతీలో మంత్రి డాక్టర్ అప్పలరాజు నిర్ణయం మేరకు సర్పంచ్ రంజిత చౌదరి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్యతో కలిసి వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు. నిస్వార్థంగా గత నాలుగేళ్ల సిఎం జగనన్న సంక్షేమ పాలనలో 90 శాతం అర్హులైన వారికి డిబిటి ద్వారా బటన్ నొక్కి పథకాలు అందించడం జరుగుతుంది. సాంకేతిక కారణాలతో ఇబ్బంది పడుతూ అర్హులైన 10శాతం వారికి సంక్షేమ పథకాలు రాని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సమక్షంలో బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసి సాంకేతిక కారణాలని తొలగించి 11 రకాలైన సర్టిఫికేట్‌లను ఇవ్వడం జరిగింది. ఎంపీడీఓ తిరుమలరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, క్లస్టర్ దల్లి జానకిరావు, ఎంపీటీసీ అనిత లోకనాథం, బూత్ కన్వీనర్ బేసి సురేష్, జోగేంద్ర, దేవేంద్ర, డిటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సంక్షేమానాకి సంపూర్ణ భరోసా జగనన్న సురక్ష : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూలై 19 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం వసుంధర గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అందజేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలు పొందడంలో కొద్ది మంది అర్హులు సమస్యలను ఎదుర్కొంటున్నందున వారి సౌకర్యార్థం జగనన్న సురక్ష పేరిట ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజల ఇంటి ముంగిటకే తీసుకు వచ్చిన ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. మహిళా సాధికారతకు శ్రీకారంచుట్టిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు అధికారంలో ఉన్నప్పుడే ప్రజలకు మంచి జరుగుతుందన్న విషయం జగనన్న పరిపాలనలో నిరూపితమైందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి 119 మంది నూతన లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు. చివరిగా ప్రజా సంక్షేమ మరియు రాష్ట్ర అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తున్న మన జగనన్న ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో పెద్దఎత్తున ఆశీర్వదించాలని, జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.



## బజ్‌రంగ్, వినేశ్ 'ఎంట్రీ'పై వివాదం

**న్యూఢిల్లీ:** బజ్‌రంగ్ పునియా, వినేశ్‌ఫొగాట్‌కు ఆసియా క్రీడల్లో నేరుగా ప్రవేశం కల్పించినట్లు డబ్ల్యుఎఫ్ఐ అడ్‌హాక్ కమిటీ చేసిన ప్రకటనపై వివాదం రాజుకుంది. ట్రయల్స్ నుంచి వీరిద్దరికీ మినహాయింపు కల్పించడంపై కొందరు రెజ్లర్లుతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భారత ఒలింపిక్ సంఘం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆసియా గేమ్స్‌కు బయల్దేరే కొద్ది రోజుల ముందు రెజ్లర్ల తుది ఎంపిక ఉంటుందని వెల్లడించింది. వ్యక్తిగత ఈవెంట్లలో ఆటగాళ్ల ఎంపిక ప్రక్రియ అథ్లెట్ల నిలకడైన ప్రదర్శన, అత్యున్నత స్థాయిలో పోటీపడే సామర్థ్యాలపై ఆధారపడే ఉంటుంది. అలాంటి సమయంలో నైపుణ్యం, పోటీతత్వంలో తమ ట్రాక్ రికార్డ్‌ను నిరూపించుకున్న బృందానికి భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుంది అని ఒలింపిక్ సంఘం వెల్లడించింది. ఇక రెజ్లింగ్ విషయానికొస్తే ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు రెజ్లర్ల ఎంపిక ప్రక్రియఅంతర్జాతీయ సమాఖ్య నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయపరంగా ఉంటుంది.

# విండీస్‌తో రెండో టెస్టు!

## కీలక అప్‌డేట్ ఇచ్చిన రోహిత్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్టుకు టీమిండియా సిద్ధమయింది. ఈ క్రమంలో ఇప్పటికే ట్రినిడాడ్‌కు చేరుకున్న రోహిత్ సేన క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరుగనున్న మ్యాచ్‌కు సన్నద్ధమవుతోంది. కాగా రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే భారత జట్టు 1,0తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే. స్పిన్‌కు అనుకూలించిన డొమినక పిచ్‌పై టీమిండియా స్టార్ బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా తిప్పేడయంతో ఆతిథ్య జట్టుకు భారీ ఓటమి తప్పలేదు. టర్నింగ్ పిచ్‌పై అశూ ఏకంగా 12 వికెట్లు పడగొట్టగా జడ్డూ 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఓపెనర్లు రోహిత్‌శర్మ, యశస్వి జైశ్వాల్ సెంచరీలతో చెలరేగడం టీమిండియాకు కలసివచ్చింది. స్పిన్నర్ల మాయాజాలం, ఓపెనర్ల శుభారంభంతో టీమిండియాకు విజయం నల్లేరు మీద నడకే అయింది.

ఏకంగా ఇన్నింగ్స్ మీద 141 పరుగులతో గెలుపు భారత్ సొంతమైంది. దీంతో స్పిన్‌కు అనుకూలించే పిచ్ తయారు చేయించి తమ గొయ్యి తామే తీసుకున్నారంటూ విండీస్ బోర్డుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ట్రినిడాడ్‌లోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ పిచ్ ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అదేవిధంగా టీమిండియాలో మార్పులపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండో టెస్టుకు ముందు ప్రెస్‌తో మాట్లాడిన భారత సారథి రోహిత్‌శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. డొమినికాలో పిచ్‌చూడగానే మాకు పూర్తి అవగాహన వచ్చింది. అక్కడి పరిస్థితులు కూడా అవగతయ్యాయి. కానీ ఇక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో మాకు తెలియదు. వర్షం పడే అవకాశాలు ఉన్నాయనే మాటలు వినిపిస్తున్నాయి. ఇక జట్టులో పెద్దగా మార్పులు ఉండక పోవచ్చు. అయితే పిచ్‌పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటాం. అని జట్టు కూర్పుపై అప్‌డేట్ ఇచ్చాడు. ఇక జట్టులోకి యశస్వి వంటి యువ ఆటగాళ్ల రాక గురించి మాట్లాడుతూ ఖచ్చితంగా మార్పు అనేది ఉండాలి. అది ఈ రోజైనా రేపైనా కావచ్చు. అయితే మా కుర్రాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. సీనియర్లుగా వాళ్లకు మేం చెప్పాలో అది చేతల్లో చూస్తున్నాం. వాళ్ల పాత్ర అర్థమయ్యేలా చెబుతున్నాం. ఇప్పుడు వాళ్ల వంతు. మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవ్వాలి. ఎలా ఆడాలి అన్నది వాళ్లే చూసుకోవాలి అని సీనియర్లు, జూనియర్లను ఉద్దేశించి రోహిత్ చెప్పుకొచ్చాడు. కాగా జులై 20 నుంచి విండీస్, టీమిండియా మధ్య రెండో టెస్టు ఆరంభం కానుంది. ఇదిలా ఉంటే స్పిన్ విభాగంలో అశూ, జడ్డూలతో పాటు అక్షర్ పటేల్‌కు చోటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు పేసర్లకు చాన్స్ ఇచ్చే క్రమంలో సిరాజ్‌తో పాటు ముకేశ్ కుమార్‌ను ఆడించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. దీంతో శార్దూల్ ఠాకూర్, జయదేవ్ ఉనాద్కట్‌లపై వేటు పడే అవకాశం ఉంది.




## భారత్, పాకిస్థాన్ మ్యాచ్

### ఆసియా కప్ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2023 షెడ్యూల్ వచ్చేసింది. ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. ఆగస్టు 30న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. టోర్నీలో అత్యంత కీలకమైన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 2న శ్రీలంకలోని కాండీ వేదికగా జరగనుంది. మొత్తం 6 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో రెండు గ్రూపులుగా విభజించారు. ఇండియా, పాకిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ ఏలో ఉన్నాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక గ్రూప్ బిలో ఉన్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ 2లో నిలిచిన జట్లు 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో టాప్ 2లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత జట్టు పాకిస్థాన్‌తోపాటు నేపాల్‌తో కూడా ఓ మ్యాచ్ ఆడనుంది. సెప్టెంబర్ 2 ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. సెప్టెంబర్ 4నభారత జట్టు నేపాల్‌తో తలపడనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈటోర్నీలో భారత్, పాకిస్థాన్ 3 సార్లు తలపడే అవకాశాలున్నాయి. లీగ్‌స్టేజ్, సూపర్ 4, ఫైనల్‌లో ఈ 2 జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. ఇక ఆగస్టు 30న జరగనున్న టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో పాకిస్థాన్, నేపాల్ తలపడనున్నాయి. పాకిస్థాన్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 5 వరకు గ్రూప్ దశ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబర్ 6 నుంచి 15 వరకు సూపర్ 4 పోటీలు జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో వేదికగా సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది. ప్రపంచకప్‌నకు ముందు జరగనున్న ఆసియా కప్ ఈసారి వన్డే ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్‌కు ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో శ్రీలంక, పాకిసాథన్ అతిథ్యమివ్వనున్నాయి. టోర్నీలో మొత్తం 13 మ్యాచ్‌లు జరగనున్నాయి. అందులో శ్రీలంకలో 9, పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరగనున్నాయి.

## ఐసిసి నుంచి బిసిసిఐకి 230 మిలియన్‌డాలర్ల వాటా

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్య దేశాలకు తన ఆదాయంలో వాటాల శాతాన్ని ఇటీవల ప్రకటించింది. 600 మిలియన్ డాలర్ల నుంచి ఆయా బోర్డులకు వీటిని కేటాయించింది. ఈ పంపకాల్లో తమకు వచ్చిన వాటాపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పంపకాల్లో 2024, 27 సైకిల్‌లో పెద్ద మొత్తంలో బిసిసిఐకి రానుంది. 230 మిలియన్ డాలర్లను అది సొంతం చేసుకుంది.

ఇది ఐసిసి మొత్తం ఆదాయంలో 38.5 శాతం. గతంతో పోల్చుకుంటే బిసిసిఐ వాటా 72 శాతం పెరగడం విశేషం. ఇక మరోవైపు దాయాది పాకిస్థాన్‌కు 5.75 శాతం మాత్రమే రానుంది. 2024, 27 సైకిల్‌కు ఆదేశం ఐసిసి నుంచి 34.51 మిలియన్ డాలర్లు మాత్రమే పొందనుంది. గతంతో పోల్చుకుంటే పాకిస్థాన్ వాటా రెట్టింపు స్థాయిలో ఉన్నప్పటికీ పిసిబి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆదాయంలో వాటాలను నిర్ణయించే పద్ధతిపై తన అసమ్మతిని తెలిపింది. ఇక కొత్త మోడల్ ఆమోదానికి చెందిన ఓటింగ్ ప్రక్రియను వచ్చే ఐసిసి సమావేశానికి వాయిదా వేయాలని పిసిబి ప్రతిపాదించగా ఇతర సభ్యులు వ్యతిరేకించారు. అంతిమంగా మెజారిటీ సభ్యులు దీన్ని వాయిదా వేసేందుకు ఎలాంటి కారణ: లేదని తెలిపారు. మోడల్‌కు అనుకూలంగా ఓటు వేశారు. అయితే పాక్ తన అసమ్మతిని తెలిపింది అని పిసిబి ఓ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఆసియా కప్ షెడ్యూల్‌ను పిసిబి ఈ వారం వెల్లడించే అవకాశం ఉంది.




## గూగుల్, చాట్‌జిపిటికి పోటీగా మెటా

**వాషింగ్టన్, జులై 19:** గత కొంతకాలంగా కృత్రిమ మేథపై అనేక కంపెనీలు విపరీతంగా ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కూడా ఏఐ రంగంలో సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే ఓపెన్ సోర్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ వెల్లడించారు. ఓపెన్ ఏఐ చాట్‌జిపిటి, గూగుల్ బార్డ్ చాట్‌బాట్‌లకు పోటీగా మెటా దీన్ని తీసుకొచ్చింది. కాగా దీన్నిఉచితంగా వినియోగదారులకు అందించనున్నట్లు జుకర్‌బర్గ్ తెలిపారు. చాట్‌జిపిటి, బార్డ్ చాట్‌బాట్‌లకు కీలకమైన లాంగ్వేజ్ మోడల్‌ను ఓపెన్‌ఏఐ, గూగుల్ ఇప్పటికే అభివృద్ధి చేశాయి. ఈ రెండు టెక్ రంగంలో విశేష ఆదరణసొంతం చేసుకున్నాయి. ఈక్రమంలోనే కొద్ది నెలల క్రితం కృత్రిమ మేధ రంగంలోకి అడుగుపెట్టిన మెటా, లీమా అనే పేరుతో సరికొత్త లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. అయితే ఇది నేరుగా వినియోగదారులకు కాకుండా పరిశోధకులు మాత్రమే ఉపయోగించుకునేలా రూపొందించింది. ఇప్పుడు ఏఐకిఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో పరిశోధకులతో పాటు, వాణిజ్య అవసరాల నిమిత్తం లీమా2 పేరుతో మరో శక్తిమంతమైన లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇదిఓపెన్‌సోర్స్ ఏఐ మోడల్. మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో కలిసి తీసుకొచ్చింది. ఓపెన్ సోర్స్ అనేది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే ఇది ఎక్కువ సంఖ్యలో డెవలపర్లకు కొత్త టెక్నాలజీతో మమేకం అవడానికి వీలు కల్పిస్తుంది. భద్రతవిషయంలో కూడా మెరుగ్గా పనిచేస్తుంది అని మెటా సిఇఒ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు.

## యుకెలో టాటా భారీ పెట్టుబడి..

**లండన్, జులై 19:** దేశీయ వ్యాపా ర దిగ్గజం టాటా గ్రూప్ భారత్ వెలుపల భారీ పెట్టు బడి పెట్టనుంది. బ్రిటన్‌లో 4 బిలి యన్ పౌండ్లతో ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ ప్లాంట్ (గిగా ఫ్యాక్టరీ)ను ఏర్పాటు చేయనుంది. టాటా గ్రూప్ నిర్ణయం పట్ల బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రశంసలు కురిపించారు. టాటా గ్రూప్ పెట్టుబడి ద్వారా వేలాది సంఖ్యలో ఉద్యోగ సృష్టి జరగబోతోందని చెప్పారు. టాటా గ్రూప్‌నకు దేశీయంగా టాటా మోటార్స్ తో పాటు యూకేలో లగ్జరీ కార్లు తయారు చేసే జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఉంది. ఈ నేపథ్యంలో 40జిడబ్ల్యుహెచ్ గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. 2026లో కొత్త గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. ఒకసారి గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చాక జెఎల్ఆర్‌తో పాటు ఇతర కార్ల తయారీదారులకు ఉపయోగపడనుంది. సోమర్‌సెట్‌లో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యుకేలో టాటా గ్రూప్ ఏర్పాటుచేయబోతున్న గిగా ఫ్యాక్టరీ, తమ కార్ల తయారీ పరిశ్రమను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. దీనివల్ల ఎంతోమందిని ఉపాధిద అవకాశాలు లభిస్తాయని చెప్పారు. నెట్ జీరో వైపు అడుగులకు ఇది దోహదం చేయడంతో పాటు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఉపకరిస్తుందని తెలిపారు. భారత్ వెలుపల టాటా గ్రూప్ తన తొలి గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు బ్రిటన్‌ను ఎంచుకోవడం గర్వంగా ఉందని సునాక్ పేర్కొన్నారు.

## 'కాకా' లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 19:** కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్ఇలో రూ.115.71 వద్ద లిస్ట్ అయ్యాయి. లిస్టింగ్‌లో కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాక్ 5శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. కంపెనీ షేర్ ఐపిఒ ఇష్యూ ధర కంటే రూ.5.71 ఎక్కువకు లిస్టింగ్ జరిగింది. కంపెనీ ప్రైస్ బ్యాండ్ పరిశీలిస్తే రూ.55-58గా కంపెనీ నిర్ణయించింది. కాకా ఇండస్ట్రీస్ ఐపిఒ లాట్ పరిమాణం 2వేల షేర్లుగా ఉంది. ఐపిఒ మొదటి రోజు జులై 10న కాగా ఇండస్ట్రీస్ 19.23 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. జులై 11న ఇష్యూ ముగిసింది. జులై 17న షేర్ల కేటాయింపు జరిగింది. బిగ్‌షేర్ సర్వీసెస్




ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఒకి రిజిస్ట్రార్‌గా ఉంది. హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజర్‌గా ఉంది. కాకా ఇండస్ట్రీస్ ప్రాథమికంగా తలుపులు, కిటికీలు, ఫాల్స్ సీలింగ్‌లు, వాల్ ప్యానలింగ్, కిచెన్ క్యాబినెట్స్‌తో పాటు ఇతర ఇంటీరియర్ వర్క్‌లలో ఉపయోగించే పాలిమర్ ఆధారిత ప్రొఫైల్‌లను తయారీ వ్యాపారంలో ఉంది. దీని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో పివిసి ప్రొఫైల్‌లు, యుపివిసి డోర్స్ అండ్ విండో ప్రొఫైల్‌లు, డబ్ల్యుపిఐ ప్రొఫైల్‌లతో పాటు 1200 కంటే ఎక్కువ ఎస్‌కెయులు ఉన్నాయి.

## యూనికార్న్‌లకు లాభాల జోష్

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోని యూనికార్న్ కంపెనీలు భవిష్యత్తులో మెరుగైన లాభాలను సాధించనున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. గత కొన్ని నెలలుగా కంపెనీలు ఖర్చులను ఆదా చేయడం, ఆదాయం పెంచే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో 2021-22లో లాభదాయకమైన భారతీయ యూనికార్న్‌ల సంఖ్య 30 ఉండగా, ఇది 2026-27 నాటికి 55కి చేరుకుంటుందని నవేదిక అంచనా వేసింది. ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ రెడ్‌సీర్ స్ట్రాటజీ తాజా నివేదిక ప్రకారం, ఇదే సమయంలో యూనికార్న్ కంపెనీల మొత్తం నష్టం 7.1 బిలియన్ డాలర్ల నుంచి 1.9 బిలియన్ డాలర్లకు తగ్గనుంది.



ప్రస్తుతం దేశంలో 100 యూనికార్న్ కంపెనీలున్నాయి. అందులో 50 శాతం యూనికార్న్ కంపెనీలు 2027 నాటికి లాభదాయకంగా మారనున్నాయి. ప్రస్తుతం వాటిలో 20శాతం కంపెనీలు నియంత్రణ పరమైన సవాళ్లు, మెరుగైన వ్యాపార నమూనా లేని కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. కొంతకాలంగా యూనికార్న్ కంపెనీలు నిధుల సమీకరణ, వాల్యూయేషన్ తగ్గుదల, కొత్త విధానాలకు మారడం వంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అందుకే 2021-22లో 68 యూనికార్న్‌లు నష్టాలను చూశాయి. ఈ యేడాదిలో ఆ సంఖ్య 43కి తగ్గే అవకాశం ఉంది. గత యేడాది ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026-27 నాటికి యూనికార్న్ కంపెనీలు తమ లాభాలను ఐదు రెట్లు పెంచుకోవచ్చని రెడ్‌సీర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ఫిన్‌టెక్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్, ఇ-కామర్స్ రంగాల్లోని యూనికార్న్‌లు రానున్న రోజుల్లో అధిక లాభాలను ఆర్జించగలవని నివేదిక పేర్కొంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.